RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 19.07.2024 | సంపుటి : 11 సంచిక : 09 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

మాట ఇచ్చాం.. మాఫీ చేశాం



భారాసలా మభ్యపెట్టలేదు మా మాట శిలాశాసనమైంది

హామీ ఇచ్చిన వరంగల్‌లోనే రాహుల్‌కు కృతజ్ఞతా సభ

రాష్ట్ర సచివాలయంలో లబ్దిదారురాలికి రైతురుణమాఫీ చెక్కును అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం ప్రభాకర్,పొంగులేటి, ఉత్తమ్, కె.కేశవరావు, గుత్తాసుఖేందర్‌రెడ్డి

"ఏకకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీతో ఇక నుంచి తెలంగాణ ప్రభుత్వం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా, నమూనాగా నిలుస్తుంది జడ్పీటీసీ సభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పార్లమెంట్‌లో సోనియా, రాహుల్‌తో పని చేశాను. నా 16 ఏళ్ల రాజకీయ జీవితంలో ఈరోజు మరుపురాని రోజు.."

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

● తొలిదశలో రూ.లక్ష వరకు రుణాల మాఫీ ● సచివాలయం నుంచి అట్టహాసంగా ప్రారంభం

● పాస్‌బుక్కులే ప్రామాణికం..రేషన్ కార్డులు తనిఖీలకే పరిమితం ● తొలిదశలో 11.5 లక్షల మందికి లబ్ది

● లక్షలోపు రుణాలకు రూ.6,098 కోట్లు జమ ● ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యం

దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం ● రైతు రుణమాఫీ చెక్కుల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): ఇప్పటి వరకు ఆ మోడల్, ఈ మోడల్ అని పలువురు చెప్పుకున్నారు.... రూ.2 లక్షల రైతు రుణమాఫీతో ఇక నుంచి తెలంగాణ ప్రభుత్వం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా, నమూనాగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జడ్పీటీసీ సభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పార్లమెంట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పని చేశానని తెలిపారు. తన 16 ఏళ్ల రాజకీయ జీవితంలో ఈరోజు మరుపురాని రోజని ముఖ్యమంత్రి భావోద్వేగానికి గురయ్యారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించిన కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లోని అన్నదాతలు, రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆయా రైతు వేదికల వద్దనున్న రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి స్వయంగా మాట్లాడారు. అనంతరం ముఖ్య మంత్రి ప్రసంగిస్తూ 2002, మే 6వ తేదీన వరంగల్లో రాహుల్ గాంధీ రైతు డ్లికరేషన్ ప్రకటించారని, నాడే రూ.2 లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చామని గుర్తు చేశారు. 20 23, సెప్టెంబరు 17వ తేదీన కాంగ్రెస్ అగ్ర నేత సోని యా గాంధీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ అగ్ర నేతల హామీ ప్రకారం.. మంత్రివర్గ సహచరులు, అధికారుల సహకారంతో రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కాంగ్రెస్ మాట ఇస్తే శిలా శాసనమని రుణమాఫీతో మరోసారి నిరూపణ అయిందని ముఖ్యమంత్రి అన్నారు. అరవై సంవత్సరాల ప్రజల ఆకాంక్షను గుర్తించి 2004లో కరీంనగర్ సభలో సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటుకు హామీ

మిగతా 2లో..

రైతులతో ఆనందం పంచుకున్న సీఎం రేవంత్

వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ జిల్లాల రైతులతో ముఖ్యమంత్రి మాటామంతీ

హైదరాబాద్(జనంసాక్షి): రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ సచివాలయంలో ప్రారంభించారు. మొదటి విడతలో భాగంగా రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేయడం కోసం ఏకంగా రూ.6,098 కోట్లను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. దీని ద్వారా 11.5 లక్షల మంది రైతులకు లబ్ది కలగనుంది. రెండో విడతలో భాగంగా రూ.లక్షన్నర రుణమాఫీని ఈ నెలాఖరులోపు చేయనున్నారు. ఇక ఆగస్టు నెల దాటక ముందే రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయనున్నారు. రైతుల రుణమాఫీ కోసం మొత్తంగా రూ.31 వేల కోట్లను

మిగతా 2లో..

రుణమాఫీ నిధులను అప్పుల కిందికి వాడొద్దు

నిర్దేశించిన లక్ష్యం మేరకే ఉపయోగించాలి

బ్యాంకర్లకు డిప్యూటి సీఎం భట్టి సూచన

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులను రుణమాఫీకే వినియోగించా లని.. ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లోనూ జమ చేయొద్దని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దన్నారు. కేవలం వ్యవసాయ రుణాలను

మిగతా 2లో..

పరీక్షా కేంద్రాల వారీగా ఫలితాలను ప్రకటించండి

ఆ వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచండి ● ఎన్‌టీఏను ఆదేశించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ(జనంసాక్షి): నీట్-యూజీ పేపర్ లీకేజీ, పరీక్ష నిర్వహణలో అవకతవకలపై విచారణ జరుపుతోన్న భారత సర్వోన్నత న్యాయస్థానం.. సుప్రీంకోర్టు పరీక్షా కేంద్రం, నగరాల వారీగా వాటి ఫలితాలు ప్రకటించాలని ఎన్‌టీఏను ఆదేశించింది. ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు వాటిని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని పేర్కొంది. 'నీట్- యూజీ' సంబంధిత పిటిషన్‌లను జులై 22న తిరిగి విచారిస్తామని పేర్కొంది. పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల వివరాలను కనిపించకుండా చూడాలని సూచించింది. లీకేజీ వ్యవహారంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టిం ది. విస్తృత స్థాయిలో పరీక్ష పవిత్రత దెబ్బ తిన్నదని గుర్తిస్తేనే రీటెస్ట్‌కు ఆదేశించగలమని సంద ర్భంగా స్పష్టం చేసింది. ఈ సందర్భంగా తీవ్ర వాదనలు కొనసాగాయి. ప్రాథమిక ఆధారాల ప్రకారం, ప్రశ్న పత్రం లీకేజీ కేవల

పట్నా, హజారీబాగ్‌లకే పరి మితమైనట్లు కనిపిస్తోందని కోర్టు పేర్కొంది. అయితే, గుజరాత్‌లో అలాంటిదేమీ జరగలేదని చెప్పలేమని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో లీక్ కొన్ని కేంద్రాలకే పరిమితమైందా? లేదా ఇతర కేంద్రాలు, దేశ వ్యాప్తంగా వ్యాపించిం దా? అనే విషయాలు తెలిసేం దుకు ఫలితాలకు సం బంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంచడం కీలకమని వ్యాఖ్యానించింది. అయితే, విద్యార్థుల గోప్యత దృష్ట్యా వారి వివరాలు కనిపించదకుండా ఉంచాలని తెలిపింది.

లీకేజీలో ఎంబీబీఎస్ విద్యార్థుల అరెస్టు

నలుగురిని అదుపులోకి తీసుకున్న సీబీఐ

2లో

స్థానిక సంస్థల ఎన్నికల్లో

లబ్ధికే..

రుణమాఫీ డ్రామా

కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్(జనంసాక్షి): ఏం సాధించారని కాంగ్రెస్ పార్టీ సంబురాలు చేసుకుంటుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. 'రబీ, ఖరీఫ్‌లో రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా?రుణమాఫీలో కోత పెట్టి రైతులను మోసం చేసినందుకా? నష్టపరిహారం

మిగతా 10లో..

నీ సవాల్ ఏమయ్యింది?

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్న

రుణమాఫీ జరిగింది.. హరీశ్..రాజీనామా ఏదీ?

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల(జనంసాక్షి): రుణమాఫీ జరిగింది..రాజీనామాకు సిద్దంగా ఉండాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు విప్ ఆది శ్రీనివాస్ సవాల్ విసిరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ లో రైతులకి రుణమాఫీ సంబరాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ట్రాక్టర్ నడుపుతూ రైతు వేదికవద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్‌రావుకు సవాల్ విసిరారు. మీరు మానసికంగా సిద్దంగా ఉండాలంటూ ... స్పీకర్ ఫార్మెట్ లో రాజీనామా లెటర్ తయారు సుకోవాలన్నారు. రుణమాఫీ గురించి బీఆరఎస్ నేతలు ఎన్నో అవాకులు, చవాకులు పేల్చారని.. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినమాటకు కట్టుబడి.. రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధును

మిగతా 2లో..

ఆగస్టు 15లోగా.. సంపూర్ణ రుణమాఫీ చేస్తేనే

రాజీనామా చేస్తా

పదవులు మాకు కొత్తకాదు: హరీశ్ రావు

హైదరాబాద్(జనంసాక్షి): రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు నాలుక మడతేశారు. రుణమాఫీపై తాను చెప్పినట్లుగానే రాజీనామా చేస్తా కానీ రేవంత్ ప్రభుత్వం అన్ని హామీలను అమలు చేయాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు. ఆగస్ట్ 15లోపు రైతు రుణమాఫీ హామీని అమలు చేస్తే హరీష్ రావు రాజీనామా చేస్తానని ఛాలెంజ్ విసిరారని, ఆ సంగతేంటో ముందు చెప్పాలని సోషల్ మీడియాలో కాంగ్రెస్ హడావిడి చేస్తోంది. రైతు రుణమాఫీని ముందుగానే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, తమ చిత్తశుద్ధి నిరూపించుకుంటోందని, హరీష్ రావు రాజీనామా చేసి తన మాట నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ నేతలు అన్నారు. ఈ ప్రశ్నలకు హరీష్ తాజాగా సమాధానమిచ్చారు. తానిప్పటికీ రాజీనామా ఛాలెంజ్‌కి

మిగతా 2లో..



బైడెన్‌కు కరోనా

ఐసోలేషన్‌లో ఉన్నట్లు అధికారిక ప్రకటన

ఆరోగ్యంగానే ఉన్నానన్న అమెరికా అధ్యక్షుడు

వాషింగ్టన్(జనంసాక్షి): అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు కోవిడ్-19 సోకింది. ఈ మేరకు వైట్‌హౌస్ సమాచారం ఇచ్చింది. బైడెన్‌లో కోవిడ్ -19 లక్షణాలు కనిపించాయి. త్వరగా కోలుకుని తిరిగి వస్తారు, ప్రస్తుతం క్వారంటైన్‌లో ఉన్న ఆయన, తన పనిని కొనసాగిస్తారని అధికారిక ప్రకటనలో తెలిపింది. 81 ఏళ్ల జో బైడెన్ బుధవారం కోవిడ్ పాజిటివ్

మిగతా 2లో..

వీధి కుక్కల బారి నుంచి

పిల్లల్ని కాపాడండి

● చిన్నారులను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించండి

● శునకాలను షెల్టర్ హోమ్‌లకు తరలించే ఆలోచన చెయ్యండి

● రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై హైకోర్టు అసహనం

హైదరాబాద్(జనంసాక్షి): చిన్నారులపై వీధి కుక్కల దా డిపై హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చిన్నారులపై కుక్కల దాడిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. వీధి కుక్కల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని కోర్టు ఆదేశించింది. వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.జీహెచ్ఎంసీ పరిధిలో 3లక్షల 80 వేల వీధికుక్కలు ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. వాటిని సంరక్షణ కేంద్రాలకు తరలించడం సాధ్యం కాదని తెలిపింది. రహదారులపై వ్యర్థాల వల్లే కుక్కల స్వైరవిహారం ఎక్కువైందని కోర్టు పేర్కొంది. వ్యర్థాలను నిర్మూలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి కోర్టు వాయిదా వేసింది. కుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన ఘటనపై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. జవహర్‌నగర్‌లో కుక్కల దాడిలో సంవత్సరం న్నర బాలుడు మృతిచెందిన విషయం తెలిసిందే. దీనిపై హైకోర్టులో విచారణకు రాగా... వీధి కుక్కల దాడి ఘటనలను నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. జీహెచ్ఎంసీ వ్యాప్తంగా 3.79 లక్షల వీధి కుక్కలు ఉన్నాయని అడ్వకేట్ జనరల్ తెలిపారు. కుక్కల దాడి ఘటనలు నివారించేందుకు స్టేట్ లెవెల్ కమిటీలు ఏర్పాటు చేశామని ప్రభుత్వం వెల్లడించారు. హైదరాబాదులో ఆరు కేంద్రాల వద్ద కుక్కలకు స్టెరిలైజేషన్

మిగతా 2లో..

యూపీలో పట్టాలు తప్పిన ఎక్స్‌ప్రెస్ రైలు

నలుగురు మృతి

10లో

23నుంచి శాసనసభ సమావేశాలు

జులై 25 లేదా 26వ తేదీల్లో బడ్జెట్

హైదరాబాద్(జనంసాక్షి): శాసనసభ,మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. శాసనసభ సమావేశాల నేపథ్యంలో జులై 25 లేదా 26వ తేదీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది .పది

మిగతా 10లో..

రైతుబంధు నిధులను దారి మళ్లించారు

పథకానికి సంబంధించిన రూ. 7వేల కోట్లను రుణమాఫీకి కేటాయించారు: కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): రుణమాఫీ పేరిట రేవంత్ సర్కార్ మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ.7000 కోట్లు రుణమాఫీకి దారి మళ్లించారని ఆరోపించారు. రైతుబంధు డబ్బు నుంచి కొంత మొత్తం విదిల్చి రుణమాఫీ చేస్తున్నట్లు చెబుతున్నారన్నారు. 40 లక్షల మందికి పైగా రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకుంటే

కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. 2014, 2018 లో కేసీఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులకే అర్హత కల్పించా రన్నారు. 2014లోనే కేసీఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించిందని.. సుమారు 35 లక్షల రైతులకు లబ్ది చేకూర్చిందని తెలిపారు. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్దిదారుల సంఖ్య

మిగతా 2లో..

వరదలో చిక్కుకున్న 20 మంది కూలీలు

ఒక్కసారిగా ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో చిక్కుకున్న ఘటన

12లో

మిలిటెంట్ల దాడులను అరికట్టండి

జమ్మూలో వరుస దాడులపై భద్రతపై ప్రధానమంత్రి మోదీ సమీక్ష

వార్త 2లో

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
19.07.2024

మిలిటెంట్ల దాడులను అరికట్టండి

జమ్మూలో వరుస దాడులపై భద్రతపై ప్రధాని మోదీ సమీక్ష

దిల్లీ(జనంసాక్షి): జమ్మూకశ్మీర్‌లో ఇటీవల వరుసగా ఉగ్ర దాడులు కలవరపెడుతున్నాయి. వీటిని భారత సైన్యం దీటుగా ఎదుర్కొంటున్నప్పటికీ.. ప్రతిఘటనలో సైన్యంతో పాటు సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు .ఈనేపథ్యంలో భద్రతకు సంబంధించిన క్యాబినెట్ కమిటీతో ప్రధాని మోదీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. హోం మంత్రి అమిత్ షా, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరైనట్లు సమాచారం. దోడా జిల్లాలో తాజా ఉగ్ర కాల్పుల్లో ఇద్దరు జవాన్లు గాయపడిన కొన్ని గంటల్లోనే ప్రధాని అధ్యక్షతన ఈ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.జమ్మూకశ్మీర్‌లో సరిహద్దు జిల్లాలైన కఠువా, దోడాలో పలు ప్రాంతాలు వరుస దాడులతో ఉలిక్కి పడుతున్నాయి. గత 32 నెలల్లో జరిగిన దాడుల్లో దాదాపు 50 మంది భద్రతా సిబ్బంది సహా సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. నాలుగు నెలల్లోనే ఐదు భారీ ఉగ్రదాడులు జరిగాయి. ఇటీవల జరిగిన దాడుల్లో ఆర్మీ కెప్టెన్‌తో సహా 12 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. మరో 10మంది సామాన్యులు చనిపోగా.. 55 మంది గాయపడ్డారు. సరిహద్దు జిల్లాల్లో పదుల సంఖ్యలో ఉగ్రవాదులు క్రియాశీలకంగా ఉన్నారనే సమాచారంతో భద్రతా దళాలు ప్రత్యేక ఆపరేషన్‌లతో వారిని మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి.

బైడెన్‌కు కరోనా

పరీక్షించారు. దీంతో సెల్ఫ్ ఐసోలేషన్ కోసం డెలావేర్‌లోని తన బీచ్ హౌస్‌కు వెళ్లారు. దీనికంటే ఒక రోజు ముందు, లాస్ వెగాస్‌లో జరిగిన నేషనల్ కన్వెన్షన్‌లో బైడెన్ పాల్గొన్నారు. యుఎస్ ప్రెసిడెంట్ పూర్తిగా వ్యాక్సిన్ తీసుకున్నారని, కోవిడ్ -19 బూస్టర్ డోస్ కూడా పొందారని వైట్ హౌస్ తెలిపింది. ఇటీవలి బూస్టర్ మోతాదు సెప్టెంబర్ 2023లో అందించినట్లు వెల్లడించింది. ఆ తర్వాత కూడా అతనికి కోవిడ్ సోకింది. అయినప్పటికీ, కోవిడ్ లక్షణాలు చాలా తేలికపాటివిగా ఉన్నట్లు, త్వరలోనే కోలుకుంటారని వైట్ హౌజ్ వర్గాలు పేర్కొన్నాయి. తనకు కోవిడ్ సోకినట్లు అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫామ్ ఎక్స్‌లో తెలిపారు. 'కోవిడ్ -19 బారిన పడ్డాను, కానీ నేను క్షేమంగా ఉన్నాను, శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు. ఈ వ్యాధి నుండి కోలుకునేందుకు ఒంటరిగా ఉంటాను. ఈ సమయంలో కూడా అమెరికన్ ప్రజల కోసం పని చేస్తాను అని తెలిపారు. తాను స్వల్ప అస్వస్థతకు మాత్రమే గురయ్యానని బైడెన్ మరో ట్వీట్‌లో తెలిపారు. బైడెన్‌కు శ్వాసకోశ లక్షణాలు ఉన్నాయని అమెరికా అధ్యక్షుడి అధికారిక వైద్యులు వెల్లడించారు. జలుబు, దగ్గు, ఇతర సాధారణ రోగ లక్షణాలతో బాధపడుతున్నారని తెలిపారు. శ్వాస రేటు, ఊపిరి తీసుకునే రేటు, రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు అన్నీ సాధారణ స్థాయిలో ఉన్నాయని పేర్కొన్నారు. అక్షుఎఆ-19 పరీక్ష నిర్వహించడంతో పాజిటివ్ వచ్చింది. అఆఆ మార్గదర్శకాలకు అనుగుణంగా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.కాగా, జో బైడెన్ చివరిసారిగా జూలై 2022లో కోవిడ్ బారిన పడ్డారు. ఇదిలావుంటే, అమెరికా సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, దేశంలో ఇటీవలి కాలంలో కోవిడ్ -19 కేసులు పెరిగాయి. గత వారంతో పోల్చితే జూలై 6తో ముగిసిన వారంలో 23.5 శాతం ఎక్కువ కోవిడ్ కేసులు నమోదయ్యాయని తాజా డేటా చూపుతోంది.

వీధి కుక్కల బారి నుంచి
పిల్లల్ని కాపాడండి

చేస్తున్నామని హైకోర్టుకు ప్రభుత్వం తెలియ జేసింది. ఒక్కో కేంద్రం వద్ద సుమారు రోజుకు 200 కుక్కలకు స్టెరిలైజేషన్ ఉంటుందన్నారు. అయితే స్టెరిలైజేషన్ ద్వారా దాడి ఘటనలను ఎలా ఆపుతారని హైకోర్టు మరో ప్రశ్న వేసింది. షెల్టర్ హోమ్స్‌కు తరలిస్తే సమస్య పరిష్కారం అవుతుందని ఎనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. నాగపూర్‌లో దాదాపు 90 వేల కుక్కలను షెల్టర్ హోమ్‌లో పెట్టినట్టు హైకోర్టుకు అనిమల్ వెల్ఫేర్ తరపున న్యాయవాది చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలతో అనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భేటీ అయ్యి పరిష్కారం చూపాలని ధర్మాసనం తెలిపింది. అలాగే తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది. మరోవైపు కుక్కల దాడిలో బాలుడి మృతిపై సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలిచివేసిందని అన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పలుమార్లు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నందున వీధి కుక్కల బెడదను అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. వీధి కుక్కల బెడద ఉన్న ప్రాంతాల ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించడానికి కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్లు, రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో కుక్కలు దాడులు చేస్తే తక్షణం అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వైద్యా రోగ్య శాఖను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

లీకేజీలో ఎంబీబీఎస్ విద్యార్థుల అరెస్టు

దిల్లీ(జనంసాక్షి): దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యూజీ పేపర్ లీక్ వ్యవహారంలో సీబీఐ అరెస్టుల పర్వం కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని అరెస్టు చేసిన అధికారులు..తాజాగా నలుగురు ఎంబీబీఎస్ విద్యార్థుల్ని అదుపులోకి తీసుకున్నారు. వీరంతా బిహార్‌లోని పట్నా ఎయిమ్స్‌లో చదువుతున్న వారే కావడం గమనార్హం. అరెస్టయిన వారిలో ముగ్గురు (చందన్ సింగ్, రాహుల్ అనంత్, కుమార్ షాను) ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతుండగా.. మరొకరు (కరన్ జైన్) మొదటి సంవత్సరం చదువుతున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ నలుగురు విద్యార్థుల్ని విచారించాల్సి ఉందని ముందుగానే సమాచారం ఇచ్చిన సీబీఐ అధికారులు.. ఎయిమ్స్ సీనియర్ ఫ్యాకల్టీ సభ్యుల సమక్షంలో హాస్టల్ గదుల నుంచి తీసుకెళ్లారు. అనంతరం వారి హాస్టల్ గదుల్ని సీల్ చేశారు. వీరిని సీబీఐ అదుపులోకి తీసుకున్నట్లు ఎయిమ్స్ పట్నా డైరెక్టర్ జీకే పాల్ వెల్లడించారు. డీన్, హాస్టల్ వార్డెన్, డైరెక్టర్ ఓఎస్‌డీ సమక్షంలో వారిని అదుపులోకి తీసుకుందన్నారు.నీట్ పరీక్ష జరగడానికి ముందు ఝార్ఖండ్‌లోని హజారీబాగ్‌లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కి చెందిన ట్రంక్ పెట్టె నుంచి నీట్ పేపర్‌ను తస్కరించాడన్న కేసులో 2017 బ్యాచ్ ఎన్ఐటీ జంషెడ్‌పుర్ సివిల్ ఇంజినీర్ పంకజ్ కుమార్ అలియాజ్ ఆదిత్యను అరెస్టు చేసిన రెండు రోజుల తర్వాత వీరిని అదుపులోకి తీసుకోవడం గమనార్హం. పంకజ్ బకారోకు చెందినవాడు కాగా.. పట్నాలో అతడిని అరెస్టు చేశారు. అలాగే, అతడికి సహకరించిన రాజు సింగ్‌ను కూడా అరెస్టు చేసినట్లు సీబీఐ అధికారులు తెలిపారు. నీట్ పరీక్షలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై కేంద్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఆరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ దర్యాప్తును కొనసాగిస్తోంది.

మాట ఇచ్చాం.. మాఫీ చేశాం

ఇచ్చారని, ఎక్కువ ఎంపీ సీట్లున్న ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా తీవ్రంగా నష్టపోతామని తెలిసినా ఇచ్చిన మాట మేరకు తెలంగాణ ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.మాట తప్పని,మడమ తిప్పని నాయకురాలిగా, తెలంగాణ ప్రజలు శాశ్వతంగా గుర్తుపెట్టు కునేలా సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతుల అనుమతితో తాను, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లి సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతామని అన్నారు. ఏ వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో రుణమాఫీ హామీ ఇచ్చామో అక్కడే కృతజ్ఞత సభ పెడతామని, ఆ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించి రాష్ట్ర రైతుల తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ రుణమాఫీ విషయంలో రెండుసార్లు మాట తప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. రూ.లక్ష రుణమాఫీతో తొలిసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.16 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని, అయిదేళ్లలో దఫాదఫాలుగా కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని మండిపడ్డారు. రూ.లక్ష రుణమాఫీతో రెండోసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.12 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి దఫాదఫాలుగా కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే చేశారని, మొత్తంగా పదేళ్లలో రూ.21 వేల కోట్లకు మించి రుణమాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఒకే సారి రుణ మాఫీ చేయకపోవడం తో వడ్డీలు మిగిలిపోయి రైతుల అప్పులు తీరలేదన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నా కేసీఆర్ ప్రజలకిచ్చిన మాటను నెరవేర్చలేదని విమర్శించారు. తాము ఒకేదఫా రూ.2 లక్షల మేర రుణాలను మాఫీ చేస్తున్నామన్నారు. తొలి విడతగా 0 నుంచి రూ.1 లక్ష వరకు ఉన్న రుణాలకు రూ.6,098 కోట్లను విడుదల చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రెండో విడతగా 0 నుంచి రూ.1.50 లక్షల వరకు ఉన్న రైతులకు, మూడో విడతగా 0 నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఆగస్టు నెల పూర్తికాక ముందే రూ.31 వేల కోట్లను రైతు రుణ ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం డిసెంబరు ఏడో తేదీనే ప్రమాణ స్వీకారంచేసినా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పక్రియను ప్రారంభించిన డిసెంబరు 9వ తేదీని పరిగణనలోకి తీసుకొని రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. డిసెంబరు 9న మరో పండుగ ఉందని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబరు 9వ తేదీనేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందుకే 2018 డిసెంబరు 12 నుంచి 2023, డిసెంబరు 9 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రుణమాఫీకి రేషన్ కార్డు ఉండాలనే అపోహను కొందరు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రేషన్ కార్డు అనేది కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే నన్నారు. రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదని, రుణమాఫీకి పాస్ బుక్‌నే కొలబద్ద అని ముఖ్యమంత్రి తెలిపారు.భూమి ఉండి, ఆ భూమికి పాసు బుక్ ఉండి, పాసు బుక్‌పై రుణం తీసుకుంటే దానిని మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ విషయంలో కొందరు దొంగలు చేసే దొంగ మాటలను నమ్మొద్దని, దీనిపై అవగాహన కల్పించాలని ఆయన అధికారులు, రైతు వేదికల్లోని రైతులను కోరారు. రుణమాఫీకి సంబంధించి విద్యలేని, సాంకేతిక నైపుణ్యం లేని రైతులెవరికైనా సమస్యలు తలెత్తితే బ్యాంకు అధికారులను సంప్రదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆ సమస్యలు పరిష్కరించి రుణమాఫీ చేయాలని తాము బ్యాంకు అధికారులను కోరామని, అందుకు వారు అంగీకరించారని, అలా అంగీకరించి నందుకు బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్న ట్లు ముఖ్యమంత్రి చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతు ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ము చేరేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా మంచి రైతు అని, ఆయన స్వయంగా వ్యవసాయం చేస్తారని, ఏ సమయం వచ్చినా, సందర్భం వచ్చినా రైతు సమస్యలపైనే మాట్లాడుతుం టారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసి రైతు సమస్యలను తెలుసుకున్నారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడినప్పుడు ఏడాదికి రూ.6,500 కోట్ల వడ్డీలు కట్టాల్సి ఉంటే, గత ప్రభుత్వం చేసిన రూ.ఏడు లక్షల కోట్ల అప్పులతో ఇప్పుడు నెలకు రూ.7 వేల కోట్లు వడ్డీలు చెల్లించాల్సి వస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం జీతాలు సరిగా ఇవ్వలేక పోయిందని, ఆర్థిక ఇబ్బందులున్నా ఎనిమిది నెలల కాలంలోనే రూ.29 వేల కోట్ల విలువైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పుడు రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. రుణమాఫీ చేయలేమంటూ మాకు సవాల్ విసిరిన వారిని రాజీనామా చేయమని తాము అడగమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే తప్పదని సవాళ్లు విసిరిన వారు గుర్తు పెట్టుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతు రుణమాఫీ హామీ ఇచ్చి నిలుపుకున్నందున సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు ధన్యవాదాలు తెలుపుదామా అని ముఖ్యమంత్రి రైతు వేదికల్లో ఉన్న రైతులను అడిగారు. అందుకు సమ్మతిస్తూ అంతా చప్పట్లతో ఆమోదం తెలపడంతో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలకు కృతజ్ఞత తీర్మానాన్ని ఆమోదించారు. త్వరలోనే మంత్రివర్గ సహచరులతో కలిసి ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీని వరంగల్ కృతజ్ఞత సభకు ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. రూ.లక్ష రుణమాఫీ అయిన పది మంది రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెక్కులను అందజేశారు.

రుణమాఫీ నిధులను అప్పుల కిందికి వాడొద్దు

మాఫీచేస్తున్నందున వాటికే జమచేయాలన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రజాభవన్‌లో బ్యాంకర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. రైతు రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. రూ.2లక్షల రుణమాఫీ పథకం ద్వారా ఒకేసారి రూ.31వేల కోట్లు ఏ రాష్ట్రంలోనూ మాఫీ చేయలేదన్నారు. ఆగస్టు నెల దాటకముందే రుణమాఫీ కింద రూ.31వేల కోట్ల నిధులను విడుదల చేస్తాం. గురువారం సాయంత్రం 11 లక్షలకు పైగా రైతులకు రూ.6వేల కోట్లు విడుదల చేస్తున్నాం. ఈ నెలలలోనే రెండో దఫా రూ.లక్షన్నర వరకు బకాయి ఉన్న రైతులకు, ఆ తర్వాత రూ.2లక్షల వరకు రుణాలకు నిధులు విడుదల చేస్తాం అన్నారు. రూ.2 లక్షలకు పైబడి రుణం ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసుకోవాలి. ప్రభుత్వం మంజూరు చేసే రూ.2లక్షలు కలిపి మొత్తంగా ఏ రైతూ రుణ బకాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చేముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేతగా నేను రైతు రుణమాఫీ గ్యారంటీ కార్డుపై సంతకం చేసి ప్రచారంలోకి వెళ్లాం. ఇచ్చిన మాటకు కట్టుబడి తూచా తప్పకుండా రైతు రుణమాఫీని అమలు చేసి చూపిస్తున్నాం అని అన్నారు. రూ.31వేల కోట్ల నిధులను 40లక్షల బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుంది. దేశ బ్యాంకింగ్ రంగంలో ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర. కార్పొరేట్ బ్యాంకింగ్‌లోనూ ఇంతలా ఒకేసారి జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం.. బ్యాంకింగ్ వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహం. రైతుల తరహాలోనే బ్యాంకర్లు కూడా పండుగ చేసుకోవాలి. వ్యవసాయరంగ అభివృద్ధి కోసం భవిష్యత్తులో ఎన్నో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతోంది. రైతు రుణమాఫీ కింద వచ్చిన నిధులను బ్యాంకర్లు జమ చేసుకొని.. భవిష్యత్తు అవసరాల కోసం రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలి. రుణాలు ఇచ్చే విషయంలో ఎక్కడా అశ్రద్ధ చూపొద్దు. లీడ్ బ్యాంకు పెద్దన్న పాత్ర పోషించాలని భట్టి విక్రమార్క సూచించారు.

రైతుబంధు నిధులను
దారి మళ్లించారు

సుమారు 37 లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణాలు అన్నీ వెంటనే మాఫీ చేయాలన్నారు. అర్హులైన అందరికీ రైతుబంధు విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

ఆగస్టు 15లోగా.. సంపూర్ణ రుణమాఫీ చేస్తేనే రాజీనామా చేస్తా

కట్టుబడి ఉన్నానని, అయితే తాను చెప్పినట్టుగా కాంగ్రెస్ అన్ని హామీలు అమలు చేయాలని అన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలతోపాటు 13 హామీ లను కూడా అమలు చేయాలని డిమాండ్ చేసారు. రైతు రుణమాఫీ సహా, అధికారం లోకి వస్తే 100 రోజుల్లోగా అమలు చేస్తామన్న హామీలన్నిటినీ నెరవేరిస్తే తాను తప్పకుండా రాజీనామా చేస్తానన్నారు హరీష్ రావు. ఆగస్ట్-15లోపు రుణమాఫీ పూర్తి చేయాలని, దానితోపాటు ఆరు గ్యారెంటీలు, 13 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తనకు పదవి ముఖ్యం కాదని, తన పదవి పోయినా ప్రజలకు న్యాయం జరిగితే అదే సంతోషమని అన్నారు హరీష్ రావు.తన ఛాలెంజ్ స్వీకరించి అయినా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేస్తే చాలన్నారు. కేవలం రైతు రుణమాఫీపైనే తాను మాట్లాడలేదని, హామీలన్నీ అమలు చేస్తేనే రాజీనామా అని చెప్పానని గుర్తు చేశారు.

కవితకు వైద్య పరీక్షలకు కోర్టు ఆదేశం

జ్యుడీషియల్ కస్టడీ 22 వరకు పొడిగింపు

న్యూఢిల్లీ (జనంసాక్షి): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎయిమ్స్‌లో చికిత్స పరీక్షలు నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. అలాగే కవిత జ్యుడీషియల్ కస్టడీ జులై-22 వరకు మరోసారి న్యాయస్థానం పొడిగించింది. కవిత .అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. జ్వరంతో బాధపడుతున్న ఆమెను మంగళవారం ఢిల్లీలోని దీన్ దయాల్ ఆస్పత్రికి తరలించి సుమారు రెండు గంటలపాటు చికిత్స చేయగా కుదుటపడ్డారు. ఆస్పత్రి నుంచి మళ్లీ తీహార్ జైలుకు తరలించారు. కాగా.. కవితకు వైద్య పరీక్షల కోసం ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా..న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఎయిమ్స్ ఆస్పత్రిలో కవితకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులకు.. కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వైద్య పరీక్షలు అనంతరం నివేదికను కోర్టుకు అందించాలని కోర్టు సూచించింది.

రుణమాఫీ జరిగింది.. హరీశ్.. రాజీనామా ఏదీ?

గుట్టలకు, చెట్లకు, వాగులకు, వంకలకు.. ఇంకా అనర్హులకు కూడా రైతుబంధును కట్టబెట్టిందన్నారు. నేడు రైతుబంధును రైతు భరోసాగా మార్చి నిజమైన రైతులకు రైతు భరోసా అందజేస్తున్నామన్నారు. ఓవైపు బీఆర్ఎస్ మరో బీజేపీ సన్నాయి నొక్కులు నొక్కుతూ... నిబద్ధతతో రైతులకు రుణమాఫీ చేస్తే అక్కడక్కడ హరీష్ రావు, కేటీఆర్ , కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వంపై లేని పని విమర్శలు చేస్తున్నారన్నారు.

హరీశ్ ..ఎక్కడ నీ రాజీనామా !:ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

హరీష్‌రావు ..నీ రాజీనామా పత్రం ఎక్కడ? అంటూ ఎమ్మల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. రైతు రుణమాఫీ పై కేటీఆర్, హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ప్రతిపక్ష నాయకులుగా ప్రభుత్వం చేసిన మంచి పనిని హర్షం వ్యక్తం చేయాలని తెలిపారు. భారతదేశ చరిత్రలో రైతు రుణమాఫీ సువర్ణ అక్షరాలతో లిఖింప దగ్గ కార్యక్రమం అన్నారు. రైతుబంధుకు, రైతు రుణమాఫీకి సంబంధం లేదన్నారు. రైతుబంధు యథావిధిగా అమలవుతుందన్నారు. రైతు రుణమాఫీని జీర్ణించుకోలేక కేటీఆర్, హరీష్ రావు, బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీకి రేషన్ కార్డుకు సంబంధం లేదన్నారు. పట్టాదారు పాస్ బుక్ కల్గిన ప్రతి రైతుకు ఋణ మాఫీ చేసి తీరుతామన్నారు. రైతు, రైతు కూలీ శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని క్లారిటీ ఇచ్చారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు.. సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరిన విషయం తెలిసిందే.. సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌ను స్వీకరించిన హరీశ్‌రావు.. 'సీఎం సవాల్‌ను స్వీకరిస్తున్నాను అన్నారు. ప్రతిపక్షంగా అధికార పక్షం ఇచ్చిన హామీలను నెరవేర్చడం మా బాధ్యత అని అన్నారు. అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమర వీరుల స్థూపం దగ్గరకు వస్తాను.. ఆగస్టు 15లోపు మీరు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని ప్రమాణం చేశారు. ఆగస్టు 15లోపు పూర్తిగా రుణమాఫీ చేయాలి.. రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా? అని.. చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేస్తావా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. మరి జీవన్ రెడ్డి ప్రశ్నలకు హరీష్ రావును అందరూ ట్రోల్ కి గురిచేస్తున్నారు. రాజీనామా ప్రతంతో సిద్ధంగా ఉండాలని సూచిస్తున్నారు. పేజీలు పేజీలు రాజీనామా ప్రతాలతో వస్తే సరిపోదన్నారు. రెండు లైన్లతో రాజీనామా ప్రతం ఉంటే చాలని హరీష్ రావును కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచిస్తున్నారు. మరిదీనిపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎలా స్పందిస్తారు. ఆయన చెప్పినట్లుగానే రాజీనామా చేస్తారా? అనే దానిపై ఉత్కంఠ నెలకుంది.

రైతులతో ఆనందం పంచుకున్న సీఎం రేవంత్‌రెడ్డి

ఖర్చు చేయనున్నారు. సచివాలయంలో గురువారం రుణమాఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పథకం ద్వారా లబ్ది పొందిన వివిధ జిల్లాల రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖిగా వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. పలుచోట్ల జిల్లాల్లో రైతు వేదికల్లో ఉన్న రైతులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడేలా ఏర్పాట్లు చేశారు. రైతులకు రుణమాఫీపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తమకు ఆనందంగా ఉందని, పలువురు రైతులు నేరుగా సిఎంకు వివరించారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్నామని, ఇలా చేస్తారని ఊహించలేదన్నారు. రుణమాఫీపై సోనియా, రాహుల్ మాటకు కట్టుబడి నిర్ణయం తీసుకున్నామని అన్నారు. వరంగల్ డిక్లరేషన్ మేరకు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో వరంగల్‌లో ఎక్కడైతే రాహుల్ హామీ ఇచ్చారో అక్కడే కృతజ్ఞత సబను ఏర్పాటు చేసి, రాహుల్‌ను ఆహ్వానిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైందని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రుణమాఫీ అమలు చేస్తున్నామన్నారు. తొలి విడతగా రూ.1 లక్ష లోపు రైతు రుణాల మాఫీని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 110 రైతు వేదికల్లోని రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి ఆయన మాట్లాడారు. మొత్తం 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6

కొత్తగూడెం ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి మంగళం?

- ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీ రేణుకా ప్రకటన
- అభివృద్ధికి ఆమడ దూరంలో భద్రాద్రి
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై 17 (జనంసాక్షి) : కొత్తగూడెం పట్టణం జిల్లా కేంద్రంగా మారినా ఉమ్మడి ఖమ్మం నుంచి విడిపోయి భద్రాద్రి జిల్లాగా నామకరణము జరిగినా అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారైంది. పేరుకే ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేశారు తప్ప కొత్తగా పరిశ్రమలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచే ప్రాజెక్టుల రూపకల్పన జరగకపోవడంతో స్థానిక యువత ఇతర ప్రాంతాలకు ముఖ్యంగా హైద్రాబాద్ లాంటి మహా నగరాల వైపు చూస్తున్నది. అది నుంచి ఈ ప్రాంతం వ్యవసాయకంగా, పారిశ్రామికంగా ముందంజలో ఉన్నప్పటికీ వాటి పరిధిని విస్తరించడంలో ఇప్పటి వరకు ఈ జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. సింగరేణి, కేటిపిఎస్, నవభారత్, ఆశ్వాపురం హెవీ వాటర్ ప్లాంట్, ఎన్ఎండిసి, సారపాక ఐటీసీ వంటి ఉద్దండ పరిశ్రమలు నెలకొని ఉన్నాయి. సారవంతమైన పంటలు పండడంతో పాటు రాష్ట్రంలో ఎక్కువ దిగుబడి ఇచ్చే జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం ప్రసిద్ధికెక్కింది... దక్షిణ అయోధ్యగా పేరుపొందిన భద్రాచలం లాంటి పుణ్య క్షేత్రం, కిన్నెరసాని వంటి పర్యాటక ప్రదేశాలు ఈ ప్రాంతానికి దేశంలోనే ప్రత్యేకతను సంతరించుకున్నాయి.. అటువంటి ప్రాంతాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టడంలో పాలకుల వివక్ష, వైఫల్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. ఆంధ్రా మూలాలు ఉన్నప్పటికీ తెలంగాణా ఉద్యమం ఇక్కడే పురుడు పోసుకుంది. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం పాల్వంచలో ప్రారంభం కాగా అనాడు జరిగిన కాల్పుల్లో దస్తగిరి, రాంచందర్ అనే వ్యక్తులు ప్రాణాత్యాగం చేశారు... అంతటి చరిత్ర కలిగిన ఈ ప్రాంతాన్ని 2014 ఏడాదిలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం అధికారం లోకి వచ్చిన తరువాత అప్పటి సీఎం కేసిఆర్ జిల్లాల పునర్విభజనలో బాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు ... కానీ అభివృద్ధి కోసం నేటి వరకు ప్రత్యేక చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు...జిల్లాకు ఒక కలక్టర్ కార్యాలయం, మెడికల్ కళాశాల నిర్మాణం తప్ప కొత్తగా ప్రాజెక్టుల రూపకల్పన చేయకపోవడం భద్రాద్రి జిల్లాకు శాపంగా మారుతోంది... కేంద్ర ప్రభుత్వం ఉడాన్ పథకంలో భాగంగా రాష్ట్రంలో ఉన్న 6 జిల్లాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది... ఇందులో భాగంగా భద్రాద్రి జిల్లాలో కూడా ఏర్పాటు చేసేందుకు ఎంపిక చేశారు...పాల్వంచ సమీపంలో ఉన్న పునుకుడు చెలక గ్రామంలో ఎయిర్పోర్ట్ అథారిటీ అధికారులకు పర్యటించి స్థల పరిశీలన జరిపారు... అప్పటి ఎంఎల్ఏ జలగం వెంకట్రావు ప్రత్యేక శ్రద్ధతో కొత్తగూడెం ఎయిర్పోర్ట్ ప్రక్రియ శరవేగంగా సాగింది.. అయితే తరువాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అయన ఓడిపోవడంతో పాటు గెలిచిన శాసనసభ్యుడు వనమా వెంకటేశ్వరరావు ఈ విమానాశ్రయం గురించి పట్టించుకోకపోవడంతో ఈ ప్రక్రియ ముందుకు సాగలేదు.... తాజాగా రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ఖమ్మంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాంబు పేల్చారు... ఎయిర్పోర్ట్ ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడంతో కొత్తగూడెం ప్రజల ఆశలు ఆవిరి అయ్యాయి .. జిల్లాల్లో ఉన్న ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు... ఇక్కడ విమానాశ్రయం ఏర్పాటు జరిగితే స్వల్ప కాలంలో హైద్రాబాద్ నగరానికి చేరుకోవడంతో పాటు ఎగుమతి దిగుమతి ట్రాన్స్పోర్ట్ అవకాశాలు మరింత వేగవంతంగా జరిగేందుకు ఆస్కారం ఉండేదని తద్వార జిల్లా మరింత అభివృద్ధి జరిగేదని ఈ ప్రాంత వాసులు అంటున్నారు... ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి జిల్లాలో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి చోరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు...

రవాణాతో ఆర్థికాభివృద్ధి

- కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్

హైదరాబాద్, జూలై 18 (జనంసాక్షి) : స్టేక్హోల్డర్స్ కాన్ఫరెన్స్లో జలమార్గాల సామర్థ్యాన్ని ప్రారంభిం చే లక్ష్యంతో ప్రధాన కార్యక్రమాలను కేంద్ర నౌకాశ్ర యాలు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బా నంద సోనోవాల్ పోర్ట్స్, షిప్పింగ్, వాటర్వేస్ మం త్రిత్వ శాఖ (ఎంఓపిఎస్డబ్ల్యు), భారత ప్రభుత్వ నోడ ల్ ఏజెన్సీ, ఇన్ల్యాండ్ వాటర్వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐడబ్ల్యూఏఐ) స్టేక్హోల్డ ర్స్ కాన్ఫరెన్స్ సెషన్లో ప్రకటించినట్లు నిర్వహించిన ఇంటరాక్టివ్ గురువారం నగరంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ జలమార్గాలు అత్యంత పొదుపుగా, స్థిరమైన, సమర్థవంతమైన రవాణా మార్గం అన్నారు. అత్యంత ప్రజాదరణ పొందిన ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో సమర్థవంతమైన రవాణా విధానాన్ని అభివృద్ధి చేయడానికి ఆచర ణీయ ప్రత్యామ్నాయంగా దేశంలోని అంతర్గత జలమార్గాలకు ఎల్లప్పుడూ అగ్ర ప్రాధాన్యతనిస్తు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగాలాండ్ సీఎం నీఫియు రియో, డిప్యూటీ సీఎం యంతుంగో పాటన్ పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యలు
సీఎం దృష్టికి తీసుకెళ్తాం

- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

హైదరాబాద్, జూలై 18 (జనంసాక్షి) : నిరుద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. బేగం పేట టూరిజం ప్లాజాలో నిరుద్యోగులతో ఎంపీ ఛామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, చరణ్ కౌశిక్, లోకేష్ యాదవ్ ,బలలక్ష్మి, చెనగని దయాకర్, ఇతర ముఖ్యనాయకులు భేటీ అయ్యారు. నిరుద్యోగుల డిమాండ్స్పై చర్చించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ నిరుద్యోగులు కోరుకునే విధంగా సానుకూలమైన ప్రకటన వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా డీఎస్సీ –గ్రూప్ 2 పరీక్ష కి మధ్య తక్కువ వ్యవధి ఉందని, ఇది లూడా ఉదేశపూర్వకంగా ఇచ్చిన డేట్స్ కాదని తెలిపారు. గతంలో డీఎస్సీ పరీక్షలు మే –జూన్ నెలలో ఉండేదని, ఈ రోజు యువకులు మరొకసారి డీఎస్సీ కంటే ముందు టెట్ నిర్వహించాలని కోరారని గుర్తు చేశారు. నిరుద్యోగుల కోరిక మేరకే అ రోజు టెట్ నిర్వహించామన్నారు. అప్పటికే టీజి పీఎస్సీ పరీక్షలకు డేట్స్ ఇవ్వడం తో డీఎస్సీ –గ్రూప్ 2 పరీక్షలు వారం వ్యవధిలోనే వచ్చాయన్నారు. ఇది న్యాయమైన డిమాండే కాబట్టి తాను, ఎంపీ ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. గ్రూప్ 2 పరీక్షల పై ఇక సానుకూలమైన ప్రకటన వచ్చేలా చూస్తామన్నారు. రానున్న రోజులో ఎలాంటి సమస్యలు రాకుండా వచ్చే అసెంబ్లీ సమావేశాలో 80 వేల పుస్తకాలు చదివిన వ్యక్తి తో,బీజేపీ నాయకులతో చర్చించి నిరుద్యోగులకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. అసెంబ్లీ లో అందరి ముందు కాంగ్రెస్ పార్టీ కి నిరుద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధి చాటుకునే విధంగా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు. ప్రభుత్వం లో ఉన్న ప్రతి ఖాళీ ని భర్తీ చేసి నిరుద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ని చాటుకుంటామన్నారు. గతం బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా నిరుద్యోగులను మోసం చేయబోమన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు.

రుణమాఫీ సంబరాల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రాయికల్ జూలై18(జనం సాక్షి): జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ కి రైతులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏక కాలంలో 2 లక్షలు రుణమాఫీ చేయడం అనేది దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అంశమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని చెప్పడానికి ఇంతకు మించిన నిదర్శనం ఏముంటుందని అన్నారు. రాహుల్ గాంధీ వరంగల్ లో జరిగిన రైతు సంఘర్షణ సభలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు ముందు రైతులందరూ బ్యాంకులకు వెళ్లి రెండు లక్షల రూపాయల వరకు రుణాలు తీసుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని రైతు రుణాలు మాఫీ చేస్తుందని భరోసా ఇచ్చిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు ప్రజా ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని అన్నారు. ఆగష్టు 15 లోగా రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తుందని చెప్పారు. ఇది రైతులు సగర్వంగా సంబురం చేసుకోవాల్సిన సందర్భం అని అన్నారు. రైతన్నల రుణమాఫీ సంబురాలతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం సంతరించుకున్నదని, అన్నదాతలు ఆనందోత్సాహాలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఒక రైతుకు రెండు పంటలకు కలిపి 6000 రూపాయలు మాత్రమే ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ ఒక ఎకరానికి 7500 ఇస్తదని గుర్తు చేశారు రైతులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్న విద్యుత్ సిబ్బందిని కొనియాడన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్, ఏ ఈ ఓలు, విద్యుత్ శాఖ డి ఈ టెక్నికల్ గంగారం, విద్యుత్ శాఖ ఏడిఈ హరీష్, రాయికల్ ఏ ఇ అర్జున్, విద్యుత్ సిబ్బంది రమేష్ బాబు, గిర్మాజీ, కుమార్, గంగరాజు,శేఖర్ ఫాక్స్ చైర్మన్ లు రాజలింగం, దీటి రాజరెడ్డిమాజీ, ఫాక్స్ వైస్ చైర్మన్ బత్తుల దేవయ్య, సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ వార్డు సభ్యులు, కొప్పుల దేవయ్య, ముజాస్, అల్లీపూర్ రైతు సంఘం అధ్యక్షుడు అత్తినేని శంకర్ వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

- హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, జూలై 18 (జనం సాక్షి) : సోమవారం రోజు ఏకకాలంలో లక్ష రూపాయల రైతు రుణ మాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ల చిత్రపటాలకు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాలాభిషేకం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ ఒకేసారి 31వేల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ రైతులకు ఇచ్చిన హామీని అమలు పరచి చూపించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దని కోమటిరెడ్డి అన్నారు. ఇప్పటికే వివిధ సంక్షేమ పథకాల ద్వారా దాదాపు ముప్పైవేల కోట్లరూపాయల వరకు ప్రజలకు అందాయని, ఈ రుణమాఫీ ద్వారా ఇంకొక 30 వేల కోట్ల రూపాయలు అందుతున్నాయని మొత్తంగా ఆరు నెలల పాలనలో అరవై వేల కోట్ల రూపాయలు ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడం చాలా గొప్ప విషయమని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, ఆకారపు భాస్కర్ రెడ్డి, అబ్దుల్ రెహమాన్, ఖమ్రొద్దిన్, కుర్ర పోచయ్య, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, మెతుకు కాంతయ్య, హసీనా, పెద్దిగారి తిరుపతి, కీర్తి కుమార్, మూల రవీందర్ రెడ్డి, మూల జైపాల్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దాసరి నర్సింహ రెడ్డి, మాసుంఖాన్, ఆశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రుణమాఫీ.. దేశ చరిత్రలోనే మొదటిసారి

- టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్

హైదరాబాద్, జూలై 18 (జనంసాక్షి) : ఏకకాలంలోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ దేశ చరిత్రలోనే మొదటిసారి అని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీలో ప్రక్రియ ప్రారంభించి, ఇందులో భాగంగా గురువారం రూ.లక్ష రుణమాఫీ చేపట్టడం పై హర్షం వ్యక్తం చేస్తూ గాంధీభవన్లో నిర్వహించిన సంబరాలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షితోపాటు మధుయాష్కీ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. రైతులను ఆదుకునేందుకు తమ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రైతు డిక్లరేషన్లో భాగంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామన్నారు. ఏ రాష్ట్రంలోనూ ఇప్పటివరకు లేని విధంగా.. 70 లక్షల మంది రైతులకు రూ.31వేల కోట్ల రుణాలు మాఫీ అవుతుండడం రాష్ట్ర చరిత్రలోనే గొప్ప విషయం అన్నారు. రాష్ట్రంలో పదేళ్లు పాలించిన కేసీఆర్ ప్రభుత్వం.. రూ.28 వేల కోట్ల రుణమాఫీ చేయలేక, ఇచ్చిన మాట నిలుపుకోలేక చేతులేత్తేశాడని విమర్శించారు. తమ ప్రభుత్వం రుణమాఫీ ప్రారంభించటంతో.. కెసిఆర్, కేటీఆర్ , హరీష్ రావులకు తల తిరిగిపోయి ఏం చేయాలో అర్థం కావట్లేదు అన్నారు. ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలోని మాచారెడ్డిలో 20 ఏళ్ల క్రితం రైతుల ఆత్మహత్యలపై చలించి.. వారిని వ్యక్తిగతంగా ఆదుకున్నానని, రైతులకు మేలు చేకూర్చాలని తాను రాజకీయాల్లోకి వచ్చినట్టు మధుయాష్కీగౌడ్ వివరించారు. కాంగ్రెస్ అంటేనే రైతుల సంక్షేమ ప్రభుత్వమని పునరుద్ఘాటించారు. రుణమాఫీ సంబరాల్లో రాష్ట్ర రైతాంగమంతా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో కలెక్టర్ సందర్శన

వరంగల్ ప్రతినిధి, జూలై 18 (జనంసాక్షి) : వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వేరుశనగ క్రయ విక్రయాలను జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా గురువారం పరిశీలించారు. మార్కెట్ యార్డులో జరుగుతున్న వేరుశనగ లావాదేవీలను, క్రయవిక్ర యాలను ప్రత్యేకంగా చూసిన అనంతరం మార్కెట్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో నేరుగా వేరుశనగ ధర, మార్కెట్లో కల్పిస్తున్న సౌక ర్యాల గురించి అడిగి తెలుసు కున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా చూడాలని అధికా రులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటిం గ్ అధికారి ప్రసాద రావు, మార్కెట్ కార్యదర్శి నిర్మల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు రావొద్దు

- ఇబ్బందులొస్తే గ్రీవెన్స్ పోర్టల్‌తో పరిష్కారం
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రైతు రుణమాఫీ ప్రక్రియపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లతో గురువారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 16,502 మంది రైతులకు రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని చెప్పారు. మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయల లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలలో డబ్బు జమ అవుతుందన్నారు. రెండవ విడత ఈ నెల 31 నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని, రైతుల పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ నంబర్, బ్యాంక్ వివరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన రుణ వివరాలు, రుణమాఫీ జరిగిన తరవాత మిగిలిన రైతుల వివరాలు కూడా సేకరించాలని, రుణ మాఫీ వచ్చిన వారి వివరాలు, రాని వారి వివరాలు పక్కగా ఉండాలన్నారు. బ్యాంకులలో ప్రత్యేక సమయం, ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రైతు ఋణ మాఫీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు పాల్గొనాలని సూచించారు. బకాయిలు ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండులక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని, రైతులు రుణమాఫీకి దరఖాస్తు చేసేప్పుడు తప్పకుండా పట్టాదారు పాసుపుస్తకాలు, బ్యాంక్ పాసు పుస్తకాల జిరాక్స్ కాపీలను జతపరచాలని ఆయన పేర్కొన్నారు. 2023 డిసెంబర్ 09 వ తేది వరకు బ్యాంకుల్లో పంట ఋణాలు తీసుకుని ఇప్పటి వరకు తిరిగి చెల్లించని రైతులకు రుణ మాఫీ ఉంటుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి లో ఋణ మాఫీకి సంబంధించి అర్హుల జాబితా వ్యవసాయ శాఖ ద్వారా బ్యాంకులకు తెలియపరచడం జరుగుతుందని అన్నారు. బ్యాంకుల్లో రద్దీ నియంత్రణకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రుణమాఫిలో సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయిలో గ్రీవెన్స్ పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ లో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, లీడ్ బ్యాంక్ అధికారి తిరుపతి, వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించి రైతు ఇబ్బందులు పడకుండా చూడాలి

- కరీంనగర్ జిల్లాలో 35,686 రైతు కుటుంబాలకు రుణమాఫీ
- కింద 194.64 కోట్లు జమ
- రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిసమన్వయ సమావేశం

కరీంనగర్ బ్యూరో, జులై 18 (జనం సాక్షి) : రైతు రుణమాఫీ అంశంలో బ్యాంకర్లు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని పమేలా సత్పతి ఆదేశించారు. గురువారం రోజు కరీంనగర్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో రైతు రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీకి సంబంధించిన అంశాలపై బ్యాంకర్లతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో 35,686 రైతు కుటుంబాలకు సంబంధించిన 37,745 బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం 194.64 కోట్లు జమ చేయనుందని తెలిపారు. రేషన్ కార్డును కేవలం రైతు కుటుంబాల గుర్తింపు కోసమే ప్రభుత్వం తీసుకుంటున్నదని తెలిపారు. రైతు కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని రైతు రుణమాఫీని వర్తింపజేస్తుందని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడుకుండా బ్యాంకర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా బ్యాంకుల్లో రైతుల అనుమానాలను నివృత్తి చేసేందుకు ఎంక్వయిరీ కౌంటర్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రైతులతో మర్యాదగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా సిబ్బంది సమాధానాలు ఇవ్వవద్దని సూచించారు. లేనిపోని అపోహలు సృష్టించేలా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. కలెక్టరేట్లో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాల యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రుణమాఫీ పై రైతుల అనుమానాలను వృత్తి కల్పించేందుకు, సూచనలు, సలహాలు అందించేందుకు కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయ అధికారులు సైతం రైతులకు అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు అందించాలని, రైతుల రద్దీ ఏర్పడనున్న దృష్ట్యా బ్యాంకుల్లో తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎల్డిఎం ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి బత్తుల శ్రీనివాస్, కేడీసీసీబీ సీఈవో సత్యనారాయణ రావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

దామెర రాములు తెలంగాణ కవితాధీరుడు

గీసుకొండ గర్భం నుండి పుట్టిన గొప్ప కవి, తెలంగాణ కవిత తేజస్సు తన వృత్తితో ప్రజలకు ఆరోగ్యాన్ని అందిస్తూ, ప్రవృత్తితో కలం చేపట్టి సమాజపు రుగ్మతలకు శాస్త్ర చికిత్స చేసిన మహాకవి దామెర రాములు. విప్లవ కవితలతో ధైర్యాన్ని నింపి ఉద్యమాలకు నూతన శక్తిని కూర్చాడు. విరసం జెండా ఊపుతూ, సాహిత్య సైన్యాన్ని తెలుగు కవితకు కొత్తవరబడిన తెలంగాణ సాహిత్య చరిత్రలో ఒక విలువైన అక్షర సాహిత్యాన్ని అందించిన దామెర రాములు జీవితం నేటి తెలంగాణ యువతకు ఎంతో ఆదర్శం.

జనంసాక్షి

దామెర రాములు 1954 జూలై 19న వరంగల్ జిల్లా గీసుకొండ మండలం శాయంపేట గ్రామంలో జన్మించారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన రాములు చిన్నప్పటి నుండే కవిత్వం పట్ల ఆసక్తి కనబరిచారు. తెలంగాణ సమాజంలోని అసమానతలు, దోపిడీ, అణచివేత వంటి అంశాలను చూసి కదిలి, వాటికి వ్యతిరేకంగా గొంతుకెత్తాలని నిర్ణయించుకున్నారు. గాంధీ వైద్య కళాశాల నుండి ఎంబీబీఎస్ చదివిన రాములు, కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎం.డి. పట్టా అందుకొని తెలంగాణ ప్రజలకు సేవ చేయాలనే తపనతో అదిలాబాద్ జిల్లా నిర్మల్ లో ప్రభుత్వ వైద్యుడిగా పనిచేశారు. అదే సమయంలో, సామాజిక అన్యాయాలపై పోరాటానికి కవితను ఒక ఆయుధంగా మలుచుకున్నారు.దామెర రాములు విప్లవ కవిగా పేరుగాంచారు. "కొర్రాయి"కవితతో అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాటం చేశాడు. "అసలు ముఖం"చూపించి దోపిడీ దారులని తుడిచిపెట్టాడు. "నెత్తుటి వెన్నెల"చిందిస్తూ పేదల బాధలకు గొంతుకుని ఇచ్చాడు."జయహే తెలంగాణా"అంటూ స్వాతంత్ర స్వరాలను మోగించారు."తెలివాహ"గా మారుతూ జానపద సాహిత్యాన్ని వెలికి తీశాడు."గంగమ్మ కథలు"చెబుతూ సంస్కృతి వైభవాన్ని చాటాడు. పురస్కారాలకు లొంగని ప్రజల కవిగా నిలిచాడు. దామెర రాములు ఒక మహాకావ్యంలా చరిత్రలో నిలిచాడు. ఇలా అనేక సాహితీ రచనల ద్వారా తెలంగాణ ప్రజల పోరాటాలకు స్ఫూర్తినిచ్చారు. దళిత, బహుజన సమాజాల హక్కుల కోసం, భూసంస్కరణల కోసం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన కవితల ద్వారా ధ్వని పలికారు. ప్రజా కవి: దామెర రాములు కవితలను సామాన్య ప్రజలకు అర్థమయ్యే భాషలో రాశారు. ఊర కథలు, పాటలు, జానపదాలను తన రచనల్లో స్పష్టంగా చూడవచ్చు.

విప్లవ భావజాలం: రాములు కవితల్లో ఎల్లప్పుడూ విప్లవ భావజాలం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అణగారిన వర్గాల పోరాటాలకు గళం కలిపారు. "తెలంగాణ స్వరాజ్యం" తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు నుంచే రాములు రాష్ట్ర సమితి ఉద్యమానికి మద్దతుగా కవితలు రాశారు. తెలంగాణ భాష, సంస్కృతి, చరిత్ర గురించి ప్రజలలో అవగాహన కల్పించడానికి కృషి చేశారు. 2013లో తెలుగు విశ్వవిద్యాలయం వచన కవిత విభాగంలో "కీర్తి పురస్కారం"రంజని-కుందుర్తి అవార్డు",కళాలయ అవార్డు"ఎక్స్‌రే అవార్డు "సి.నా.రె. సాహిత్యపురస్కారం" చికిత్సారత్న బిరుదులు అందుకున్నారు. దామెర రాములు 2023 డిసెంబర్ 3న తన 69వ యేట మరణించారు. తెలంగాణ ప్రజల హృదయాల్లో ఆయన చిరస్మరణీయులుగా నిలిచిపోతారు. తెలంగాణ సమాజంలో సామాజిక స్పృహ చైతన్యాన్ని నింపిన జ్ఞాన దీపం. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కలం ద్వారా పోరాడిన యోధుడు. దామెర రాములు తెలంగాణ గుండె చుట్టూ అక్షరాలతో అల్లుకున్న అమరకథ. తెలంగాణ సాహిత్యంలో దామెర రాములు స్థానం చిరస్మరణీయం.

పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

(జులై 19 దామెర రాములు జయంతి సందర్భంగా)

బండకింద బతుకులకు గ్యారంటీ ఏది?



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

బండకింద బతుకులకు గ్యారంటీ కావాలి!దేశానికీ వెలుగును ప్రసాదించే రాక్షసి బొగ్గును తమ రక్తాన్ని చెమటగా మారుస్తూ ఉత్పత్తి చేస్తున్న బండకింద బతుకుల్లో వెలుగు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు బతుకు చీకటి మయం అవుతుందో అంతుచిక్కని పరిస్థితి ఉన్నది.' థోడి ఖుషి.. థో డస గమ్ ' అనే పరిస్థితి ఉన్నది.ప్రమాదాలు పొంచి ఉన్నట్లే, ఊహించని విధంగా జరిగి మరణాలు సంభవిస్తున్నాయి.

జనంసాక్షి

గడచిన నాలుగున్నర ఏండ్లలో 40 మంది కార్మికులు ప్రమాదాల్లో మరణించిన దాఖలాలు ఉన్నాయి.2020 సంవత్సరం జనవరి నుంచి డిసెంబర్ 2023 నాటికి సింగరేణి లో మొత్తం 24 ప్రమాదాలు జరుగగా నాలుగేండ్లలో 35 మంది కార్మికులు మరణించారు. సీరియస్ ప్రమాదాలు 376 నమోదు కాగా 388 మంది గాయపడ్డారు.2024 జనవరి నుంచి ఈనెల అంటే జులై 17 వరకు జరిగిన ప్రమాదాల్లో ఐదుగురు మరణించారు.నల్ల బంగారు నేలలో గని ప్రమాదం జరిగిందంటే మొత్తం ఆ రోజు, ఆ షిఫ్ట్ లో డ్యూటీ లో ఉన్న కార్మిక కుటుంబాలు కలవరపడిపోతాయి. ఏ బాయిలో ప్రమాదం, ఎక్కడ, ఎన్నిగంటలకు జరిగింది. ఏ ఏరియా?ఎంతమంది గాయపడ్డారు, ఎవరు చనిపోయారు? మట్టిలో ఇరుకున్నారు,బండకింద ఉన్నోళ్లు బతుకుతరా? లాడిసు కింద ఎట్ల పడ్డాడు,పైకప్పు కూలిందట, ఓపెన్ కాస్ట్ అయితే చూసుకోలేదట డంపర్ ఎక్కింది.మట్టి గోడ కూలిందట,స్లయిడ్ అయ్యిందట,ఇట్ల ఎన్నో ప్రమాదాలు, ఎన్నో మానవ తప్పిదాలు, రక్షణ చర్యలు, మృగ్యం, లేదా అప్రమత్తత పాటించక పోవడం ఇలా సింగరేణి గనులు పుట్టిన కాడినుంచి అన్నీ సమస్యలే!

ఇంటికి వచ్చేదాకా నమ్మకం లేదు!

గని కార్మికుడిది అయినా, సూపవైజర్ ది అయినా, అధికారిది అయినా, బొగ్గు గని నౌకరి బాయి పనికి వెళ్లి ఇంటికి వచ్చే దాకా నమ్మకం లేదు, అనే పరిస్థితి. గతంలో సింగరేణి పుట్టిన ప్రారంభంలో మొహర్రం నాడే సింగరేణి లో అతి పెద్ద ప్రమాదం జరిగిన దాఖలా ఉన్నది, యాదృచ్ఛికంగా గోదావరిఖని లో ఈనెల 17 న జీడీకే 2,ఓపెన్ కాస్ట్ గనిలో జరిగిన ప్రమాదంలో ఫిట్టర్ గా పనిచేస్తున్న ఉప్పు వెంకటేశ్వర్లు, హెల్పర్ గా పని చేస్తున్న గాదం విద్యాసాగర్ లు కూడ మరణించిన రోజు మొహర్రం పండుగే అయ్యింది. ఆ రోజు సింగరేణి లో జీతంతో కూడిన సెలవు దినం అయినప్పటి ఓసి పని చేస్తున్న కారణంగా మృతులు, గాయపడ్డ మరో ఇద్దరు సమ్మయ్య, శ్రీనివాసరాజు కూడ విధులు నిర్వహిస్తుండగా వారిని అతికష్టం మీద మట్టి నుంచి కూరుకు పోగా బయటకు తీశారు.ఈ ప్రమాదం చాలా దారుణం అయ్యింది. ఇది కేవలం ముందస్తు నిఘా, రక్షణ చర్యలు తీసుకోని కారణంగా జరిగిందే! ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. ఈ ఏడాది ఒక భూగర్భ గని లో, స్టోర్స్ , ఓపెన్ కాస్ట్ గనుల్లో, ఇలా అయి దుగురు కార్మికులు ప్రమాదాల్లో మరణించారు.బొగ్గు గని కార్మికులు, భూగర్భం లోనైనా, ఉపరితలం పైన అయినా ప్రమాదాలు జరిగి ఊపిరి కోల్పోవడం జరుగుతుంది. గత పది ఏండ్లలో సింగరేణి లో ప్రతీ నెలా జరగాల్సిన సేఫ్టీ కమిటీ సమావేశాలు నిబంధనల ప్రకారం జరుగలేదు. ఏదో మూడు, నాలుగు సార్లు జరిపి మమ అనిపించారు.నిజానికి గనుల మీద ఆక్సిడెంట్ రిపోర్ట్ లు సహజంగా రాయరు. ప్రైవేట్ లో చూయించుకోండి, మస్టర్ ఇస్తాం, లాంటి మాటలతో అధికారులు, తమకు రిమార్క్ వస్తుందని, దాని నుంచి తప్పించుకోడానికి, అది రిపోర్టబుల్ అయినా, రిపోర్ట్ రాయకుండా చేస్తారు, అనే ఆరోపణలు ఉన్నాయి.తమ బాత్యత ల నుంచి తప్పించుకునే చాలా థర్డ్ క్లాస్ పనులు ఇవి! ఈ విషయం సింగరేణి డైరెక్టర్స్ కు కూడ తెలిసినా మౌనం వహిస్తారు. గత మూడు ఏండ్లుగా సేఫ్టీ మీద సీఎండీ స్థాయిలో జరిగే సమావేశాలను నిర్వహించిన వారు లేరు. ఇప్పుడు ఈ నెల 19 న సీఎండీ స్థాయిలో, యూనియన్స్ కూడ పాల్గొనే సేఫ్టీ త్రయిపార్టీయేట్ సమావేశం జరుగనున్నది. హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో జరుగుతుంది. సింగరేణి లో ప్రమాదం జరిగినపుడు ఉండే హడావిడి ఆ తర్వాత ఉండదు. ఇక్కడ ప్రమాదాలు చావులు షరా మాములే అనే పరిస్థితి ఉంటుంది. దేశం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి రాక్షసి బొగ్గును ఉత్పత్తి చేస్తున్న బొగ్గుగని కార్మికుల జీవితాలు ఎలా ఉంటాయో, ఇక్కడి నల్ల నేల గడపలను అడిగితే తెలుస్తుంది. కార్మికుల చెమట, రక్తం ధరపోసి ఉత్పత్తి చేసే, దేశానికీ వెలుగునిచ్చే బొగ్గు పెల్లను అడిగితే చెబుతుంది. ఇక్కడ ఉత్పత్తి అయ్యో ప్రతీ బొగ్గు పెల్లా ఇక్కడ తనకోసం ఊపిరి వదిలిన వారి లెక్క చెబుతుంది.

ప్రాణాలకు ఏది గ్యారంటీ ఇవ్వండి!

రాజకీయ నాయకుల గ్యారంటీ లలో శ్రామికుని ప్రాణం గ్యారంటీ కి స్థానం లేదా?ఇక్కడ గని ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలు, ఇంటి పెద్దను ఊహించకుండా కోల్పోయిన సందర్భం, ఆ దుఃఖం ను చెబుతాయి. తండ్రి, భర్త పేరిట ప్రమాదం మరణం అనంతరం ఉద్యోగం చేస్తున్న, చేసి పదవీ విరమణ చేసిన వారిని అడిగితే ప్రమాదం తర్వాత ఎదురుకున్న కష్టాలు, నష్టాల గురించి తెలుస్తుంది. పరామర్శలు, సంతాపాలు, ఉపాధి, పరిహారాలు, సరే, మరో ప్రమాదం జరిగి ఎవరు ఊపిరి కోల్పోయే పరిస్థితి రాదని, ప్రస్తుత సీఎండీ ఎన్. బలరాం కోరుకున్న ఆక్సిడెంట్ ఫ్రీ ప్రొడక్షన్, కార్మికుడి రక్తం అంటని టార్గెట్ సాధించే ఉపాయం చూడండి! కార్మిక కుటుంబాల్లో సింగరేణి లో మా వాళ్ళు సురక్షితం అనే ఆత్మస్థయిర్యం పెంచే విధంగా చర్యలు తీసుకోండి!ఆ గ్యారంటీ ఇవ్వండి! అందుకోసం యాజమాన్యం, యూనియన్లు గ్యారంటీ ఇవ్వాలి!ఇంకా ఎంతకాలం ఈ కష్టాలు, నష్టాలు?ఎప్పుడు ఇస్తారు, బొగ్గు బాయి లో పనిచేసే మనుషుల ప్రాణాలకు గ్యారంటీ?

జడి వానల జోరు... జబ్బులతో బేజారు!

రోజు రోజుకు మనం ప్రకృతి సిద్ధమైన పంచభూతాలకు దూరం అవుతున్నాం. అందువల్లనే రోగాలకు దగ్గర అవుతున్నాం. స్వచ్ఛమైన గాలి, నీరు, నింగి, నేల, నిప్పును కలుషితం చేస్తున్నాం. ప్రకృతిని వికృతిగా మారుస్తూ పలు జబ్బులను కొనితెచ్చుకుంటున్నాం. సమాజంలో 80 శాతం వ్యాధులు ప్రబలుటకు పరిసరాల పారిశుధ్య లోపం, సురక్షితమైన నీరు, ఆహారం తీసుకోక పోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించక పోవడం, సూక్ష్మక్రిములు, కీటకాలు ముఖ్యమైన కారణాలు. పరిశుభ్రతే ఆరోగ్యానికి భద్రత. రోగం వచ్చిన తర్వాత పడే ఇబ్బందుల కన్నా, అంటురోగాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ఉత్తమం. ప్రస్తుతం వర్షాలు భారీగా కురుస్తున్నాయి. ఇంటి చుట్టు పక్కల నీరు నిల్వ ఉండటం, చెత్తా చెదారం చేరటం వల్ల దోమలకు, ఈగలకు నిలయమై రోగాలు సక్రమించే అవకాశం ఉంది. వర్షాకాలంలో వ్యాపించే కాలానుగుణ (సీజనల్) అంటువ్యాధుల గురించి అవగాహన పెంచుకొని నివారణ చర్యలు తీసుకుని మన ఆరోగ్యం మన కుటుంబ ఆరోగ్యం కాపాడుకోవాలి.



జనంసాక్షి

వర్షాకాలంలో నీటి నీళ్ల విరేచనాలు (డయేరియా), రక్త విరేచనాలు (అమీబియాసిస్) అతిసారం (గ్యాస్ట్రో ఎంటరైటీస్), కలరా, టైఫాయిడ్, పచ్చ కామెర్లు (జాండిస్), హెపటైటిస్ వస్తాయి.. **వాన కాలంలో గాలి ద్వారా** జలుబు, దగ్గు, ఫ్లూ, తట్టు, కంఠసర్పి, చికెన్ పాక్స్, టీబి, కీటకాల (దోమల) ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, మెదడు వాపు, జికా వైరస్ జ్వరాలు వస్తాయి.

డయేరియా ఇది రోటా వైరస్ అనే వ్యాధి కారక క్రిమి వల్ల వస్తుంది. కలుషితమైన నీరు మరియు ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుంది. తరచుగా విరేచనాలు, కడుపునొప్పి, దాహం, నోరు ఎండిపోవడం, చర్మం సాగే గుణం కోల్పోవుట, నీళ్ల విరేచనాలు అయినప్పుడు మజ్జిగ, కొబ్బరి నీళ్లు, పప్పు మీది తేటా, ఇతర ద్రవ పదార్థాలు ఇవ్వాలి. దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రం లేదా ఆరోగ్య కేంద్రానికి వెళ్ళినట్లయితే ఓ.ఆర్.ఎస్.ద్రావణం, జింక్ టాబ్లెట్స్ మరియు ఐవి ఫ్లూయిడ్ లతో చికిత్స చేస్తారు. వేడిగా ఉన్న ఆహార పదార్థాలనే భుజించాలి. కాచి చల్లార్చి వడపోసిన నీటిని తాగాలి. మలవిసర్జన తర్వాత ఆహార పదార్థాలు తీసుకునే ముందు ప్రతీసారి సబ్బునీటితో చేతులు శుభ్రం చేసుకోవాలి. మరుగుదొడ్డిని వాడాలి. బహిరంగ మల మూత్ర విసర్జన చేయరాదు.

అతిసార వ్యాధి: వాంతులు, విరేచనాలు, కడుపులో నొప్పి, దాహం, నోరు ఎండిపోవడం, చర్మం సాగే గుణం కోల్పోవుట, మూత్రవిసర్జన తగ్గిపోవుట మొదలైనవి అతిసార వ్యాధి లక్షణాలు. కలుషితమైన నీరు తాగడం, కలుషితమైన లేదా నిలువ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం, పరిసరాల మరియు వ్యక్తిగత పారిశుద్ధ్యం లోపం వలన ఈ వ్యాధి వ్యాపిస్తుంది. మన రాష్ట్రంలో చిన్నపిల్లల్లో వచ్చే అంటువ్యాధులో దాదాపు 60 నుంచి 70 శాతం కేవలం డయేరియా /అతిసారం ఆక్రమిస్తున్నాయి. 23 శాతం చిన్నారుల మరణాలు సంభవిస్తున్నాయి. నివారణ చర్యలు: గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, లేదా జిహెచ్ఎంసి. వారు క్లోరినేషన్ చేసిన సురక్షిత నీటిని తాగాలి. ముఖ్యంగా వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీటిని తాగాలి. చేతులు ముంచిన కుండ, బిందెలలో నీరు వాడకుండా కాడ గిన్నెతో నీటిని తీసుకునే అలవాటు చేసుకోవాలి. బహిరంగ మల, మూత్ర విసర్జన చేయరాదు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు నిల్వ ఉంచుకోవాలి.

టైఫాయిడ్: సాల్మోనెల్లా టైఫీ అనే బ్యాక్టీరియా వల్ల ఈ వ్యాధి వస్తుంది. వారం పది రోజుల పాటు అధిక జ్వరం, విరేచనాలు, పొత్తి కడుపులో నొప్పిగా ఉండటం, కొందరికి శరీరంపై గులాబీ రంగులో చెమటకాయలు మాదిరి దద్దుర్లు మొదలైనవి ఈ వ్యాధి లక్షణాలుగా చెప్పవచ్చు. రోగి మలంతో కలుషితమైన నీరు, ఆహారం ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. రక్త పరీక్షల ద్వారా ఈ వ్యాధిని గుర్తించి అంటీ బయోటిక్ తో తగిన చికిత్స చేస్తారు. నివారణ చర్యలు: బయట అమ్మే ఆహార పదార్థాలు తినరాదు.

పచ్చ కామెర్లు(జాండిస్): హెపటైటిస్ అనే వైరస్ ద్వారా వ్యాధి వస్తుంది. జ్వరము, ఆకలి లేకపోవుట, కళ్ళు, చర్మం, పసుపు పచ్చగా మారడం ఈ వ్యాధి లక్షణాలు. హెపటైటిస్-ఏ మరియు ఈ వైరస్ కలిగిన రోగి మలంతో కలుషితమైన నీరు మరియు ఆహారం ద్వారా ఈ వ్యాధి ఇతరులకు వ్యాపిస్తుంది. బయట అమ్మే ఆహార పదార్థాలు తినరాదు.

మనుషుల్ని కుట్టేది ఆడ దోమలు మాత్రమే. ఆడదోమ గుడ్డు పెట్టాలంటే రక్తంలోని ప్రోటీన్ అవసరం అందుకే అది మనుషుల, పశువుల, పక్షులను కుట్టి రక్తాన్ని పీలుస్తుంది. దోమ రక్తాన్ని పీల్చే ముందు మానవ శరీరంలోకి సూక్ష్మక్రిములను ప్రవేశపెట్టి అంటువ్యాధులకు వాహకంగా పనిచేస్తుంది. మూడు దోమలు ఆరు జబ్బులు : దోమ బహు చిన్నదైన మనిషి ఆరోగ్యానికి అది కలిగించే ముప్పు అతిపెద్దది. దోమకాటు పాముకాటు కన్నా ప్రమాదకరం. మూడు పూలు ఆరు కాయలు అవుతాయో కావో చెప్పలేము కానీ మూడు రకాల దోమలు ఆరు రకాల జబ్బులను కలుగ జేస్తాయని ఘంటా పథంగా చెప్పవచ్చు. ప్లాస్మోడియం ఫాల్సిపేరమ్, ప్లాస్మోడియం వైవాక్స్ రకానికి చెందిన రెండు రకాల క్రిముల వల్ల మన ప్రాంతాల్లో మలేరియా వస్తుంది. ఆడఎనాఫిలిస్ దోమకాటు వలన ఈ వ్యాధి వ్యాపిస్తుంది. చలి, వణుకుతో కూడిన జ్వరం, చెమటలు పట్టడం మరియు రోజు విడిచి రోజు జ్వరం రావటం ఈ వ్యాధి లక్షణాలు. మలేరియా నియంత్రణ: జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్ష చేయించుకొని నిర్ధారణ తర్వాత మలేరియా రకాన్ని బట్టి పూర్తి మోతాదులో చికిత్స పొందాలి. అకస్మాత్తుగా వచ్చే ఎముకలు, కండరాలు, కీళ్ల నొప్పులతో కూడిన తీవ్ర జ్వరం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు, శరీరంపై చిన్నపాటి దద్దుర్లు (తీవ్రమైన కేసుల్లో) రావడం డెంగ్యూ జ్వరం లక్షణాలు. చిగుళ్లు,ముక్కు, మలం నుంచి రక్తం పోవడం డెంగ్యూ హెమరేజిక్ లక్షణాలు.

బోధవ్యాధి (ఫైలేరియా, ఎలిఫెంటియాసిస్): తరచూ వచ్చే జ్వరం,చంకల్లో గజ్జల్లో బిళ్లలు కట్టడం, కాళ్లు,చేతులు, స్తనాలు, ముష్కం మొదలైన అవయవాలు బాగా వాపు రావడం (వరిబీజం/బుడ్డ) మొదలైన లక్షణాలు ఉంటాయి. కూలెక్స్ దోమల ద్వారా వ్యాపించే ఈ వ్యాధి "ఉకలేరియా బ్రాంక్రాఫ్ట్" అనే హెల్మింథిస్ పరాన్న జీవి వల్ల వస్తుంది. వ్యాధికారక క్రిములు శరీరంలో ప్రవేశించిన కొన్ని ఏళ్లకు ఈ వ్యాధి లక్షణాలు బయట పడతాయి. యేడాదికి ఒక మోతాదు డి.ఇ.సి., ఆల్బెండజోల్ మాత్రలు మింగడం వల్ల వ్యాధిని నివారించవచ్చు. అకస్మాత్తుగా వచ్చే జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, ప్రత్యేకించి చిన్న చిన్న కీళ్ల దగ్గర నొప్పి ఎక్కువగా బాధిస్తుంది. లక్షణాలను బట్టి ఇది చికెన్ గున్యా అని నిర్ధారించాలి.

వర్షా కాలంలో ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు:

కాచి చల్లార్చిన నీటిని తాగాలి. వేడి వేడి ఆహారం తినవలెను. ఏరోజు ఆహారము అదే రోజు తినాలి. ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా మూతలను ఉంచవలెను. కలుషితమైన నీటిని, ఆహారాన్ని తీసుకోకూడదు. మంచినీటి పాత్రలపై మూతలుంచాలి. చేతులు ముంచి కుండ, బిందెలలో నీరు వాడకుండా కాడవున్న గ్లాస్ తో నీరు తీసుకోవాలి. ఆకు కూరలు, కూరగాయలను నీటిలో ఉప్పు వేసి శుభ్రంగా కడుక్కోవాలి. భోజనానికి ముందు మరియు మలవిసర్జన తర్వాత చేతులు సబ్బునీటితో శుభ్రపరుచుకోవాలి. ఈ సీజన్లో బయట చిరు తిండిని, నిల్వ ఉన్న మాంసాహారాన్ని, మిగులు ఆహారాన్ని ఎట్టి పరిస్థితిలో తినకూడదు.

బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయకూడదు. ఎందుకంటే వర్షపు నీటితో కలుషితమైనచో వ్యాధులు ప్రబలుతాయి. కాబట్టి ప్రతి ఇంటిలో మరుగుదొడ్డిని తప్పక వాడవలెను. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా మరియు చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలి. పల్లపు ప్రాంతాలు, గుంతలను పూడ్చాలి. నీరు నిల్వ ఉన్న మురికి గుంటలో కిరసనాయిలు గాని, వాడిన ఇంజన్ ఆయిల్ గానీ మురికి నీటిలో వేసినచో దోమల పెరుగుదలను అరికట్టవచ్చు. మురికి కాలువలలో చెత్తా చెదారం వేయకుండా. మురికి నీరు ప్రవహించేందుకు ఏర్పాటు చేసుకోవాలి. ఇంటి పరిసరాలోని పనికిరాని కుండలు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ గ్లాసులు, పాత టైర్లు, కూలర్లు పూల కుండీలు, ఇంటి పై కప్పున నీరు నిలువకుండా చూడవలెను. ప్రతి శుక్రవారం నీరు నిల్వ ఉండే అన్ని పాత్రలను ఖాళీ చేసి, ఆరబెట్టి మరల శుభ్రమైన నీరు నింప వలెను. (ఫ్రైడే - డ్రైడే విధానం) దీనివల్ల కూడా దోమల పెరుగుదలను అరికట్టవచ్చు. దోమల నుండి రక్షణ పొందుటకు దోమ తెరలు, దోమల బ్యాట్, దోమల కాయిల్స్ వాడవలెను. శరీరం పూర్తిగా కప్పబడే వస్త్రాలు వాడాలి. గ్రామపంచాయితీలు విధిగా గ్రామంలోని మంచినీటి పైపుల లీకేజిని మరమ్మత్తు చేయించి, నీటి ట్యాంకులను పది రోజులకు ఒకసారి శుభ్ర పరచవలెను. మిషన్ భగీరథ పథకం ద్వారా అందే క్లోరినేటెడ్ నీటిని కాచి చల్లార్చి త్రాగవలెను. విరేచనాల నివారణకు ప్రాథమికంగా మీ గ్రామంలో ఉన్న ఆశా కార్యకర్త వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు తీసుకొని ఒక లీటర్ కాచి చల్లార్చిన నీటిలో కలుపుకొని త్రాగవలెను. తగ్గని సమయంలో ఆలస్యం చేయకుండా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళవలెను.

నాశబోయిన నరసింహ
(నాన), కవి, రచయిత,
ఆరోగ్య విస్తరణ అధికారి,
8555010108.

రైతన్నకు పండుగ త'రుణం'

*ఆరంభింపరు నీచ మానవులు విఘ్నాయాస సంత్రస్తులై
యారంభించి పరిత్యజించుదురు విఘ్నాయత్తులై మధ్యముల్
ధీరుల్ విఘ్న నిహన్య మానులగుచున్ ధ్రుత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్*

జనంసాక్షి

పాత ముఖ్యమంత్రి పదే పదే పాడిన తెలుగు పద్యం ఇది. ఆటంకాలు ఎదరువుతాయోమోనన్న భయంతో అధములు పని మొదలు పెట్టరు. మధ్యములు పని మొదలు పెట్టినా మధ్యలో ఏమైన ఆటంకాలు వస్తాయని విడిచిపెడుతారు. ఆ ప్రభుత్వంలో పథకాలు ఆరంభం అయి...ఎంత వరకు వెళ్లాయి అనేది ఇక్కడ అప్రస్తుతం. కనీ ప్రభుత్వంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంటి ధీరులు ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు ఉన్నా, అవరోధాలు ఉన్నా, వాటిని ఎదురుకోని అంతకంతకూ రెట్టింపు ఉత్సాహంతో రైతులకు ఇచ్చిన రుణమాఫీని పూర్తి చేస్తున్నారు. తెలంగాణ సర్కారు ఖజనా పరిస్థితి ఏంటో...కాంగ్రెస్ ప్రభుత్వం వైట్ పేపర్ రూపంలో, బహిరంగ సభల్లో అప్పుల చిట్టాలు చెబుతూనే ఉన్నారు. కాళోజీ అన్నట్టు "ఏడు మారినా, ఈడు ముదిరినా, ఏం మారింది అన్నదాతల బతుకు, రాయి విసిరినా, రాకెట్టు విసిరినా గిట్టని వానిని కొట్టుటకే కదా, ఆకు కట్టినా, కోక చుట్టినా, తోచిన కాడికి దోచుటే కదా". నకిలీ విత్తనాలతోని ముంచి, పండించిన పంటలు కొనేవాళ్లు లేక, గిట్టుబాటు ధర రాక, తూకం పేరుతోని, తాలు పేరుతోని అన్నదాతలను దగా చేసిన దళారులు, రైతు సంక్షేమమే మా ధ్యేయం అని ప్రభుత్వాలు జోల పాటలు పాడినయ్. రైతులు పడని కష్టం లేదు, వాళ్లు చూడని నష్టం లేదు. భారతదేశ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో అన్నదాతలకు రుణాలు మాఫీ చేస్తున్న ప్రభుత్వం ఏదీ లేదు. "మధ్యప్రదేశ్ లో శివరాజ్ సింగ్ చౌహాన్ ఒక్కడే ఏకకాలంలో ఒక్కొక్క రైతుకు లక్ష 50 వేల రూపాయాల రుణాలు మాఫీ చేశాడు". ఆ తరువాత తెలంగాణలోని రేవంత్ సర్కారే ఒక్కొక్క రైతుకు రెండు లక్షల వరకు చేస్తున్నారు. దేశంలోనే రైతుల కోసం 31 వేల కోట్లు మాఫీ చెయ్యబోతున్న మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే. దీంతో రైతులకు తప్పకుండా కొంత మేలు జరుగుతుంది. పది ఎకరాలే ప్రామాణికం అనుకున్నప్పుడు మూడున్నర ఎకరాలు మాగాణి ఉన్నా, ఏడున్నర ఎకరాల మెట్ట భూమి ఉన్న చాలమంది రైతులు రేషన్ కార్డుకు అర్హులుగా లేరు. పాసు పుస్తకం ఆధారంగా వారికి కూడా రుణాలు మాఫీ చేయాలి. వందల ఎకరాలు ఉన్నవాళ్లకు, ప్రజాప్రతినిధులకు, ఇన్ కమ్ ట్యాక్స్ పేయర్స్ కు, ఉన్నత ఉద్యోగులకు మినహాయించడం సరియైనదే. నిజమైన అర్హులకు ప్రభుత్వం నుంచి సాయం అందుతే అందరికి ఆనందమే. ఇంతటితోనే ప్రభుత్వాలు ఆగకుండా మన రాష్ట్రంలో సారవంతమైన భూములు, అనుభవజ్ఞులైన అన్నదాతలు ఉన్నారు. అన్ని రంగాలు ముంగటికి పోతున్నా...ఎవ్వసం ఎందుకు ముంగట పడటం లేదు. వ్యవసాయ రంగం మీద ప్రభుత్వాలు వేసిన కమిటీల నివేదకల బూజు దులుపండి. సరికొత్త వ్యవసాయ విధానాల మీద రైతులకు అవగాహన కల్పించండి. రైతులు వాడే పనిముట్లను, యంత్రాలను వారికి అందుబాటు ధరలో ఉంచండి. "వ్యవసాయానికి ఉచిత కరెంట్ ఇస్తున్నట్టే, అన్నదాతలు పొలానికి వాడే డిజిల్, పెట్రోల్ ను పన్నులు లేకుండా ఇవ్వండి". అన్నదాతల పేర్లు చెప్పుకోని సినిమా తీసినోళ్లకు కోట్లు వస్తున్నాయి, రైతు పేరుతో రాజకీయం చేసిన లీడర్లకు పదవులు వస్తున్నాయి. కనీ ఎవ్వసాన్ని నమ్ముకున్న అన్నదాతకు అప్పులే మిగులుతున్నాయి. లీడర్ల ఉపన్యాసాల్లో, వెండితెర వెలుగుల్లో అన్నదాతల బతు కులు మారవు, పొలంలోనే మారుస్తామని తలిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు లక్షల పబ్బతులు.

మిడివెళ్లి సంతోష్,
సీనియర్ జర్న

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట

- రైతుకు రెండు లక్షల రుణమాఫీ
- దశల వారిగా పూర్తి రుణమాఫీ
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా బ్యూరో జులై 18 (జనం సాక్షి):

రైతు రుణమాఫీ-2024 నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం రైతు సోదరులతో భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ మండలంలో గల రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లా లో ఉండే రైతులందరికీ రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ ఉంటుందని, తేది.12-12- 2019 తేదీన లేదా ఆ తరువాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు మరియు తేది. 09-12-2023 నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రైతులకు రుణం భారం కాకూడని, ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఇచ్చే అధిక ప్రాధాన్యతే రుణ మాఫీ కార్యక్రమమని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, ఇతర రుణాలకు రుణమాఫీ వర్తించదని, అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ వర్తింపచేయాలని సూచించారు. రైతు రుణమాఫీ అనేది రైతులకు పండగ లాంటిదని ,రైతులకు రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం గొప్పనిర్ణయం తీసుకుందని అన్నారు. మొదటి విడతలో ఒక లక్ష రూపాయలు రుణమాఫీ రైతు ఖాతాలో జమ అవుతుందని అన్నారు. మీ రుణం జీరో అవుతుందనీ అన్నారు. రైతులు రుణమాఫీ కాలేదని అధైర్య పడవద్దు అని రెండో విడత, మూడో విడతలో రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అండగా ఉండి సలహాలు అందించి రుణమాఫీ పథకంలో అర్హత కలిగిన ప్రతి రైతు లబ్ది పొందేలా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న ందున వ్యవసాయం చేసే రైతులు రుణాల కోసం రెన్యు వల్ చేసుకోవాలన్నారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి జిల్లా వ్యవసాయ , మండల వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ సందర్భంగా రైతులతో ఎంత పొలం ఉంది, బ్యాంక్ లో ఎంత అప్పు ఉందని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, వ్యవసాయ అధికారి గోపాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి,జూలై 18 (జనంసాక్షి,)

ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్ లలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలు, చాలీచలని జీవితాలతో కుటుంబాన్ని నడిపిస్తున్నామని ఎమ్మెల్యేకు వివరించారు. ఆశా వర్కర్ల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు. ఖచ్చితంగా ఆశావర్కర్ల తరఫున నిలబడి, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అర్హులైన ఆశవర్కర్లకు లబ్ది చేకూరేలా మొదటి ప్రాధాన్యతగా కృషి చేస్తానని, అసెంబ్లీ సమావేశాలలో ఆశావర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని, అన్ని విధాలుగా సాధ్యమైనంత వరకు,ఆశా వర్కర్లకు అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మేకల రాము యాదవ్, అమీముద్దీన్, ఉపేందర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, సురేష్, నరేందర్ తదితరులున్నారు.

పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

చేవెళ్ల,జూలై 18 (జనంసాక్షి)

చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డివో సాయిరాంకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్ కుమార్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో 8214 కోట్లు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని, రంగారెడ్డి జిల్లాలో దాదాపు 730 కోట్లు బకాయి ఉన్నాయని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ మధ్యన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జేఎన్టీయూలో మాట్లాడుతూ... స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల చేస్తామని చెప్పిన మాటలు చెప్పడం కాదని, తక్షణం విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని అన్నారు. పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కళాశాల యాజమాన్యాలు వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని లేని పక్షంలో అసెంబ్లీ ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల నాయకులు సమీర్, చందు, నిఖిల్, ఆదిత్య, సందీప్, మనీ, నవీన్, చరణ్ మరియు వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

14వ వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

కార్పొరేటర్ ఆసియా కాజా

రాజేంద్రనగర్, జూలై 18(జనంసాక్షి)

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నామని 14వ వార్డు కార్పొరేటర్ ఆసియా కాజా పేర్కొన్నారు. గురువారం వార్డు పరిధిలో రూ.30 లక్షల వ్యయంతో నూతన కమ్యూనిటీ హాల్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా కమ్యూనిటీ హాల్ సమస్యకు పరిష్కారం చూపించేందుకు కౌన్సిల్ సమావేశంలో నిధులు మంజూరు చేయించామన్నారు. కాలనీ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నామ న్నారు. వార్డు పరిధిలో ఎలాంటి సమస్యలైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అబ్దుల్ రజాక్, సయ్యద్ కాజా ఇస్మాయిల్, జమీల్, మహమ్మద్ పరాన్ ,కాలనీవాసులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో చనిపోయిన విహాన్ కుటుంబాన్ని ఆదుకోవాలి

మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

జవహర్ నగర్ జులై 18:(జనంసాక్షి)

జవహర్ నగర్‌లో కుక్కల దాడిలో చనిపోయిన విహాన్ కుటుంబాన్ని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పరామర్శించారు ఈ సందర్భంగా జవహర్ నగర్ లోని పలు ప్రాంతాలను పర్సిలించి, స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. బుధవారం రోజున కుక్కల దాడిలో చనిపోయిన విహాన్ రెండు సంవత్సరాల అబ్బాయి ని పదగెను కుక్కలు పీక్కుతినడం చాల బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి ఇక్కడ ఐదు సంవత్సరాలు ఎంపీగా ఉన్నారు జవహర్ నగర్‌లో పేద ప్రజలు ఎలా ఉంటారో కూడా తెలుసు కానీ ముఖ్యమంత్రి ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని ఒక స్పష్టమైన హామీ ఇవ్వలేదని అన్నారు చనిపోయిన విహాన్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెదురూమ్ ఇల్లు ఇవ్వాలని కోరారు జవహర్ నగర్ లోని అన్ని డివిజన్లలో సిసి కెమెరాలు విధి లైట్స్ ఏర్పాటు చేయాలనీ అన్నారు.

థీమ్ పార్కులను అభివృద్ధి చేయాలి

సివిల్ వర్క్స్ టెండర్ల ప్రక్రియ వేగవంతం చేయాలి
జూబ్లీహిల్స్ సర్కిల్‌లో పర్యటించిన కమీషనర్

హైదరాబాద్ సిటీ, జూలై 18(జనంసాక్షి):

జూబ్లీహిల్స్ సర్కిల్ పరిధిలో చేపట్టిన వివిధ సివిల్ వర్క్స్ టెండర్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు అదే శించారు.గురువారం జూబ్లీహిల్స్ సర్కిల్ లో కమిషనర్ పర్యటించి లోటస్ పాండ్, పాత్ వే, మంగోలియా బేకరీ వద్ద గల పార్క్, తదితరాలను పరిశీలించి ఆయా అధికారులకు పలు సూచనలు చేశారు.లోటస్ పాండ్ లోని సేవరేజ్ కనెక్షన్లను తొలగించాలని, నాలాలలో స్ట్రామ్ వాటర్, ఫ్లోటింగ్ మెటీరియల్ రాకుండా మెష్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. డ్యామేజ్ అయిన పాత్ వే లకు వెంటనే రిపేర్లు చేయాలని సూచించారు.మంగోలియా బేకరీ వద్ద నుండి రోడ్ నెంబర్ 44-45 వరకు రోడ్డు, సేవరేజి పనులు చేపట్టడానికి సంబంధించిన సివిల్ వర్క్ టెండర్ల ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. మంగోలియా బేకరీ వద్ద గల పార్కులో సేవరేజి నీరు నిలుస్తున్నాయని, శాశ్వతంగా పరిష్కారించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అంతేకాకుండా అట్టి స్థలంలో క్రీడ మైదానం ఏర్పాటుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయో లేదో పరుశీలించాలన్నారు. హై టెన్షన్ వైర్ల దిగువన గల అన్ని పార్కులను థీమ్ పార్కులుగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టాలని యుబిడీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్, అనురాగ్ జయంతి ఈ ఈ విజయ కుమార్ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి,వాటర్ వర్క్స్, స్పోర్ట్స్, శానిటేషన్, ఇంజనీరింగ్, మెడికల్ విభాగ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణపై దృష్టి పెట్టండి

కమిషనర్ ఆమ్రపాలి కాట

హైదరాబాద్ సిటీ, జులై 18(జనంసాక్షి):

నగరంలో దోమల ఉత్పత్తి అయ్యే హాట్ స్పాట్ లను గుర్తించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ జోనల్ కమిషనర్,లు అడిషనల్ కమిషనర్ యుసిడీ, హెల్త్, చీఫ్ ఎంటమాలజి, కాల్ సెంటర్ ఓఎస్డి లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.డెంగ్యూ వ్యాధి నివారణలో భాగంగా పాఠశాల, కాలేజీలలో చేపట్టే అవగాహన కార్యక్రమాలను వెంటనే పూర్తి చేసి, హాట్ స్పాట్‌లపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా బస్తీలు, భవన నిర్మాణ స్థలాల వద్ద పని చేసే కార్మికులు, వసతి గృహాల్లో, ఓపెన్ స్థలాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛ ఆటో డ్రైవర్ నిర్దేశించిన ప్రకారంగా చెత్త సేకరణ, డైలీ హాజరు అయిన వారికి సర్కిల్, జోన్ వారీగా గుర్తించి అవార్డు ప్రధానం చేయాలని శానిటేషన్ అడిషనల్ కమిషనర్ ను ఆదేశించారు. అదేవిధంగా స్వచ్ఛ ఆటో హాజరు పరిస్తితి సరిగా లేని పక్షంలో వారి పై చర్యలు తీసుకోవాలని, ఈఎంఐ పూర్తి చేసిన స్వచ్ఛ ఆటో యజమాని సక్రమంగా హాజరు కాకుండా, నిర్దేశించిన ప్రకారంగా చెత్త సేకరణ చేయని పక్షంలో కూడా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈఎంఐ పూర్తి కానీ స్వచ్ఛ ఆటో చెత్త సేకరణలో గాని, సక్రమంగా హాజరు కాని పక్షంలో ఆసక్తి ఉన్న నిరుద్యోగి కేటాయింపు చేయాలని సూచించారు. యుద్ధప్రాతిపదికన జివిపిల తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. స్వచ్ఛ ఆటోలో చెత్త వేయని కుటుంబాలని గుర్తించి స్వచ్ఛ ఆటోలలో వేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. షాపింగ్ మాల్, సినిమా థియేటర్లలో టాయిలెట్‌లు పరిశుభ్రంగా ఉండే విదంగా, ఫైర్ సేఫ్టీ కూడా పరిశీలన చేసి సర్కిల్ వారీగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

నేరుగా రైతు ఖాతాలో నిధులు జమ

- వికారాబాద్ జిల్లాలో తొలి విడత 2.56.26 కోట్ల రైతు రుణమాఫీ
- 46.633 మంది రైతులకు లబ్ది
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా బ్యూరో జులై 18 (జనం సాక్షి):

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గైడ్ లైన్స్ ప్రకారం చేపట్టిన రైతు రుణ మాఫీ ద్వార జమ అయ్యే ఋణం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండ నేరుగా రైతులకు చేరేలా బ్యాంకర్లు, మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము కాల్లెక్టేట్ కాన్ఫరెన్సు హాలు నందు బ్యాంకర్ల తో ఏర్పాటు చేసిన సమావేశం లో పరిగి శాసన సభ్యులు రాం మోహన్ రెడ్డి , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతగా వేల కోట్ల రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తునట్లు అన్నారు. జిల్లా లో 46,633 మంది రైతులకు గాను 256.26 కోట్ల రూపాయలు రైతులకు రుణ మాఫీ లభించనుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్ట కుండ వారి కాతాలో జమ అయిన రుణమాఫీ రూపాయలను నేరుగా రైతులకే అందేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి రైతు వేదికలో రైతుల యొక్క లిస్టు డిస్ప్లే చేయాలన్నారు. రైతులకు సంబంధించిన 1 బి, అదార్ కార్డు, భూమికి సంబంధించిన్ పాస్ పుస్తకం తదితర డాకుమెంట్స్ తీసుకొని రెనివల్ కోసం బ్యాంకు కు రావాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రామా పంచాయతిలో కూడా రైతులకు సంబంధించి వివరాలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయాలనీ వ్యవసాయ అధికారికి ఆదేశించారు. 30 రోజుల పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండి రైతు రుణమాఫీ రైతులకు చేరేలా చూడాలన్నారు. లిస్టు లో రైతుల పేర్లు లేని యెడల జిల్లా కల్లెక్టేట్ కార్యాలయం నందు రుణమాఫీ సహాయ కేంద్రము టోల్ ఫ్రీ నెంబర్ లకు 9989291049, 9000470989 సంప్రదించాలని తెలిపారు.ఈ సమావేశంలో ఎల్‌డి .ఏం యాదగిరి, ఎస్‌బిఐ రిజినల్ మేనేజర్ పల్లం రాజు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణా గ్రామీణ బ్యాంకు, కోపరేటివ్ బ్యాంకు, ఇతర బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

అపరిశుభ్రతకు తావుండకూడదు

శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి

శేరిలింగంపల్లి, జూలై 18 (జనంసాక్షి) :

శేరిలింగంపల్లి జోనల్ కమిషనరేట్ పరిధిలో అపరి శుభ్రతకు తావుండకూడదని, వర్షాకాలం మూసే వరకు శానిటేషన్ విభాగం అధికా రులు, ఎంటమాలజీ విభాగం అధికారులు పూర్తి అప్రమత్త తతో వ్యవహరించాల్సిన అవ సరం ఉందని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి చెరువులను మరియు రోడ్లు, శానిటేషన్ పనితీరును పరిశీలించారు. అకాల వర్షాల వల్ల, మురుగునీరు చెరువులలో చేరడం వల్ల చెరువులు బాగా కలిసిన అవుతుంటాయని..వాటిని శు భ్రంచేసే విషయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది మరింత శ్రద్ధగా పని చేయాలని సీనియర్ ఎంటమాలజీ అధికారి సంధ్యకి శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ సూచించారు. చెరువులలో పేరుకుపోయిన వ్యర్థాలను, రోడ్లపై దీర్ఘకాలికంగా ఉండే అపరిశుభ్ర వ్యర్థాలను వెనువెంటనే తొలగించాలని అందులో ఎటువంటి నిర్లక్ష్యం వద్దని స్పష్టం చేసారు. కొత్తగూడ కూడళ్లు, మస్జీద్ బండ, కొండాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి ప్రాంతాలలో జడ్సీ ఉపేందర్‌రెడ్డి పర్యటించి పారిశుద్ధ్య పనులతోపాటు రహదారులనూ క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్ర మంలో జోనల్ కమిషనర్ వెంట శేరిలింగంపల్లి ఉప కమిషనర్ రజనీకాంత్, వైద్యాధికారి నగేష్, యుబిడి మేనేజర్ విక్రమ్ పాల్గొన్నారు.

భరోసా కాదు..ప్రజలకు బాకీ పడ్డ ప్రభుత్వం

- ప్రభుత్వ ప్రచారానికి గోబెల్స్ మూర్ఛపోతారు
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, జూలై18(జనంసాక్షి):

అబద్ధాలతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్.. అవే అబద్ధాలతో పాలన సాగిస్తోందన్నారు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి. ఈ మేరకు ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. రూ.6 వేల కోట్లతో రుణమాఫీ పూర్తయిందా ? అని ప్రశ్నించారు. ఈ రోజు లక్ష రుణం మాఫీ చేశామని చెబుతూ .. రూ.2 లక్షలు మాఫీ చేసినట్లు ప్రకటనలా అంటూ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రచారం చూస్తే గోబెల్స్ కూడా మూర్ఛపోతారని సెటైర్లు వేశారు. యాసంగి రైతుబంధులోనే రూ.2 వేల కోట్లు ఎగ్గొట్టారన్నారు. రైతుభరోసా ప్రకారం చూస్తే రూ.6 వేల కోట్లు ఎగ్గొట్టారన్నారు. వానాకాలం రైతుభరోసా ఊసే లేదన్నారు.. కోటి 30 లక్షల ఎకరాలకే ఇస్తారనుకున్న రైతులకు ఎకరాకు రూ.7500 చొప్పున రూ.10 వేల కోట్లు ఎగ్గొట్టారన్నారు. రుణమాఫీ అంటూ ఇప్పుడు రూ.6 వేల కోట్లు ఇచ్చారని.. రూ.10 వేల కోట్ల రైతుభరోసా ఎగ్గొట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కోటి 73 లక్షల మంది మహిళలకు ఏడు నెలలుగా నెలకు రూ.2500 చొప్పున బాకీ పడిందన్నారు. దీని అమలుకు ఏడాదికి రూ.41,700 కోట్లు కావాలన్నారు. 40 లక్షల మంది ఫించను దారులు, దివ్యాంగుల ఏడు నెలలుగా నెలకు రూ.2 వేల చొప్పున బాకీ పడిందన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగులకు ఏడు నెలలుగా నెలకు రూ.4 వేల చొప్పున బాకీపడిందన్నారు. రాష్ట్రంలో భూమిలేని కౌలు రైతులు 6.5 లక్షల మంది ఉన్నారని.. వారికి రూ.15 వేల చొప్పున రూ.975 కోట్లు ప్రభుత్వం బాకీపడిందన్నారు.రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇస్తామని చెప్పిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో 52 లక్షల మందికి పైగా ఉపాధిహామీ కూలీలు ఉన్నారని.. ఈ లెక్కన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6240 కోట్లు బాకీపడిందన్నారు. కోటి 30 లక్షల టన్నులకు వరిధాన్యానికి క్వింటాలుకు రూ.500 చొప్పున రూ.6500 కోట్లు బోనస్ ఎగ్గొట్టారన్నారు. సేకరించిన ధాన్యానికి కూడా రూ.500 బోనస్ ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో ఏటా ఆరులక్షల మంది విద్యార్థులు పది, ఇంటర్, డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ, ఎంఫిల్ పూర్తి చేసుకుంటున్నారన్నారు. వారికి కాంగ్రెస్ ప్రభుత్వం పది వేల నుండి రూ.లక్ష వరకు బాకీపడిందన్నారు. రూ.2 లక్షల రుణమాఫీపై రైతాంగాన్ని మభ్యపెట్టడం అన్యాయం అన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, జూలై 18 (జనంసాక్షి)

రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్య ధ్యేయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. రైతులకు రూ. 2లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం రైతు వేదికలో సీఎం సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఆర్డీఓ సాయిరాం, ఏడీ రమాదేవి, ఎంపీడీఓ హిమబిందు, వ్యవసాయాధికారి తులసి, నాయకులు జనార్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి, వసంతం, వీరేందర్ రెడ్డి, దావల్గారి గోపాల్ రెడ్డి, పెంటయ్యగౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్గారి మల్లా రెడ్డి, మాణిక్యం మండలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

డీకే అరుణను విమర్శించే స్థాయి జిఎంఆర్‌కు లేదు

- జిఎంఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి
- బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణను విమర్శించే స్థాయి, నైతిక హక్కు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డికి లేదని జిల్లా బిజెపి అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిఎంఆర్ అవగాహన రాహిత్యంతో మా ఎంపీ పై నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఇక భవిష్యత్తులో అలా మాట్లాడితే బిజెపి కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. జిఎంఆర్ ప్రతిపక్షాలపై మాట్లాడే ముందు నోరు అదుపులో ఉంచుకోవాలని ఆయన హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 6 వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా పథకం నిధులు ఎప్పుడు ఇస్తారో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వానాకాలం సీజన్ మొదలై రెండు నెలలు గడుస్తున్న ఇంకా రైతులకు రైతు బంధు డబ్బులు రైతుల ఖాతాల్లో వేయలేదని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీ అందిస్తుందని, ఫసల్ బీమా యోజన ద్వారా పంటల బీమా సౌకర్యాన్ని కల్పిస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్ నగర్‌లో ఓటమిపాలైన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి నైతికంగా నాదే విజయం అనడం విడ్డూరంగా ఉందన్నారు. పార్లమెంటు పరిధిలో ఒక్క ఎమ్మెల్యే కూడా లేని బిజెపి 7 మంది ఎమ్మెల్యేలు బిజెపి వ్యతిరేకులు ఉన్నప్పటికీ అందులో ముఖ్యమంత్రి నియోజకవర్గం ఉండి కూడా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోలేని దద్దమ్మలు మీరని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి తప్ప వాటిని అమలు చేయడానికి చేతకాక మీ చేతగానితనాన్ని మరొకరి మీద చూపించడం వల్ల కాంగ్రెస్‌కే నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. నిన్నగాక మొన్న జడ్చర్ల నియోజకవర్గం లో నూతన రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసేందుకు వచ్చిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేంద్రం సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని చెప్పడం మీ చెవులకు వినిపించలేదా అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్. పాండు రంగారెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ కుమార్, కే. కిరణ్ కుమార్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అచ్చుగట్ల అంజయ్య, జిల్లా కార్యాలయ ప్రముఖ జాజం సుబ్రహ్మణ్యం, పాలమూరు పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ కే. సతీష్ కుమార్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్/నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జూలై 18(జనంసాక్షి): ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యా బోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపు తీసుకువచ్చిందని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం చిన్నంబావి మండలం వెలటూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో 14.75 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అమ్మ ఆదర్శ పాఠశాల భవనాన్ని మంత్రి జూపల్లి ప్రారంభించారు. విద్యార్థులతోనూ మాట్లాడారు. విద్యా బోధన ఎలా ఉంది.. మధ్యాహ్న భోజనం బాగుంటుందా.. అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చక్కగా పాఠాలు విని మంచి మార్కులు సాధించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న

సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వం వసతుల కల్పన కోసం తాగునీరు, విద్యుత్, బాలికల టాయిలెట్స్ సుందరీకరణ పనులు చేపట్టిందని తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో సీఎస్ఆర్ ఫండ్స్ తో అనేక పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశానని మంత్రి చెప్పారు. వెలటూర్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్‌లో వసతుల కల్పనకు 25 లక్షలు కేటాయిస్తు న్నట్లు మంత్రి ప్రకటించారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,వారి పర్యవేక్షణ పెంచటం ద్వారా బడిలో చేరే పిల్లల సంఖ్య కూడా పెరుగుతుందని అన్నారు. ప్రైవేటు బడి మోజును తగ్గించి నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలల వైపు పిల్లలను చేర్పించేందుకు స్వయం సహాయక సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పేట-కొడంగల్ ఎత్తిపోతల పనులు వేగవంతం చేయాలి

సిఎం రేవంత్ రెడ్డి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి): నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేయాలనీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎత్తి పోతల పురోగతిపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గురువారం అధికారుల సమావేశంలో సమీక్షించారు. ఈ పనులలో వేగం పెంచాలని, ప్రాజెక్టు పురోగతిపై ఇకనుంచి ప్రతి నాలుగు వారాలకు ఒకసారి సమీక్షిస్తానని చెప్పారు. దీనితో పాటు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పనులను

వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొడంగల్ లో ఫిష్ మార్కెట్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మద్దూరు రెసిడెన్షియల్ క్యాంపస్ నిర్మాణంపై వివరాలను తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు.

ముదిరాజుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ ఆర్సీ జూలై 18(జనంసాక్షి): ముదిరాజులు ఇచ్చిన వినతి పత్రంలోని ప్రధాన సమస్య అయిన బీసీ డి గ్రూప్ నుండి ఏ గ్రూపు మార్పు సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి న్యాయమైన డిమాండ్ పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ముదిరాజు సంఘానికి సంబంధించిన నాయకులు ఎన్నికల ముందు తమకు ఇచ్చిన హామీ అయిన గ్రూపు మార్పు సమస్యను పరిష్కరించాలని అందుకు సహకరించాలని వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యను పరిష్కరించేందుకు జిల్లాలోని ఎమ్మెల్యేలు

అందరం కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతు రుణమాఫీని వంద శాతం పూర్తి చేయాలి

అధికారులకు కలెక్టర్ సిక్తా అదేశం

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి): తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణ మాఫీ ద్వారా జమ అయ్యే ఋణం గైడ్ లైన్స్ ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నేరుగా రైతులకు చేరేలా బ్యాంకర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి బ్యాంకర్ల తో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, ట్రైనీ కలెక్టర్ గరిమానరు లతో కలిసి రైతు రుణమాఫీ మార్గదర్శకాల అమలుపై కలెక్టర్ సిక్తా పట్నాయక్ దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతగా వేల కోట్ల రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తునట్లు ఆమె తెలిపారు. మొదటి విడతలో నారాయణపేట జిల్లాలోని 84, 684 మంది రైతులకు గాను రూ. 165.45 కోట్ల రూపాయలు రైతులకు రుణ మాఫీ లబ్ధి చేకూరుతుందని కలెక్టర్

పేర్కొన్నారు ప్రభుత్వం అందజేస్తున్న రుణమాఫీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండ వారి రుణఖాతాలో జమ అయిన డబ్బులను నేరుగా రైతులకే అందేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి రైతు వేదికలో రైతుల జాబితాను ప్రదర్శించాలన్నారు. రైతులకు సంబంధించిన 1 బి, అదార్ కార్డు ,భూమికి సంబంధించిన్ పాస్ పుస్తకం తదితర డాకుమెంట్స్ తీసుకొని రెనివల్ కోసం బ్యాంకు కు రావాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతి లో కూడా రైతులకు సంబంధించి వివరాలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. 30 రోజుల పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండి రైతు రుణమాఫీ రైతులకు చేరేలా చూడాలన్నారు. లిస్టు లో రైతుల పేర్లు లేని యెడల జిల్లా వ్యవసాయ అధికారిని సంప్రదించాలని తెలిపారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఆగస్టు నెలాఖరి వరకు రెండు లక్షల రుణమాఫీ వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో పలువురు బ్యాంకు మేనేజర్లు ప్రస్తావించిన సమస్యలకు కలెక్టర్ పరిష్కార మార్గాలను సూచించారు. ఈ సమావేశంలో ఎల్ డిఎం విజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎస్‌బిఐ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , తెలంగాణా గ్రామీణ బ్యాంకు, కోపరేటివ్ బ్యాంకు, ఇతర బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరాలి

బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

సంగారెడ్డి, జులై 18 (జనం సాక్షి) రానున్న స్థానిక ఎన్నికలలో కాషాయ జెండా ఎగరవేయాలని లక్ష్యంతో కార్యకర్తలు, నాయకులు ప్రతి ఒక్కరు పనిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అధ్యక్షతన సంగారెడ్డి జిల్లా పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో పార్టీని బలోపేతం చేయడం కోసం సంస్థాగత విషయాలపై చర్చించారు. గోదావరి అంజి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సంబంధించి మండల పట్టణ కమిటీలను పూర్తిచేసుకుని పార్టీ పటిష్టతకు కృషి చేయాలని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలలోకి పార్టీని తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడం కోసం కృషి చేయాలన్నారు. మండల పట్టణ ఇన్చార్జిలను నియమించాలని నిర్ణయం తీసుకొన్నారు. జిల్లా పదాధికారుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, పోచారం రాములు, ప్రతాపరెడ్డి ప్రభాకర్ గౌడ్ పత్తి రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు అనంతరావుకులకర్ణి, మాణిక్ రావు, రాజశేఖర్ రెడ్డి జిల్లా కోశాధికారి చంద్రశేఖర్ గుప్తా జిల్లా కార్యదర్శిలు మందుల నాగరాజ్, అరుణ కలాస్, రజని, ఎల్లన్న, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజు గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట నిలుపుకున్న ప్రభుత్వం

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాగనూర్ జూలై 18 (జనం సాక్షి): ఎన్నికల్లో ఇచ్చిన రైతు రుణమాఫీని అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకున్నదని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు రుణమాఫి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ ప్రకారం ప్రతి హామీ అమలు చేసి తీరుతుందని అన్నారు. 2 లక్షల రుణమాఫి ఎలాంటి షరతులు లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేశారనీ అన్నారు. నేడు లక్ష రుణం మాఫీ అయిందని మిగతా రెండు విడతల్లో రైతులందరికీ 2లక్షల రుణమాఫి ఆగస్ట్ 15 నాటికి పూర్తి అవుతాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌ను ఆదరించి అధికారంలోకి తెచ్చిన ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ నగేష్, పిఎసిఎస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మక్తల్ నాయకులు గోపాల్ రెడ్డి, దేవరి మల్లప్ప మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ నాయకులు శివరాం రెడ్డి, వాకిటి శ్రీనివాస్, కృష్ణయ్య, వేణుగోపాల్, గడ్డం నరేష్, యూత్ అధ్యక్షులు దండు ఆనంద్, ఏవో సుదర్శన్ గౌడ్, ఏఈఓలు హరీష్ కుమార్, ఇలియా, ప్రవీణ్ కుమార్ ,అపర్ణ ,ధనుష, శివ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

ఆశాల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే విజయుడుకి వినతి

మానవపాడు, జూలై 18 (జనం సాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం.. ఉండవెల్లి మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తాలోని..ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, ఆశా కార్యకర్తలు తమ సమస్యలను పరిష్కరించాలని గురువారం ఎమ్మెల్యే విజయుడుకి కలిసి వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ఎవరైనా ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తమను సంప్రదించవచ్చునని సమస్యలు పరిష్కరించే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం

- **రెండు రోజుల్లో గుడిపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీటి విడుదల**
- **ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

వనపర్తి బ్యూరో జులై 18(జనంసాక్షి) వనపర్తి నియోజకవర్గం లోని ప్రతి ఎకరా సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, మరో రెండు రోజుల్లో గుడిపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీటి విడుదల చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన గుడిపల్లి రిజర్వాయర్ ను సందర్శించి పరిశీలించారు. ఇప్పటికే ఆల్మట్టి, నారాయణపూర్ గేట్లు ఎత్తడంతో జూరాల ప్రాజెక్టుకు నీటి తాకిడి భారీగా పెరిగిందని నేడో రేపో జూరాల గేట్లు ఎత్తిన అనంతరం గుడిపల్లి నుంచి సాగునీరు విడుదల అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాగునీటిపరంగా అన్నదాతలు ఎవరు అధైర్య పడొద్దని అవసరమైతే సొంత నిధులతో కెనాలకు మరమ్మత్తు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుడిపల్లి రిజర్వాయర్ వద్ద ఉన్న సమస్యలకు సంబంధించి ప్రతిపాదనలు తయారుచేసి ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్వతాలు మాజీ ఎంపీపీ సత్యశీలా రెడ్డి నాయకులు జయపాల్ రెడ్డి, అచ్యుత రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు

జిల్లా కలెక్టర్ బియం. సంతోష్

గద్వాల నడిగడ్డ, జూలై 18 (జనం సాక్షి) కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ, సహకార శాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్ లతో కలిసి రైతు రుణమాఫీ పథకం కార్యక్రమంపై తీసుకోవలసిన చర్యలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించెందేంకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆయన తెలిపారు. జిల్లాలో 27 వేల 398 మంది రైతులు, 23 వేల 548 రైతు

కుటుంబాలకు రూ. 144 కోట్ల రుణమాఫీ వర్తిస్తుందని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు 12 డిసెంబర్, 2018 లేదా ఆ తరువాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు 09-డిసెంబర్, 2023 నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రేషన్ కార్డు లేని వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. మొదటి విడతగా ఒక లక్ష వరకు, రెండవ విడతలో మరో లక్ష వరకు దశల వారీగా రుణమాఫీ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధిదారుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని బ్యాంకులు, సహకార శాఖ ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, డిసిఓ ప్రసాద్ రావు, ఎల్డిఎం అయ్యపు రెడ్డి, బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాన్ని నిర్ణయించుకోండి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాన్ని నిర్ణయించుకొని ముందుకు సాగాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల లోని ప్రొఫెసర్ జయశంకర్ సమావేశ మందిరంలో జరిగిన అప్రెంటీస్ మేళా (2024) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపికైన పలు ఉద్యోగస్తులకు ఆయన ఎంపిక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో విద్య, వైద్యం రెండు కూడా మరుగున పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్యం పైన ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన చెప్పారు. మీ ప్రతిభకు సరితూగే ఉద్యోగాలు ప్రైవేటు రంగంలో కూడా ఎన్నో అవకాశాలు ఉన్నాయని , వాటిని అందిపుచ్చుకుని వాటిలో మంచి విజయాలు సాధించాలని ఆయన తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ కోర్సులకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని, ముఖ్యంగా బాలికలు తమ కాళ్ళ మీద తాము నిలబడేలా ఏదో ఒక స్కిల్‌లో ప్రావీణ్యం సంపాదించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. సమస్యలు ఏవి ఉన్న వాటిని పరిష్కరించడానికి నేను సిద్ధంగా ఉన్నానని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కళాశాల సిబ్బందికి ఆయన సూచించారు. ఈ

కార్యక్రమంలో మహబూబ్ నగర్ డిఐఇఓ శ్రీధర్ సుమన్, వనపర్తి డిఐఇఓ రాధారాణి , నారాయణ పేట డిఐఇఓ సుదర్శన్, గద్వాల్ నోడల్ ఆఫీసర్ రమేష్, ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్, ఒకేషనల్ జూనియర్ కాలేజి లెక్చరర్ నందూరి శ్రీనివాస్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతాచారి, లెక్చరర్ నర్సింహ్మారెడ్డి వివిధ కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

ఈ నెల 20న ఇందిరా పార్క్ వద్ద ధర్నా

బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్

సంగారెడ్డి ప్రతినిధి, జులై 18(జనం సాక్షి) రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ డిమాండ్ చేశారు. గురువారంజిల్లా కేంద్రమైన సంగారెడ్డి బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథి బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు భర్తీ చేయాలని కోరారు. నిరుద్యోగ సమస్యలపైఈనెల 20న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరుద్యోగ ధర్నాలో నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీజేవైఎం యువ మోర్చా జిల్లా ప్రబారి రాజశేఖర్, పార్లమెంట్ కో-కన్వీనర్ ఆదిత్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు ప్రసాద్,సందీప్ గౌడ్, సాయితేజ,ఉపాధ్యక్షులు ప్రశాంత్, అరవింద్, అసెంబ్లీ కన్వీనర్లు మణికంఠ, కార్తీక, ప్రశాంత్ రెడ్డి, యువమోర్చా నాయకులు నరేన్ దేశ్పాండే, శివశంకర్ రెడ్డి, మోహన్ యాదవ్, లవన్ కుమార్, శివ యాదవ్, మండలాధ్యక్షులు గిరిధర్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు జులై 18 (జనంసాక్షి) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు,తుమ్మల నాగేశ్వరరావుని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు

తెలియజేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్య ప్రతిధ్వనులు ప్రతిబింబించే రోజు

భారతదేశ జెండా స్వీకరణ దినోత్సవం

అది 1947 జూలై 22 భారత రాజ్యాంగ సభ త్రివర్ణ పతాకాన్ని భారతదేశ జాతీయ జెండాగా ఆమోదించబడిన రోజు. 1947 ఆగష్టు 15 బ్రిటీష్ పాలన నుండి భారతదేశం స్వాతంత్ర్యం పొందటానికి కొంతకాలం ముందు ఇది జరిగింది. భారతదేశ జాతీయ జెండా మూడు సమాంతర వర్ణాలను కలిగి ఉంటుంది. పైభాగంలో కుంకుమ పువ్వు రంగు, మధ్యలో తెలుపు, దిగువన ఆకుపచ్చ రంగు. తెల్లటి గీత మధ్యలో 24 లైన్ల తో నేవీ బ్లూ రంగులో అశోక చక్రం ఉంటుంది. కుంకుమ పువ్వు ధైర్యం మరియు త్యాగాన్ని సూచిస్తే, తెలుపు శాంతి మరియు సత్యాన్ని సూచిస్తుంది. ఆకుపచ్చ విశ్వాసం మరియు శౌర్యాన్ని సూచిస్తుంది. అశోక చక్రం చట్టం మరియు ధర్మాన్ని సూచిస్తుంది. ఈ రోజున జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యతను పురస్కరించుకుని దేశం లో వివిధ విద్యా మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. జాతీయ జెండా స్వీకరణ దినోత్సవం భారతదేశ స్వాతంత్ర్య పోరాటం విలువలను గుర్తు చేస్తుంది. ఇది పౌరులలో దేశభక్తి మరియు జాతీయ భావాన్ని కలిగిస్తుంది.

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ జాతీయ జెండా తయారీకి మార్గదర్శకాలను నిర్దేశించింది. జెండా యొక్క వెడల్పు మరియు పొడవు నిష్పత్తి 2:3. సాంప్రదాయకంగా జెండాను ఖాదీతో తయారు చేస్తారు, ఇది భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీచే ప్రాచుర్యం పొందిన చేతితో వడికే రాట్నం తో తయారుచేయబడింది.

అసలు ఏ దేశానికైనా జెండా ఎందుకుండాలి?

జాతీయ జెండా అనేది ఒక దేశం యొక్క గుర్తింపు, విలువలు, చరిత్రకు చిహ్నంగా భావిస్తారు. ఇది ప్రజలందరినీ ఏకం చేయటమే కాక దేశభక్తిని ప్రేరేపిస్తుంది. అంతేకాకుండా దేశీయంగా, అంతర్జాతీయంగా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తుంది.

జాతీయ జెండా ఆ దేశం యొక్క గుర్తింపును సూచిస్తుంది మరియు ఇతర దేశాల నుండి దానిని వేరు చేస్తుంది. ఇది దేశం యొక్క చరిత్ర, సంస్కృతి మరియు విలువలను ప్రతిబింబిస్తుంది. ఇది ప్రజల యూనిటీకి ఒక చిహ్నంగా పనిచేస్తుంది. అంతేకాకుండా జాతీయ సమైక్యతను ప్రోత్సహిస్తుంది. ముఖ్యంగా ఏదైనా వేడుకలు, ప్రపంచ క్రీడా సమయాల్లో జెండా అనేది దేశంకు సింబాలిక్ గా ఉంటుంది. ఇది దేశం కోసం నిలబడే పౌరులను ప్రేరేపిస్తుంది. జాతీయ జెండా సాధారణంగా స్వాతంత్ర్య పోరాటంతో ముడిపడి ఉంటుంది, ఇది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను మరియు స్వయం పరిపాలన వైపు ప్రయాణాన్ని సూచిస్తుంది. జాతీయ జెండాను ప్రదర్శించడం పౌరులలో దేశభక్తి మరియు గర్వాన్ని రేకెత్తిస్తుంది. జెండా అనేది జాతీయ సెలవులు, అధికారిక వేడుకలు మరియు బహిరంగ కార్యక్రమాలలో దేశాన్ని గౌరవించటానికి ప్రదర్శించబడుతుంది. ఇది దేశంతో పౌరుల అనుబంధాన్ని బలోపేతం చేస్తుంది. మరీ ముఖ్యంగా చెప్పాలంటే ఒక జాతీయ జెండా ప్రపంచ వేదికపై ఆ దేశానికి ఒక చిహ్నంగా ఉంటుంది. ఇది దేశం యొక్క ఉనికిని దాని సార్వభౌమాధికారాన్ని అంతర్జాతీయ సమాజంలో ఆ దేశాన్ని రెప్రెసెంట్ చేస్తుంది అందువలన ఏ దేశ ప్రజలైన జాతీయ జెండాను అత్యంత గౌరవంగా చూస్తారు.

మన దేశంలో రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం ప్రభుత్వం ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా వంటి ప్రోటోకాల్ ను ఏర్పాటుచేసి జెండా యొక్క మార్గదర్శకాలు నిర్దేశించటం జరిగింది. జెండాను ఎలా ప్రదర్శించాలి, ఎలా నిర్వహించాలి, దాని పవిత్రతను ఎలా కాపాడాలి అనేది ఈ కోడ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ కోడ్ ప్రకారం జెండా అనేది జాతీయ చిహ్నం కాబట్టి ఎవరైనా ఉదేశ్య పూర్వకంగా జెండాను అగౌరవపరచడం చేసినట్లయితే దానిని తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. మన దేశ త్రివర్ణ పతాకాన్ని ఎవరు

రూపొందించారు? ఎలా రూపొందించారు?

భారత జాతీయ జెండాను ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య నేతృత్వంలో మొదట రూపకల్పన చేయటం జరిగింది. ఇతను ప్రముఖ వ్యవసాయవేత్త, పండితుడు మరియు మహాత్మా గాంధీకి ముఖ్య అనుచరుడు. భారత జాతీయ జెండాను పింగళి వెంకయ్య తెలంగాణలోని ప్రస్తుత సూర్యాపేట జిల్లా నడిగూడెం అనే గ్రామం లో వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న రోజుల్లో రూపొందించారు. వెంకయ్య దేశం కోసం జండా రూపకల్పన నడిగూడెం నుండి జరిగినందుకు నా భర్త ఇమ్మడి సతీష్ కూడా నడిగూడెం వాసి అయినందుకు నేను ఎంతో గర్వపడుతున్నాను.

స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో జెండా యొక్క అనేక వెర్షన్లు ప్రతిపాదించబడ్డాయి. 1921లో వెంకయ్య గాంధీకి ఎరుపు మరియు ఆకుపచ్చ తో కూడిన రెండు రంగులు భారతదేశంలోని రెండు ప్రధాన వర్గాలకు ప్రాతినిధ్యం వహించే జెండాను బహుకరించారు. గాంధీ ఇతర వర్గాలకు తెల్లటి గీతను జోడించాలని మరియు పురోగతికి ప్రతీకగా చరఖాను జోడించాలని సూచించారు. 1947 ఆగస్టు 15 న భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి కొంతకాలం ముందు జెండా యొక్క చివరి వెర్షన్ 1947 జూలై 22 న భారత రాజ్యాంగ సభ ద్వారా ఆమోదించబడింది. చరఖా స్థానంలో సారనాథ్‌లోని అశోక సింహం నుండి ప్రేరణ పొందిన 24-స్పోక్ వీల్ అశోక చక్రంతో భర్తీ చేయబడింది. ఇది చట్టం మరియు ధర్మాన్ని సూచిస్తుంది.

చాలా సంవత్సరాలు జాతీయ జెండా ప్రభుత్వ భవనాల మీద మాత్రమే ఎగురవేయడానికి అనుమతించబడ్డాయి. కానీ 2002లో భారత అత్యున్నత న్యాయస్థానం ఉన్న ఆంక్షలను రద్దు చేస్తూ జాతీయ జెండాను గౌరవంగా ఎగురవేసే హక్కు ప్రతి పౌరుడికి ఉందని తీర్పునిచ్చింది. స్వాతంత్ర్యోద్యమ సమయంలో గాంధీచే ప్రాచుర్యం పొందిన ఖాదీ, చేతితో నూలు మరియు చేతితో నేసిన వస్త్రంతో జాతీయ జెండాను మాత్రమే తయారు చేయాలని భారత జెండా కోడ్ ఆదేశించింది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ జెండా నాణ్యతను నిర్ధారించడానికి జెండా తయారీకి కఠినమైన మార్గదర్శకాలను నిర్దేశించింది. భారత జాతీయ జెండా తొమ్మిది స్టాండర్డ్ సైజులలో వస్తుంది, చిన్నది (6 అంగుళాలు 4 అంగుళాలు) నుండి అతిపెద్దది (21 అడుగుల 14 అడుగులు). ప్రతి సైజు 2:3 వెడల్పు-పొడవు నిష్పత్తిని కలిగి ఉండాలి. ఈ పేర్కొన్న పరిమాణాల నుండి ఏదైనా తప్పుదొర్లినట్టైతే ఫ్లాగ్ కోడ్ ఉల్లంఘనగా పరిగణించబడుతుంది.

భారతదేశంలో అతిపెద్ద జాతీయ జెండా కర్ణాటకలోని బెలగావి లో ఎగురవేశారు, ఈ జెండా 120 అడుగుల పొడవు మరియు 80 అడుగుల వెడల్పుతో భారీ పరిమాణంలో ఉంటుంది. దీని జెండా స్తంభం ఎత్తు 110 మీటర్లు. రెండో అతిపెద్ద జెండా పంజాబ్‌లోని అట్టారీ-వాఘా సరిహద్దులో ఎగురవేయబడింది. ఇది 110 అడుగుల పొడవు మరియు 75 అడుగుల వెడల్పు ఉంటుంది. ఇక్కడ ఉన్న జెండా స్తంభం 105 మీటర్లు (సుమారు 344 అడుగులు) పొడవు ఉంది, ఇది భారతదేశం మరియు పాకిస్తాన్ రెండు ప్రదేశాల నుండి కనిపిస్తుంది.

జెండా స్వీకరణ దినోత్సవం భారతదేశానికి అపారమైన గౌరవం ప్రతిబింబించే రోజు. ఇది దేశం యొక్క పోరాటాలు, ఆకాంక్షలు మరియు విలువలకు చిహ్నంగా స్మరించుకునే రోజు. జాతీయ త్రివర్ణ పతాకం భారతదేశం యొక్క గుర్తింపు, ఐక్యత, స్ఫూర్తికి బలమైన చిహ్నం.

ఇట్లు
ఇమ్మడి సంధ్య సతీష్
కోదాడ

యువజన నైపుణ్య దినోత్సవం

ఉదయం నిద్ర లేచి, రాత్రి పడుకునే వరకు మనకు ఎన్నో అవసరాలు ఉంటాయి. మానవుడు సంఘజీవి. మనతో సమాజానికి సమాజంతో మనకు అవినాభావ సంబం ధం ఉంది. ఈ మానవ సంబంధాలు వసుధైక కుటుంబంగా ఉండడానికి సహకరిస్తు న్నాయి. ఏ ఇంటి ప్రత్యేకత ఆ ఇంటికి ఉండేది. పలానా వారు పలానా ఊరు అని చెప్పుకునే స్థాయికి కొందరి పేర్లతో, ఇంటి పేర్లు, ఊర్ల పేర్లు ,జిల్లా పేర్లు, నిలిచాయి. అది వారిలో ఉండడం ప్రత్యేకత. వారిలో ఉండే కళా పోషణ .సామర్థ్యం. ఆ కలనే నెడు నైపుణ్యం స్కిల్ అని పిలుస్తున్నాం. ఉదయం లేవగానే చేసే ప్రాణాయామం మొదలు రాత్రి పడుకునే వరకు ఏదో ఒక వ్యక్తిగత కార్యక్రమాలు నిర్వహించాలి. కుటుంబ పోషణ చేసుకుంటూ మన వల్ల సమాజానికి ఎంతో కొంత సేవ చేయడం అనేది "మానవసేవయే మాధవసేవగా" గుర్తింపు తెచ్చింది. వస్తు వినియోగం మొదలు ఆర్థిక వినియోగము సర్దుబాటు వరకు అంతా ఒక కళా నైపుణ్యం. మన ఇష్టంతో చేసే పనుల్లో అవి ఎంతటి కష్టానైనా మనం చూడము. వాటికి ఎలాంటి సాధన అవసరం లేదు.

ఇష్టం లేని పనులను కూడా ఇష్టంగా మార్చుకోవాలి అంటే అందుకు ఒక సాధన అవసరం. సాధనమున పనులు సమకూరు ధరలోన అన్నట్లుగా, నేటి యువతకు సాధన గురించి వారి వారి వృత్తి పనుల్లో నైపుణ్యాన్ని కలిగించడం కోసము యూత్ స్కిల్ డే గా జులై 15 ని ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవంగా జరుపుకుంటుంది.

మిషన్ 20 22 నాటికి భారతదేశంలో 30 కోట్ల మందికి పైగా వివిధ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చేందుకు 2015 నరేంద్ర మోడీ ప్రారంభించారు."

అందరికీ న్యాయమైన మరియు విస్థిరమైన భవిష్యత్తు కోసం (టీవీఈటి)ఈ సంవత్సరం థీమ్. శాంతి మానవహక్కులు మరియు సుస్థిర అభివృద్ధి కోసం విద్యపై సిఫార్సు ఇది దాదాపు 50 సంవత్సరాల క్రితం యునైటెడ్ దేశాలు ఐక్యం చేసిన మునుపటి 1974 సిఫార్సుని నవీకరిస్తుంది. యువతులు మరియు పురుషులకు జ్ఞానం నైపుణ్యాలు మరియు, విలువలతో శాంతియుతంగా, నిర్మాణాత్మకంగా, జీవించడానికి వీలు కల్పించడం.ఉత్పాలక జీవితాలు వారిని బాధ్యతాయుతమైన ప్రపంచ పౌరులుగా నిమగ్నం చేయడం మరియు తీవ్రవాదం మరియు హింసాత్మకత, తీవ్రవాదంతో సహా ఏ విధమైన దుర్వినియోగం, లేదా అవకతలను ఎదుర్కొనేలా చేయడం నేటి యువత డైనమిక్ మరియు ముందుకు ఆలోచించేతరం వివిధ రంగాలలో మార్పు మరియు ఆవిష్కరణలు నడిపిస్తున్నారు నేటి యువతను నిర్వచించే అంశాలను వారి విలువలు ఆసక్తులు మరియు ఆధునిక ప్రపంచాన్ని వారు ఎలా నావిగేట్ చేస్తారు అని అర్థవంతంగా నిమగ్నం కావడానికి సహాయపడుతుంది.

నైపుణ్యం అనేది కార్యాచరణ. పనులను నిర్వహించడానికి జ్ఞానం ,సామర్థ్యాలు, మరియు సామర్థ్యాలను కలిగి ఉన్న పదం. జీవితం మరియు పని అనుభవాల ద్వారా నైపుణ్యాల అభివృద్ధి చెందుతాయి. కొన్ని తెలివితేటలు ,శారీరక సామర్థ్యాలు ఆధారంగా, ఇతరుల కంటే సులభంగా వ్యక్తపరచుకుంటారు. నైపుణ్యాలను కూడా కొ లవవచ్చు. మరియు నైపుణ్య పరీక్ష ద్వారా స్థాయిలను నిర్ణయించవచ్చు. చాలా ఉద్యోగాలకు బహుళ నైపుణ్యాలు అవసరమవుతాయి.

నైపుణ్యాలకు ఉదాహరణలు

ఉద్యోగ నైపుణ్యాలు:

- నాయకత్వ నైపుణ్యాలు
- సంస్థాగత నైపుణ్యాలు
- వనపుణ్యాలు

ఉద్యోగ నైపుణ్యాలు:

ఉద్యోగాలు సక్రమంగా నిర్వహించబడుతున్నాయని, మరియు

➤ రేపటి సంచికలో

విడతల వారీగా రైతులందరికీ రుణమాఫీ జరిగి తీరుతుంది

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

మోమిన్ పేట జూన్ 18(జనం సాక్షి) :

రైతు రుణమాఫీ-2024 నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం రైతు సోదరులతో భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ మండలంలో గల రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లాలో ఉండే రైతులంద రికీ రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ ఉంటుందని, తేది.12-12-2019 తేదీన లేదా ఆ తరువాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు మరియు తేది. 09-12-2023 నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రైతులకు రుణం భారం కాకూడని, ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఇచ్చే అధిక ప్రాధాన్యతే రుణ మాఫీ కార్యక్రమమని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, ఇతర రుణాలకు రుణమాఫీ వర్తించదని, అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ వర్తింపచేయాలని సూచించారు.రైతు రుణమాఫీ అనేది రైతులకు పండగ లాంటిదని ,రైతులకు రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం గొప్పనిర్ణయం తీసుకుందని అన్నారు. మొదటి విడతలో ఒక లక్ష రూపాయలు రుణమాఫీ రైతు ఖాతాలో జమ అవుతుందని అన్నారు. మీ రుణం జీరో అవుతుందనీ అన్నారు. రైతులు రుణమాఫీ కాలేదని అధైర్య పడవద్దు అని రెండో విడత, మూడో విడతలో రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అండగా ఉండి సలహాలు అందించి రుణమాఫీ పథకంలో అర్హత కలిగిన ప్రతి రైతు లబ్ది పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వర్షాలు కురుస్తున్నందున వ్యవసాయం చేసే రైతులు రుణాల కోసం రెన్యువల్ చేసుకోవాలన్నారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి జిల్లా వ్యవసాయ, మండల వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ సందర్భంగా రైతులతో ఎంత పొలం ఉంది, బ్యాంక్ లో ఎంత అప్పు ఉందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, వ్యవసాయ అధికారి గోపాల్, సంబంధిత అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నే శంకర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటయ్య మాణయ్య మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య మహేందర్ రెడ్డి మల్లారెడ్డి బాల్ రెడ్డి సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో పడకేసిన పారిశుద్ధ్యం

- డెంగ్యూ నివారణ చర్యలో అధికారుల సమీక్ష సమావేశం
- అధికారుల అలసత్యం బట్టబయలు

మహేశ్వరం జులై 18 (జనం సాక్షి)

పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండడంతో అధికారుల ఆలసత్యం పై మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని జల్ పల్లి మున్సిపాలిటీ జల్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన డెంగ్యూ నివారణ చర్యలో భాగంగా అధికారులతో జరిపిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి. పి. సబితా ఇంద్రా రెడ్డి. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం లో ముఖ్యంగా ప్రజలు డెంగ్యూ బారిన పడకుండా నివారణకు చర్యలు ఎలా తీసుకోవాలి శానిటేషన్ మీద ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు దిశా నిర్దేశం చేయటం జరిగినది, మరియు సిబ్బంది కొరత, అధికారుల అలసత్యం మీద ఆగ్రహం వ్యక్తం చేస్తూ... ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా శానిటేషన్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, డెంగ్యూని అరికట్టాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం

నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి పి సబితా ఇంద్రా రెడ్డి గారు ఒక అడుగు ముందుకు వేసి స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఉదయం 5 గంటల నుంచి నేను స్వయంగా పాల్గొంటాను, అదేవిధంగా స్థానిక ప్రజా ప్రతినిధు లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ శానిటేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ పై జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ యాదగిరి బూతు పురాణం

కుత్బుల్లాపూర్ జూలై 18 (జనం సాక్షి) : రోడ్డు పక్కన నో పార్కింగ్ ప్లేస్ లో వాహనాన్ని నిలిపినందుకు జీడిమెట్ల ఎస్సై యాదగిరి ఓ డ్రైవర్ పై బూతు పురాణంతో విరుచుకుపడ్డాడు. తాను ఓ బాధ్యతగల అధికారిని మరిచి విచక్షణ రహితంగా తిట్టడం ఆ డిపార్ట్మెంట్ కే చెడ్డ పేరు తెచ్చేలా ఉంది. సాంకేతిక సమస్య వల్ల గండిమైసమ్మ చౌరస్తాలో ఓ లారీ డ్రైవర్ నో పార్కింగ్ ప్లేస్ లో ఆపడం జరిగింది. లారీని గమనించిన ట్రాఫిక్ ఎస్ఐ యాదగిరి లారీ డ్రైవర్ ని పిలిచి బూతులు తిడుతూ చేయి చేసుకున్నాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఎస్సై పై కఠిన చర్యలు తీసుకోవాలని లారీ డ్రైవర్ల అసోసియేషన్ స్టేషన్ ముందు ధర్నాకు దిగడంతో పరిస్థితి ఉద్ధృతంగా మారింది.

నాగారం సెరినిటి పాఠశాల విద్యార్థులకు అత్యుత్తమ ప్రతిభకు పురస్కారాలు

కీసర, జులై 18 (జనంసాక్షి) :

శ్రీ శారదాంబ బ్రాహ్మణ సంక్షేమ సంఘం దమ్మాయిగూడ ఆధ్వర్యంలో సెరినిటి పాఠశాల, నాగారం 10వ తరగతిలో అత్యుత్తమ (10/10, 9.8/10, 9.7/10) గ్రేడులు సాధించిన 8 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ప్రోత్సాహ పూర్వకంగా నగదు, మెమెంటోలు, పుస్తకాలు ఇచ్చి సత్కరించారు. విద్యార్థులు అందరూ జీవితంలో అత్యున్నత శిఖరాలను అందుకో వాలని పెద్దలందరూ ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శారదాంబ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జయంతి రామకృష్ణ, ముఖ్య కార్యదర్శి అయిన శ్రీ కాజ గంగాధర రావు, సెరినిటి పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయు లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. తమను సన్మానించి ప్రోత్సాహం కల్పించిన సెరినిటి పాఠశాల యాజమాన్యానికి, శారదాంబ బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులకు పురస్కార గ్రహీతలు ధన్యవాదాలు తెలియజేశారు.

రైతులందరికీ రైతు రుణమాఫీ అనేది

రైతులకు పండగ లాంటిది

మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 18 (జనంసాక్షి) :

రైతు రుణమాఫీ-2024 నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల తో సంబురాలు జరుపుకుంటూ భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండలం, అలియాబాదు గ్రామంలోని మార్కెట్ కమిటీలో రైతు వేదిక నుండి కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆలియాబాదు రైతులందరికీ రైతు రుణమాఫీ అనేది రైతులకు పండగ లాంటిదని, రైతులకు రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం గొప్పనిర్ణయం తీసుకుందని అన్నారు. మొదటి విడతలో ఒక లక్ష రూపాయలు రుణమాఫీ రైతు ఖాతాలో జమ అవుతుందని అన్నారు. మీ రుణం జీరో అవుతుందనీ అన్నారు. రైతులు రుణమాఫీ కాలేదని అధైర్య పడవద్దు అని రెండో విడత, మూడో విడత లో రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. వర్షాలు కురుస్తున్నందున వ్యవసాయం చేసే రైతులు రుణాల కోసం రెన్యువల్ చేసుకోవాలన్నారు. రైతులకు ఏమన్నా సందేహాలు ఉంటే, నివృత్తి చేసుకోవడానికి జిల్లా వ్యవసాయ, మండల వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో షామీర్పేట్ మండల ప్రత్యేక అధికారి సైదులు, జిల్లా వ్యవసాయ అధికారి రేఖమేరీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రేపు ముఖ్యమంత్రి చేతుల మీదుగా

గోపన్‌పల్లి తండా ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం

శేరిలింగంపల్లి, జులై 18 (జనంసాక్షి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గోపనపల్లి తండా ఫ్లైఓవర్ తుదిదశ కు చేరిందని, ఈనెల 20న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా అది ప్రారంభానికి నోచుకోనుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం అధికారులతో కలిసి గోపన్ పల్లి తండా ఫ్లై ఓవర్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ పరిదిలోని గోపన్ పల్లి తండా చౌరస్తా వద్ద 28 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నిర్మించిన ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు దాదాపుగా పూర్తయ్యాయని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ బస్ స్టాండ్ నుండి ఔటర్ రింగ్ రోడ్డువరకు వయా వట్టినాగుల పల్లి మీదుగా నిర్మిస్తున్న రేడియల్ రోడ్డు నిర్మాణపు పనులు ప్రజల సౌకర్యార్థం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం గోపన్ పల్లి తండా వద్ద ఫ్లై ఓవర్ ను నిర్మించడం జరిగిందని తెలిపారు. శనివారం ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించుకోవడం జరుగుతుందని అని ఎమ్మెల్యే తెలియచేసారు. ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. గోపన్ పల్లి తండా చౌరస్తా వద్ద 'వై' ఆకారంలో ఫ్లై ఓవర్ ను నిర్మించడం జరిగిందని, గౌలిదొడ్డి నుండి వన్ వే ట్రాఫిక్ తరహాలో గౌలిదొడ్డి నుండి నల్లగండ్లవైపు 430 మీటర్ల పొడవు మరియు గౌలిదొడ్డి నుండి తెల్లాపూర్ వైపు 550 మీటర్ల పొడవు గల మొత్తం 16 నెంబర్స్ స్పాన్స్ తో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే గోపనపల్లి, పరిసర ప్రాంతాల ట్రాఫిక్ కష్టాలు తీరినట్టేనని, ఎన్నో ఏళ్లుగా నానుతున్న సమస్యకు శనివారంతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే భరోసాను

వ్యక్తం చేశారు. ట్రాఫిక్ రహిత సమాజంకోసం అద్భుతమైన ఫ్లై ఓవర్ ను నిర్మించుకోవడం జరిగిందని, వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంవల్ల ట్రాఫిక్ ఇబ్బందికలుగుతుందని, ప్రజలకు ట్రాఫిక్ రహిత ఫ్రీ సిగ్నల్ కోసం ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడంజరిగిందన్నారు. ఐటి హబ్ హైటెక్ సిటీ , ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ఐటి ప్రాంతాలు, రద్దీ ఉండే ప్రాంతాలలో చుట్టూ ప్రక్కల ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని హంగులతో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపట్టడంజరిగిందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, డిఇ సీతారామయ్య , ఏఇ అజయ్ కుమార్, జిహెచ్ఎంసి ఈఈ శ్రీనివాస్, డిఈ స్ట్రీట్ లైట్స్ మల్లికార్జున్, సర్కిల్ వైద్యాధికారి నగేష్ నాయక్, భరత్, గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, రాజు నాయక్, అనిల్, మల్లేష్, వినోద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ చేసి దేశంలో చరిత్ర సృష్టించాం

- ఒకే దపగా 31వేల కోట్ల రూపాయలు రుణమాఫీ
- రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో అంబరాన్నింటిన సంబరాలు
- రైతులను ఆదరించడమే మా ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నలగొండ బ్యూరో,జూలై18,(జనంసాక్షి):
ఒకే దప లో 31వేల కోట్ల రూపాయలు రెండు లక్షల లో పురుణమాఫీని రద్దుచేసి దేశ చరిత్ర సృష్టించామని రోడ్డు భవనాలు సినిమాట్రోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో రైతుల ఆనందం వెలకట్టలేనిది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రైతులను ఆదుకోవడం తమ ప్రభుత్వ లక్షణం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల లోపు బ్యాంకు రుణాలు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో మొదటి విడత లక్ష రూపాయల లోపు రుణాల నిధుల విడుదల సందర్భంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైతు వేదికలో నిధుల విడుదల కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా నల్గొండ జిల్లా కేంద్రంలో ఎం ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి ఆయా జిల్లాల లోని రైతులతో రుణమాఫీపై ముఖాముఖి మాట్లాడారు.నల్గొండ జిల్లా,తిప్పర్తి మండలానికి చెందిన రాజు అనే రైతుతో సైతం రాష్ట్ర ముఖ్యమంత్రి రుణమాఫీ పై మాట్లాడారు.ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ సందర్భంగా నిర్వహిస్తున్న సదస్సులో భాగంగా 5 కిలోమీటర్ల మేర నల్గొండ జిల్లా కేంద్రంలో ర్యాలీ తీయడం జరిగిందని,తనే స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ వేదిక వద్దకు రాగా,వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారని తెలిపారు. రైతు రుణమాఫీ ద్వారా నల్గొండ జిల్లాలో 83121 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో 78,757 కుటుంబాలకు రుణమాఫీ జరిగిందని,481.63 కోట్ల రూపాయలు ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ జిల్లాకు కేటాయించిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం 31 వేల కోట్ల రూపాయల రైతుల రుణాలు మాఫీ చేయడం దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో చేసిన సాహసోపేత కార్యక్రమం అన్నారు.ైతులు అప్పులపాలు కాకూడదన్న ఉద్దేశంతోనే రుణమాఫీ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.పేదవాడికి, ఆపదలో ఉన్న వాడికి,ప్రజలకు ఎల్లప్పుడూ తను అండగా ఉంటానని,రుణ మాఫీ కింద అత్యధికంగా నల్గొండ జిల్లాకు 481.63 కోట్ల రూపాయలు రాష్ట్రంలోనే అత్యధికంగా ఎక్కువ మొత్తంలో నిధులు వచ్చింది నల్గొండ జిల్లాకే నని,రాబోయే రోజులలో వివిధ పథకాల కింద మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చి జిల్లా ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. ఏదైనా సాంకేతిక సమస్య వల్ల రైతుల ఖాతాలలో నిధులు జమ కానట్లయితే జిల్లా స్థాయిలో ఐదు మంది అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని,ఆ సెల్ లో ఏర్పాటు చేసిన సెల్ ఫోన్ నెంబర్ 7288800023 నంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు.వచ్చే సోమవారం నుండి వారం రోజులపాటు రుణమాఫీ పొందిన రైతుల రుణాలను రెన్యువల్ చేసే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని బ్యాంకర్లతో కోరినట్లు ఆయన వెల్లడించారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి,మాజీ జెడ్పిటిసి,మార్కెట్ కమిటీ చైర్మన్,ప్రజా ప్రతినిధులు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్,వ్యవసాయ అధికారులు, సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

జిల్లాలో 56217 కుటుంబాలకు రూ. 282.98 కోట్ల రుణమాఫీ

సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు.గురువారం మోతె మండలం రైతు వేదికలో రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.రాష్ట్ర చరిత్రలో శుభదినంగా అభివర్ణించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం,శాసన సభ స్పీకర్ , శాసన మండలి చైర్మన్ , మంత్రులు, ఉన్నతాధికారులతో రుణమాఫీ కార్యక్రమంలో పాల్గొని రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కోదాడ నియోజక వర్గంలో 6 మండలాల్లో 16864 మంది రైతులకు రుణమాఫీ జరుగుతుందని అన్నారు.రుణమాఫీలో ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీధర్ రెడ్డి, ఆర్డిఓ సూర్యనారాయణ, ప్రత్యేక అధికారి జిఎం పరిశ్రమలు సీతారాం నాయక్, తహసీల్దార్ సంఘ మిత్ర, ఏఓ అరుణ కుమారి, ఎంపీఓ హరి నాయక్, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ గురవరెడ్డి, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద వ్యక్తుల ఫోన్ కాల్స్‌కు రైతులు స్పందించి మోసపోవద్దు

కలెక్టర్ సి నారాయణ రెడ్డి

నలగొండ బ్యూరో, జులై 18, (జనంసాక్షి)
రుణమాఫీ కి సంబంధించి బ్యాంకు ఖాతా నంబరు,ఓటిపి నంబర్లు చెప్పాలని అనుమానాస్పద వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ కు రైతులు స్పందించి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు.
గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా బ్యాంకర్లతో రైతుల పంట రుణమాఫీ పై జరిగిన సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో అనేకమంది సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్నారని,ఇందులో భాగంగా మీ పంట రుణమాఫీకి సంబంధించి బ్యాంకు ఖాతా నెంబర్ చెప్పాలని,ఓటిపి చెప్పాలని,అలాగే ఆధార్ కార్డు నంబర్ చెప్పాలని బ్యాంకు నుండి మాట్లాడుతున్నామని చెప్పి మోసం చేస్తారని,అందువల్ల ఎట్టి పరిస్థితులలో వారి మాటలను నమ్మి వివరాలను ఇవ్వవద్దని ఆయన కోరారు. ఒకవేళ రుణమాఫీకి సంబంధించి ఏవైనా అనుమానాలు, సందేహాలు ఉన్నట్లయితే,వివరాలకు నేరుగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 7288800023 ద్వారా వారి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని, అలాగే బ్యాంకులను సంప్రదించి వారు రుణమాఫీ పొందింది లేనిది వారి ఖాతాలో నిధులు జమైంది లేనిది తెలుసుకోవచ్చని అంతేకాక వ్యవసాయ అధికారులు,బ్యాంక్ అధికారుల ద్వారా మాత్రమే వివరాలు తెలుసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

పంట రుణాలు పొందిన రైతులందరి రుణమాఫీ వారి ఖాతాలో జమ చేయాలి

కలెక్టర్ సి నారాయణ రెడ్డి

నలగొండ బ్యూరో, జులై 18, (జనం సాక్షి)
సోమవారం నాటికి లక్ష రూపాయల లోపు పంట రుణాలు పొందిన రైతులందరి రుణమాఫీ మొత్తం వారి ఖాతాలలో జమ చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి బ్యాంకర్లను కోరారు.గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీకి సంబంధించి ఈనెల15న జీవో జారీ చేయడం జరిగిందని,2 లక్షల రూపాయల వరకు పంట రుణాలు పొందిన రైతుల రుణాలు మాఫీ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.ఇందులో భాగంగా ముందుగా గురు,శుక్రవారాలలో లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతుల ఖాతాలలో పంట రుణమాఫీ మొత్తం జమ చేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నదని తెలిపారు.అందువల్ల బ్యాంకర్లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సోమవారంలోపు లక్ష రూపాయల లోపు పంట రుణాలు తీసుకొన్న రైతులందరి రుణాలను మాఫీ చేయాలని కోరారు.ఎట్టి పరిస్థితుల్లో రుణమాఫీ మొత్తాన్ని ఇతర లోన్లకు జమ చేయకూడదని ఆయన అన్నారు.అలాగే రుణమాఫీకి సంబంధించి ఏదైనా సాంకేతిక సమస్యలతో రైతులు బ్యాంకులకు వచ్చినప్పుడు వారికి సహాయం చేయాలని,ఇందుకుగాను అన్ని బ్యాంకులలో నోడల్ అధికారులను నియమించాలని చెప్పారు.సోమవారం నాటికి లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేయడంతో పాటు,రుణమాఫీ పొందిన రైతులందరికీ తిరిగి బ్యాంకు రుణాలను రెన్యువల్ చేయాలని ఆదేశించారు. వచ్చే సోమవారం నుండి వారం రోజులపాటు" రుణాల రెన్యువల్ డ్రైవ్"నిర్వహించాల్సిందిగా ఆయన ఆదేశించారు. పంట రుణమాఫీ కి సంబంధించి సమస్యలను పరిష్కరించేందుకుగాను జిల్లా స్థాయిలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని,ఎవరైనా రైతులు వారి పంట రుణాలకు సంబంధించి ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్ 7288800023 కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన సూచించారు.బ్యాంకర్లు వైద్య ,ఆరోగ్యం,విద్య రంగాలలో సామాజిక బాధ్యత కింద సహకారం అందించాలని,ఇందులో భాగంగా ఆసుపత్రులు,విద్యాసంస్థల నిర్వహణకు ముందుకు రావాల్సిందిగా జిల్లా కలెక్టర్ కోరారు.ఈ విషయమై ప్రతి బ్యాంకు ఆసుపత్రి లేదా ఒక విద్యాసంస్థను దత్తత తీసుకొని నిర్వహణ చేసేలా ప్రణాళిక రూపొందించాలని,వారంలో అన్ని బ్యాంకుల ద్వారా సిఎస్ఆర్ కింద చేపట్టే పనుల జాబితా రూపొందించి పని ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఎల్డిఎం క్రామిక్ ను ఆదేశించారు. డిఆర్డిఓ నాగిరెడ్డి,ఎస్బిఐ రీజినల్ మేనేజర్ ఆలీముద్దీన్,నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్,ఆర్బిఐ ఏజీఎం సాయి తేజ రెడ్డి మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ 15811.91కోట్ల రూపాయల అంచనాలతో రూపొందించిన 2024- 25 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు.ఈ సమావేశానికి వివిధ బ్యాంకుల నియంత్రణ అధికారులు,కో-ఆర్డినేటర్లు, ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు.

డీఎస్సీ పరీక్షకు పటిష్ట పోలీసు బందోబస్తు

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

పరీక్షా కేంద్రాల వద్ద బి ఎన్ ఎస్ ఎస్ 163 (144)సెక్షన్ అమలు

నల్గొండటౌన్, జులై 18(జనంసాక్షి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డియస్సి పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలియజేశారు. నల్లగొండ పట్టణంలో యస్.పి.ఆర్ పాఠశాలల నందు ఈ నెల 18 నుంచి వచ్చే నెల 5 వరకు ప్రతి రోజూ ఉదయం 6.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు నిర్వహించనున్న పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్ 163(144) సెక్షన్ అమలులో ఉంటుదని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు, ర్యాలీలు లాంటివి నిర్వహించ కూడదని, అనవసరంగా 4 గురు కంటే ఎక్కువగా గుంపులు గుంపులుగా ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో 500 మీటర్ల లోపు ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని షాపు యజమానులకు సూచించారు.

ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని మంత్రి కోమటిరెడ్డి కి వినతి

నల్గొండటౌన్, జులై 18(జనంసాక్షి)
ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎల్ఏ ఆఫీస్ లో వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నల్లగొండ ఎమ్మెల్యే రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు 15 రోజుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ఫిబ్రవరి 9న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎమ్మెల్యేల కార్యాలయంలో వినతి పత్రాలు ఇవ్వాలని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇవ్వడం జరిగినది.ఆశా వర్కర్స్ గత 19 సంవత్సరాలుగా కనీస వేతనానికి నోచుకోకుండా అనేక పని భారంతో కాలమెల్లదిస్తున్నారు. మాకు ఏ ప్రభుత్వం కూడా సరైన న్యాయం చేయడం లేదని అన్నారు రాబోయే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశా కార్యకర్తలకు ఇచ్చిన ఎన్నికల హామీలు నెరవేర్చి కనీస వేతనం ఫిక్స్డ్ వేతనం 18,000 నిర్ణయించి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఇన్సూరెన్స్ 50 లక్షలు,పెన్షన్ రూ. 10వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం 5 లక్షలు,పెండింగ్లో రిజిస్టర్ బుక్కులు ,యూనిఫామ్స్, గతంలో పెరిగిన జీతాల ఏరియర్స్, లెప్రసీ పోలియో టీకా, ఎలక్షన్ డ్యూటీ బిల్లులు , ఎగ్జామ్స్ సందర్భంగా పని చేసిన బిల్లులు,తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భీమగాని గణేష్, సలివోజు సైదాచారి, ఆశా కార్యకర్తలు టీ పార్వతమ్మ జీ పూలమ్మ రాజేశ్వరి ధనమ్మ నాగమ్మ ఎల్లమ్మ శైలజ స్రవంతి రేవతి కనకదుర్గ శారద జ్యోతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బోనకల్ పోలీస్ స్టేషన్ ను అకస్మీక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

బోనకల్,జులై18 (జనంసాక్షి):
మాధకద్రవ్యాల సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం బోనకల్లు పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్ రికార్డులు తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరును పరిశీలించారు సెక్టార్ పోలీస్ అధికారులతో మాట్లాడారు. నేరప్రవర్తన కలిగిన హిస్టరీ షీట్, రౌడీ షీట్లను తనిఖీ చేశారు. ఆనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాదితఫిర్యాదుదారులతో మాట్లాడారు. వారి సమస్యలను నేరుగా పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని ఎస్సైను ఆదేశించారు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఖమ్మం కమిషనరేట్ పరిధిలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం నియంత్రణ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకొవాలని స్పష్టం చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా నేరాలు ఎక్కువ నమోదవుతున్నాయో వాటి నియంత్రణకై దృష్టి పెట్టాలన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. అదేవిధంగా ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచాలన్నారు.

ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలి..

రైతు ముఖంలో సంతోషం కనిపించేలా బ్యాంకు మేనేజర్లు సేవలందించాలి

ఇబ్బందులు తలెత్తితే హెల్ప్ డెస్క్ ద్వారా పరిష్కారానికి చర్యలు - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లో రైతు రుణమాఫీ ప్రక్రియపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపైవ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 56217 మంది రైతులకు 282.98 కోట్ల రూపాయల రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయల లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలలో డబ్బు జమ అవుతుందని తెలిపారు. బ్యాంకర్లు రైతులను ఇబ్బందు లకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని అన్నారు. బ్యాంకులలో ప్రత్యేక సమయం, ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.బకాయిలు ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండులక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని, రైతులు రుణమాఫీకి దరఖాస్తు చేసేప్పుడు తప్పకుండా పట్టాదారు పాసుపుస్తకాలు, బ్యాంక్ పాసు పుస్తకాల జీరాక్స్ కాపీలను జతపరచాలని పేర్కొన్నారు.2023 డిసెంబర్ 9 వరకు బ్యాంకుల్లో పంట ఋణాలు తీసుకుని ఇప్పటి వరకు తిరిగి చెల్లించని రైతులకు రుణమాఫీ ఉంటుందని తెలిపారు.గ్రామ, మండల, జిల్లా స్థాయిలో రుణమాఫీకి సంబంధించి అర్హుల యొక్క జాబితా వ్యవసాయ శాఖ ద్వారా బ్యాంకులకు తెలియపరచడం జరుగుతుందన్నారు. రుణమాఫిలో సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు,రైతులకు ఇబ్బందులు తలెత్తితే హెల్ప్ డెస్క్ ద్వార పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ లో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ ,వ్యవసాయ శాఖ అధికారులు,బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హత కలిగిన ప్రతి రైతుకు వర్తించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలి

జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకుజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో, జూలై18 (జనంసాక్షి) :
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకాన్ని జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీపై బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని జిల్లాలో పటిష్ఠ అమలుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి 2 రెండు లక్షల వరకు అసలు, వడ్డీ మాఫీ అవుతుందని అన్నారు. జిల్లాలో మొదటి విడతగా లక్ష లోపు పంట ఋణాలున్న 57,857 మంది రైతులకు రుణమాఫీ లబ్ది చేకూరుతుందన్నారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని, ఈ అంశం పట్ల రైతులలో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 12, డిసెంబర్ 2018 నుంచి 9, డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ తెలిపారు. రైతు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం జమ చేసిన వెంటనే బ్యాంకులు లోన్ ఖాతా నుంచి సంబంధిత సొమ్మును రైతుల సేవింగ్స్ ఖాతాలోకి బదలాయింపు చేయాలని కలెక్టర్ అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకులు, డీసిసిబీ పూల్ కు వచ్చే రుణ మాఫీ సొమ్ము సంబంధిత రైతులకు చేరేలా సహకార, వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. రుణమాఫీ ఫిర్యాదుల పరిష్కారానికి వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి వారిగా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాల ఏర్పాటు పకడ్బందీగా చేపట్టాల న్నారు. సమస్యలు ఏఇఓ, ఎంఏఓ ల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.రుణమాఫీకి సంబంధించి వచ్చే ప్రతి ఫిర్యాదు జాబితా రూపొందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. రుణ మాఫీకి సంబంధించి జారీ చేసిన ఆదేశాలు క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియ జేసి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా సజావుగా ప్రక్రియ జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారి ఖుర్షీద్, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, ఇంచార్జ్ ఎల్డిఎం శివకుమార్, బ్యాంకర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఐటీ షేర్ల అండతో సరికొత్త గరిష్ఠాలకు సూచీలు..

81 వేలు దాటిన సెన్సెక్స్

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరో కొత్త మైలురాయిని చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత కోలుకుని భారీ లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ తొలిసారి 81 వేల మైలురాయిని అందుకోగా.. నిఫ్టీ సైతం 24,800 దాటింది. రెండు సూచీలు రికార్డు గరిష్ఠాల వద్ద ముగిశాయి. ఇటీవల టీసీఎస్, ఎల్‌టీఐమైండ్‌ట్రీ అంచనాలు మించి త్రైమాసిక ఫలితాలను వెలువరించడం ఆ సెక్టార్ స్టాక్స్‌లో కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. దీనికి తోడు బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ షేర్లు కూడా సూచీలను ముందుకు నడిపించాయి.

సెన్సెక్స్ ఉదయం 80,514.25 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,716.55) నష్టాల్లో ప్రారంభమైంది. ఆరంభంలో కాసేపు నష్టాల్లో కొనసాగిన సూచీ.. మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్ల ఉత్సాహంతో లాభాల బాట పట్టింది. ఇంట్రాడేలో 81,522.55 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 626.91 పాయింట్ల లాభంతో 81,343.46 వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 24,837.75 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 187.85 పాయింట్ల లాభంతో 24,800.85 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.66గా ఉంది. సెన్సెక్స్‌లో టీసీఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. ఏషియన్ పెయింట్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ చమురు 85 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలతో బంగారం ఔన్సు 2,467 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



టెలికాం ఛార్జీల ఎఫెక్ట్..

బీఎస్ఎన్ఎల్‌కు పెరుగుతున్న సబ్‌స్క్రైబర్లు

ప్రైవేటురంగ టెలికాం కంపెనీలైన జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా టెలికాం ఛార్జీలను సవరించడంతో ఇప్పుడు అందరి చూపూ ప్రభుత్వరంగ టెలికాం కంపెనీ అయిన బీఎస్ఎన్ఎల్ మీద పడింది.ఆయా టెల్కోలతో పోలిస్తే తక్కువ ధరకే నెలవారీ, త్రైమాసిక, వార్షిక ప్లాన్లు అందిస్తుం డడంతో బీఎస్ఎన్ఎల్ కనెక్షన్ తీసుకొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. నెలవారీ కనీస ఛార్జీల ధరలూ పెరిగిన నేపథ్యంలో కేవలం ఇన్‌కమింగ్ కాల్స్ కోసం ఫోన్లు వాడేవారు బీఎస్ఎన్ఎల్ వైపు వెళ్లేందుకు కనబరుస్తున్నారని అనలిస్టులు చెబుతున్నారు.జులై 3-4 తేదీల్లో జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా టారిఫ్ ధరలను సవరించిన తర్వాత బీఎస్ఎన్ఎల్ చందాదారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ప్రతి నెలా సబ్‌స్క్రైబర్లు కోల్పోవడమే తప్ప కొత్తగా చేర్చుకోవడం ఇటీవల కాలంలో ఎరుగని బీఎస్ఎన్ఎల్‌కు ఇది శుభపరిణామమనే చెప్పాలి. గడిచిన రెండు వారాల్లో రెండున్నర లక్షల మంది మొబైల్ నంబర్ పోర్టబిలిటీ ద్వారా ఇతర నెట్‌వర్కుల నుంచి బీఎస్ఎన్ఎల్‌కు మారినట్లు సంబంధిత వర్గాలు ఎకనమిక్ టైమ్స్‌తో పంచుకున్నాయి. మరో 25 లక్షల మంది కొత్త బీఎస్ఎన్ఎల్ కనెక్షన్లు తీసుకున్నట్లు పేర్కొన్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్‌లో పలు చోట్ల బీఎస్ఎన్ఎల్ సిమ్‌కార్డు

విక్రయ కేంద్రాల వద్ద సందడి వాతావరణం కనిపిస్తోంది.అపరిమిత కాల్స్, డేటా ప్రయోజనాలతో 28 రోజులకు ప్రైవేటు టెలికాం కంపెనీలు రూ.189, 199 చొప్పున వసూలు చేస్తుండగా.. బీఎస్ఎన్ఎల్‌లో దాదాపు సగం ధరకే అంటే రూ.108కే ఈ ప్రయోజనాలను అందిస్తుండడం గమనార్హం. అయితే, బీఎస్ఎన్ఎల్‌లో ఇప్పటికీ 4జీ సేవలు కూడా లేకపోవడం పెద్ద మైనస్ అని విశ్లేషకులు పేర్కొంటున్నారు. టెలికాం ఛార్జీలు పెరిగాయన్న కారణంతో ఇప్పటికిప్పుడు బీఎస్ఎన్ఎల్‌కు కొందరు మారుతున్నా.. అది తాత్కాలికమేనని పేర్కొంటున్నారు. ప్రైవేటు కంపెనీలకు పోటీగా ఎప్పుడైతే మెరుగైన 4జీ, 5జీ సేవలను అందించగలదో అప్పుడే బీఎస్ఎన్ఎల్ నిలదొక్కుకోగలదని అభిప్రాయపడుతున్నారు.

ఫాస్టాగ్'ను అమర్చని వాహనాలకు రెట్టింపు టోల్

దిల్లీ: టోల్‌గేట్ల వద్ద రద్దీ నియంత్రణకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ పలు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ముందు అద్దం పై 'ఫాస్టాగ్'ను అమర్చని వాహనదారుల నుంచి రెట్టింపు టోల్ వసూలు చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు జారీ చేసింది. ఫాస్టాగ్‌ను ఉద్దేశపూర్వకంగా విండ్‌స్క్రీన్‌పై అతికించకపోవడం వల్ల టోల్ ప్లాజాల వద్ద అనవసర జాప్యం ఏర్పడుతోందని, తద్వారా తోటి వాహనదారులకు అసౌకర్యం కలుగుతోందని అందులో పేర్కొంది.

మార్గదర్శకాలివే..

ముందు అద్దంపై ఫాస్టాగ్ అతికించకుండా టోల్ దాటే వాహనాలకు విధించే జరిమానాకు సంబంధించిన సమాచారాన్ని టోల్ ప్లాజాల ప్రవేశ మార్గాల్లో ప్రదర్శించాలి

ఫాస్టాగ్ లేని కేసుల్లో సదరు వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్‌తో కూడిన సీసీటీవీ ఫుటేజీలను భద్రపరచాలి. తద్వారా టోల్ లైనులో వాహనం వెళ్లినట్లు నిర్ధరించుకునేందుకు ఈ వీడియో దోహదపడుతుంది.

వాహనం లోపల నుంచి ఫాస్టాగ్‌ను అతికించడంపై గతంలో జారీచేసిన మార్గదర్శకాలను అమలు చేయడమే లక్ష్యంగా ఎన్‌హెచ్ఏఐ ఈ చర్యలు చేపడుతోంది.

నిబంధనల ప్రకారం ఫాస్టాగ్‌ను అతికించని వాహనాలకు రెట్టింపు టోల్ విధించడంతోపాటు బ్లాక్‌లిస్ట్‌లో వెళ్లిపోయే ఆస్కారం ఉంటుంది.

ఫాస్టాగ్‌లను జారీ చేసే బ్యాంకులు కూడా వాహనంపై నిర్దేశించిన చోట వాటిని అతికించేలా చర్యలు తీసుకోవాలి.

ఫ్లిప్‌కార్ట్ గోట్ సేల్.. ఈ మూడు కార్డులపై 10% డిస్కౌంట్

ఇ-కామర్స్ వేదికలపై ప్రత్యేక సేల్స్ హంగామా మొదలైంది. జులై 20, 21 తేదీల్లో ప్రైమ్ మెంబర్ల కోసం అమెజాన్ సంస్థ..ప్రైమ్ డే సేల్‌తో ముందుకు రాగా.. వాల్‌మార్ట్‌కు చెందిన ఫ్లిప్‌కార్ట్ గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ (గోట్) పేరుతో సేల్ నిర్వహించనుంది. జులై 20 నుంచి 25 వరకు ఐదు రోజుల పాటు ఈ సేల్ జరగనుంది. స్మార్ట్‌ఫోన్లు, టీవీ, యాక్సెసరీలు, హెూమ్, కిచెన్ ఉపకరణాలపై డిస్కౌంట్లు అంది స్తోంది. ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో భాగంగా యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ కార్డులపై 10 శాతం డిస్కౌంట్ అందించనున్నారు. ఫ్లిప్‌కార్ట్ యూపీఐ ద్వారా చెల్లింపులు చేస్తే రూ.50 డిస్కౌంట్ లభిస్తుంది. 18 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ సదుపాయం కూడా అందించనున్నట్లు ఫ్లిప్‌కార్ట్ పేర్కొంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ మెంబర్లకు సూపర్ కాయిన్స్ ఆఫర్లు ఉంటాయని తెలిపింది. సేల్‌లో భాగంగా కొత్తగా లాంచ్ అయిన స్మార్ట్‌ఫోన్లను అతి తక్కువ ధరలకే విక్రయిస్తామని ఫ్లిప్‌కార్ట్ చెబుతోంది. పాత ఫోన్లపై మెరుగైన ఎక్స్ఛేంజీ వాల్యూ అందిస్తా మంటోంది. ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్ తన వెబ్‌సైట్‌లో ఈ సేల్‌కు సంబంధించిన బ్యానర్‌ను ప్రదర్శిస్తోంది. ఆఫర్ల వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఐఫోన్ 15, ఐఫోన్ 14 మోడళ్లతో పాటు శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ డిస్కౌంట్ అందించబోతున్నట్లు ఫ్లిప్‌కార్ట్ టీజ్ చేస్తోంది.

ఇన్ఫీ నికర లాభం 6,368 కోట్లు..

బెంగళూరు: ప్రముఖ ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్ మెరుగైన త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. జూన్ 30తో ముగిసిన తొలి త్రైమాసికంలో రూ.6,368 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది.గతేడాది నమోదు చేసిన రూ.5,945 కోట్లతో పోలిస్తే 7 శాతం వృద్ధిని నమోదు చేసింది. త్రైమాసిక ప్రాతిపదికన చూసినప్పుడు (రూ.7,969 కోట్లు) నికర లాభం 20 శాతం క్షీణించడం గమనార్హం.సమీక్షా త్రైమాసికం ఆదాయం సైతం 3.6 శాతం వృద్ధితో రూ.37,933 కోట్ల నుంచి రూ.39,315 కోట్లకు పెరిగినట్లు ఇన్ఫోసిస్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. మెరుగైన తొలి త్రైమాసిక ఫలితాల ఉత్సాహంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అంచనాలను కూడా ఇన్ఫీ సవరించింది. స్థిర ధరల వద్ద 3-4 శాతం వృద్ధి నమోదు చేస్తామన్న విశ్వాసం వ్యక్తంచేసింది. సమగ్ర వృద్ధి, మెరుగైన ఆపరేటింగ్ మార్జిన్లు, బలమైన డీల్స్, క్యాష్ జనరేషన్‌తో ప్రస్తుత ఆర్థిక సంవత్సరాన్ని గొప్పగా ప్రారంభించామని ఇన్ఫోసిస్ సీఈఓ సలీల్ పరేఖ్ అన్నారు.

ఈ ఏడాది 20 వేల నియామకాలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధిని బట్టి 15 నుంచి 20 వేల మంది ఫ్రెషర్లను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇన్ఫోసిస్ ప్రకటించింది. క్యాంపస్, ఆఫ్- క్యాంప్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఈ నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపింది. ఆలస్యమైన ఫ్రెషర్ల ఆన్‌బోర్డ్ ప్రక్రియను కూడా చేపడతామని పేర్కొంది. గడిచిన ఆరు త్రైమాసికాలుగా ఉద్యోగుల సంఖ్య తగ్గుతున్న వేళ ఇన్ఫీ నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. సమీక్షా త్రైమాసికంలో ఉద్యోగుల సంఖ్య 1908 మేర తగ్గింది. ప్రస్తుతం ఇన్ఫీలో 3.15 లక్షల మంది పనిచేస్తున్నారు.

దివాలా ప్రక్రియపై అప్పీలేట్ ట్రైబ్యునల్‌కు బైజూస్

బెంగళూరు: బీసీసీఐ బకాయిల వ్యవహారంలో దివాలా ప్రక్రియకు ఎన్‌సీఎల్‌టీ అనుమతులు ఇవ్వడాన్ని బైజూస్ సవాల్ చేసింది. దీనిపై అప్పీలేట్ ట్రైబ్యునల్ అయిన ఎన్‌సీఎల్‌ఏటీని ఆశ్రయించింది.దీనిపై అత్యవసర విచారణ జరపాలని కోరింది. బైజూస్ గతంలో భారత క్రికెట్ జట్టుకు స్పాన్సర్‌గా వ్యవహరించింది. అనంతరం స్పాన్సర్‌షిప్ నుంచి బైజూస్ అర్ధంతరంగా వైదొలిగింది. బీసీసీఐకి రూ.158.90 కోట్లు బకాయిలు చెల్లించడంలో విఫలమైంది. దీనిపై బీసీసీఐ నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)లో పిటిషన్ దాఖలు చేసింది.బీసీసీఐ అభ్యర్థనను అంగీకరించిన ఎన్‌సీఎల్‌టీ బెంగళూరు బెంచ్.. దివాలా పరిష్కార ప్రక్రియను

ప్రారంభించేందుకు అనుమతించింది. తాత్కాలిక పరిష్కార వృత్తినిపుణుడిగా పంకజ్ శ్రీవాస్తవను నియమించింది. ఈ నేపథ్యంలో అత్యవసర విచారణ కోరుతూ బైజూస్ అప్పీలేట్ ట్రైబ్యునల్‌కు వెళ్లింది.

సమిష్టి కృషితో జిల్లా అభివృద్ధికి కృషి

విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని

విజయవాడ, జూలై18 (జనంసాక్షి):
అందరూ సమిష్టి కృషితో పనిచేస్తూ జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చేదిద్దుకుందామని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. నందిగామ నియోజకవర్గ అధికారిక సమీక్షా సమావేశంలో విజయవాడ ఎంపీ కేసినేని శివనాద్ (చిన్ని), ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... సమస్యలపై ఒకసారి మీ అందరితో మాట్లాడి తెలుసుకోవడమే ఈ సమావేశ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికీ తెలుసన్నారు. అయినా కూడా ఉన్న కొద్ది వనరులతో ఏ విధంగా పనిచేసుకోవాలి అన్నదానిపై చర్చించుకోవాలని తెలిపారు. భారీ మెజారిటీతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారని.. ప్రజల నమ్మకాన్ని ఒమ్మ చేయకుండా పనిచేద్దామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. తప్పకుండా అందరూ కూడా ఏదైతే ప్రజలు నమ్మకంతో మంచి ఆశతో ఈ అధికారాన్ని ఇచ్చారో ఆ నమ్మకాన్ని ఒమ్మ చేయకూడదని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అవగతం చేసుకొని ఏ విధంగా ముందుకు వెళ్లాలా అనేదానికి సమయం పడుతుందని .. ఈలోగా మౌలిక వసతులను చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఉన్న ధోరణి వీడి అధికారులు జాగ్రత్తగా పనిచేయాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు పాలన ఎలా ఉంటుందో అందరికీ తెలుసు జాగ్రత్తగా పనిచేయాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.

పార్టీ సభ్యత్వం చేపట్టిన జనసేన

లాంఛనంగా ప్రారంభించిన మంత్రి నాదెండ్ల

గుంటూరు, జూలై18 (జనంసాక్షి):
గురువారం నుంచి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన చేపట్టింది. తొమ్మిది లక్షల క్రియాశీల సభ్యత్వాన్ని సాధించడమే పార్టీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళగిరి జనసేన కేంద్ర కార్యలయంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5 లక్షల బీమా సభ్యత్వంతో పాటు కుటుంబసభ్యులకు బీమా రక్షణ కల్పిస్తున్నారు. జులై 18 నుంచి 28 వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగనుంది. టీడీపీ, బీజేపీలతో కలిసి జనసేన కార్యకర్తలు పనిచేయాలని.. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని నాదెండ్ల పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు పార్టీ వీడి వెళ్లిన వారిపై నాదెండ్ల పరోక్ష కామెంట్స్ చేశారు. వ్యక్తుల వల్ల పార్టీ నడవదని, వ్యక్తిగత ప్రయోజనాలతో ముందుకెళ్తే వారికే నష్టమని నాదెండ్ల మనోహర్ అన్నారు.

జగన్ పాలనలో శాంతిభద్రతలు నిర్వీర్యం

రాష్ట్రంలో అరాచక శక్తులు రాజ్యమేలాయి

హోంమంత్రి వంగలపూడి అనిత

అమరావతి,జూలై18 (జనంసాక్షి):
సైకో జగన్ పాలనలో శాంతిభద్రతలను.. ఎలా వాడుకున్నారో అందరికీ తెలుసునని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. కొన్ని అరాచక శక్తులు తమ ప్రభుత్వ హయాంలో అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు పాలనలో శాంతిభద్రతలు.. అదుపులో ఉంటాయని ప్రజలకు తెలుసునని అన్నారు. గత ఐదేళ్లలో టీడీపీ, బీజేపీ, జనసేన నేతలతో పాటు సాధారణ ప్రజలు కూడా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గత ఐదేళ్లుగా చంద్రబాబు, పవన్ వంటి నేతలకే ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. ప్రజలు ఇచ్చిన మద్దతును ఓర్చుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. రెండు పార్టీల వ్యక్తులకు అప్పీల్ చేస్తున్నా అనవసరంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని అన్నారు. చట్టం ఎవరికైనా ఒక్కటే టీడీపీ, వైసీపీ నేతలు

గుర్తించాలని అన్నారు.. పార్టీల కార్యకర్తలు సంయమనం పాటించాలని చెప్పారు. జగన్ రాష్ట్రపతికి, హోంమంత్రికి రాసే లేఖలో తన బాబాయ్ హత్య కేసు, డాక్టర్ సుధాకర్ హత్యలను ప్రస్తావించాలని అన్నారు. డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన కేసు సహా వివిధ ఘటనలను కూడా ప్రస్తావించాలని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందని విమర్శించారు. ఇప్పుడిప్పుడే పరిస్థితి మారుతోందని అన్నారు. దేనికైనా సమయం వస్తుందని అన్నింటిపైన చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చంద్రబాబు సీఎం అయ్యారంటేనే.. శాంతిభద్రతలు అదుపులో ఉన్నట్లు అని చెప్పారు. గతంలో దిశా యాప్‌ను మగవాళ్లతోనూ డౌన్‌లోడ్ చేయించారని గుర్తుచేశారు. అత్యాచార ఘటనల నియంత్రణకు పోలీసు, విద్యాశాఖలతో స్పెషల్ డ్రైవ్ చేపడతామని అన్నారు. గతంలో నేరస్తుడు దొరికినప్పుడు వేలిముద్రలు తీసుకుని అతను ఎన్ని కేసుల్లో నిందితుడిగా ఉన్నారో ఆరా తీసేవారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

గుంటూరు ఎస్పీ కార్యాలయానికి రఘురామ

హత్యాయత్నం కేసు పురోగతిపై ఆరా

గుంటూరు, జూలై18 (జనంసాక్షి):
తనపై హత్యాయత్నం చేశారని సీఎం జగన్, సీఐడీ అధికారులపై ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు పోలీసులకు ఫిర్యాదు చేసిన క్రమంలో ..తాజాగా కేసుకు సంబంధించి వివరాలు, పురోగతి గురించి తెలుసుకునేందుకు ఆయన గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గుంటూరు సీఐడీ కార్యాలయంలో తనను చంపేందుకు కుట్ర పన్నారని, మీడియా వల్లే బతికిపోయానని తెలిపారు. 'నా ఫిర్యాదు మేరకు మాజీ సీఐడీ డీజీ సునీల్‌కుమార్, విజయ్ పాల్, మాజీ సీఎం జగన్, జీజీహెచ్ ప్రభావతిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు వివరాలు తెలుసుకోవడానికే ఎస్పీ కార్యాలయానికి వచ్చాను. నా దగ్గర ఉన్న సమాచారం అందించాను. అప్పటి కలెక్టర్ తీసుకున్న చర్యలు కూడా నిబంధనకు విరుద్ధంగా ఉన్నాయి. కేసు నమోదైంది కాబట్టి.. సీఐడీ అధికారుల్ని సస్పెండ్ చేయాలి'అని రఘురామ అన్నారు.

వినుకొండ హత్యలో రాజకీయం లేదు

ఇద్దరి మధ్య వ్యక్తిగత కక్షలతోనే హత్య

పల్నాడు జిల్లా ఎస్పీ కే.శ్రీనివాసరావు

పల్నాడు, **జూలై18 (జనంసాక్షి):**
బుధవారం రాత్రి పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని ముండ్లమూరు బస్టాండ్ వద్ద నడిరోడ్డుపై, అందరూ చూస్తుండగా కత్తులతో షేక్ రషీద్ అనే యువకుడి దారుణ హత్యకు గురయ్యాడు. ప్రత్యర్థి అతడిని కత్తితో నరికి చంపాడు. ఈ ఘటనపై పల్నాడు జిల్లా ఎస్పీ కే.శ్రీనివాసరావు స్పందించారు. వినుకొండలో వ్యక్తిగత కక్షలతోనే హత్య జరిగిందని అన్నారు. ఇద్దరి మధ్య వ్యక్తిగత కారణాలు వల్ల మాత్రమే ఈ హత్య జరిగిందని, ఈ హత్య కు రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించారు. హత్య చేసిన జిలానీ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. హత్య నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వినుకొండ పట్టణంలో 144 సెక్షన్ విధించామని వివరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ఈ ఘటనను హత్యారాజకీయం చేయాలని భావించిన విపక్ష వైసీపీ.. ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేసింది. రాష్ట్రంలో పరిస్థితులు దిగజారాయంటూ ప్రచారానికి దిగింది. సోషల్ మీడియా వేదికగా ఫేక్ పోస్టులు పెడుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ స్పందించారు.

దొరకని ఎంపీడీవో వెంకటరమణ ఆచూకీ

ముమ్మరంగా గాలింపు చేపట్టిన పోలీసులు

భీమవరం, **జూలై18 (జనంసాక్షి):** నరసాపురం ఎంపీడీవో వెంకటరమణ ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. విజయవాడలోని ఏలూరు కాలువలో రెండు రోజులుగా పోలీసులు గాలింపు చేపట్టారు. ఎంపీడీవో చివరిసారిగా మచిలీపట్నం రైల్వేస్టేషన్ నుంచి నేరుగా మధురానగర్ స్టేషన్‌లో దిగినట్లు పోలీసులు గుర్తించారు. రైల్వేస్టేషన్ నుంచి కాల్వకట్ట వరకు సుమారు 2 కిలోమీటర్లు ఆయన నడిచినట్లు చెప్పారు. అర్ధరాత్రి సమయంలో కాలువలోకి దూకి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఫోన్ సిగల్ ఆధారంగా ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఒక వ్యక్తి నీళ్లలో దూకినట్లుగా పెద్దగా శబ్దం వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. తండ్రి ఆచూకీ కోసం బుధవారం ఆయన కుమారులు ఏలూరు కాల్వ కట్టపైనే ఎదురుచూశారు. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది కేసరపల్లి నుంచి విజయవాడ వైపు గాలిస్తున్నారు. రెండు బోట్లలో 30 మంది సిబ్బంది ఇందుకోసం పనిచేస్తున్నారు. రోవైపు ఎంపీడీవో అదఅశ్యంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు.

తెరుచుకున్న పూరీ రత్నభాండాగారం

ప్రత్యేక పూజలు నిర్వహించిన పర్యవేక్షక కమిటీ

స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపనచిన అధికారులు

పూరీ, జూలై18 (జనంసాక్షి):
పూరీ జగన్నాథుడి అమూల్య నిధి భద్రపర్చి ఉన్న రత్న భాండార్‌ను అధికారులు గురువారం మరోసారి తెరిచారు. 46 ఏళ్ల తర్వాత ఆదివారం తొలిసారి రత్నభాండాగారాన్ని తెరిచిన అధికారులు గురువారం మరోసారి తలుపులు తెరిచారు. రహస్య గదిని తెరిచే ముందు పర్యవేక్షక కమిటీ ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాథుడి దర్శనం చేసుకున్న తర్వాతే మరోసారి రత్నభాండాగారాన్ని తెరిచారు. రహస్య గదిలో ఉన్న పెట్టెలోని ఆభరణాలను ఆలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి ఈ పక్రియ మొత్తం పూర్తయిన తర్వాత ఆభరణాలను వేరేచోటుకి తరలించనున్నారు. జగన్నాథుడి దర్శనాన్ని భక్తులు రెండు అంచెల్లో చేసుకుంటారు. కొన్నిసార్లు నాట్యమండపం దగ్గరే భక్తులను ఆపే స్తారు. మరికొన్నిసార్లు జగన్మోహనం వరకూ పంపిస్తారు. ఆ పక్కనే రత్నభాండారం ఉంది. ఇక్కడ మూడు చాంబర్లుంటాయి. మొదటి చాంబర్లో...రెగ్యులర్‌గా స్వామివారికి వినియోగించే నగలుం టాయి. ఏడాదికి ఐదుసార్లు వీటిని స్వామివారికి అలకరిస్తుంటారు. భాండార్ అధిపతి దగ్గర ఈ తాళం ఉంటుంది. రెండో చాంబర్లో.. తలుపుకి మూడు తాళాలుంటాయి. ఓ తాళం గజపతి మహారాజుల దగ్గర, రెండో తాళం భాండార్ అధికారి దగ్గర, మూడో తాళం కలెక్టర్ ఆఫీసు లో ఉంటుంది..ఈ మూడు తాళాలతో ఒకేసారి తెరవాలి. దీనికి ప్రభుత్వ అనుమతి కావాలి.. 1978లో ఆఖరిసారిగా తెరిచి లెక్కిం చారు.. 70 రోజుల పాటూ లెక్కించి ఆ జాబితాను సిద్ధం చేశారు. అప్పటి నుంచి మూడేళ్లకోసారి తెరవాలని అనుకున్నారు కానీ మళ్లీ తెరవలేదు. 2018లో కోర్టు, పురావస్తు శాఖ కూడా తెరవాలని చెప్పడంతో ఓ తాళం పోయిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ రత్న భాండార్ 46 సం వత్సరాల తర్వాత తెరిచారు. బయట గది పర్యవేక్షణ ముగించి ఆభర ణాలను అక్కడి నుంచి తీసేసి ఖాళీ చేశారు. లోపల గది తెరిచేం దుకు ప్రయత్నించి ప్రయత్నించి చివరకు విరగ్గొట్టి లోనికి ప్రవేశిం చినట్లు సీఏవో మరోసారి గుర్తు చేశారు. అయితే ఆరోజు సమయం సరిపోవక పోవడంతో ఆభరణాల తరలింపు పక్రియ చేపట్టకుండా ఆపేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మార్గదర్శకాల ప్రకారం బయట, లోపల గదుల్లో ఉన్న ఆభరణాల తరలింపు పూర్తయ్యాక. మర మ్మతుల కోసం భారత పురావస్తు శాఖకి అప్పగిస్తారు. పురావస్తు శాఖ మరమ్మతులు పూర్తి చేసిన తర్వాత.. తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న ఆభరణాలను తిరిగి రత్నభాండాగారంలోకి చేర్చేస్తారు. జగ న్నాథుడి సంపద గురించి ఆలయంలో...జయవిజయుల ద్వారం పక్కన గోడపై ఓ శాసనం ఉంటుంది. 1466లో ఎన్నో దండయాత్రల తర్వాత గజపతి రాజులు అంతులేని సంపద ఆలయానికి తీసుకొచ్చా రని ఆ శాసనంలో ఉంది. ఆ తర్వాత ఎందరో మహారాజులు జగన్నా థుడికి భారీ సంపదను సమకూర్చారు. ఇంకా పూరీ ఆలయంలో అనంతమైన సంపద ఉందని చెబుతూ ఎన్నో శాసనాలున్నాయి. ప్రస్తుతానికి ఆభరణాలు వేరేచోటుకి తరలించి... రత్న భాండాగారం మరమ్మతులు పూర్తయిన తర్వాత తిరిగి ఆభరణాలను అక్కడే భద్రపరచనున్నారు...

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
19.07.2024

నేడు ఆర్‌సీఓఏ క్లబ్‌లో
వైద్య శిబిరం

గోదావరిఖని, జనంసాక్షి సింగరేణి సేవా సమితి ఆర్‌జీ-1 ఏరియా ఆధ్వర్యంలో మాత రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డాక్టర్ విశ్వనాథ మహర్షి, అయుర్వేద స్పెషలిస్టు స్థానికి ఆర్‌సీఓఏ క్లబ్‌లో ఆయుర్వేద మెడికల్ క్యాంపును ఈ నేడు నిర్వహించనున్నట్టు జీఎం చింతల శ్రీనివాస్ తెలిపారు.మెడికల్ క్యాంపులో వివిధ రకాలైన ఆనారోగ్య సమస్యలు, చర్మవ్యాధులు, మోకాళ్ళ నొప్పులు, బిపి, షుగర్, థైరాయిడ్, మలబద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీలా వ్యాధులు ఇంగ్లీష్ మందులచే తక్కువ కాని మొండి వ్యాధులకు కోసం ఈవైద్య శిబిరం నిర్వహిస్తున్నారని జీఎం పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని పారిశ్రామిక ప్రాంత ప్రజలు, సింగరేణి ఉద్యోగస్తులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మంత్రుల పర్యటనకు పటిష్ట బందోబస్తు
పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

సుల్తానాబాద్,జూలై 18(జనంసాక్షి) : శుక్రవారం పోత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండల ల పరిధిలోని కొలనూర్, పెద్దరాత్ పల్లి, కాల్వ శ్రీరాంపూర్ ప్రాంతాలలో రాష్ట్ర మంత్రులు డి.శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి పోన్నం ప్రభాకర్ పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ (ఐజి) తెలిపారు. సీపీ , పెద్దపల్లి కలెక్టర్ శ్రీ శ్రీహర్ష, పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్ తో కలిసి హెలిప్యాడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం,పాలం ఆయిల్ ఫ్యాక్టరీ ఫౌండేషన్ స్టోన్ ప్రాంతం, రెడ్డి ఫంక్షన్ హాల్ లోని పబ్లిక్ మీటింగ్ ప్రాంతాల పరిశీలించి పోలీసు అధికారులతో బందోబస్తు ఏర్పాటు లపై సమీక్షించి అధికారులకు హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్, శిల పలకాల ప్రారంభోత్సవాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు., ముఖ్య అతిథులు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చుడాలని అధికారులకు భద్రతాపరమైన ఆదేశాలు, సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీపీ గజ్జి కృష్ణ తోపాటు సిఐ సుబ్బారెడ్డి ఎస్ఐలు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి
ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): ఆర్థికంగా స్థిరపడ్డవారు పుట్టిన ఊరు, చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని, లక్ష రూపాయల పుస్తకాలు, ఇతర సామగ్రి అందజేయడం ఆనందమని, ఇలాంటి వారికి మద్దతు ఇస్తే భవిష్యత్తులో ఉత్సాహంగా సహాయం చేస్తారని, ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి అన్నారు.కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ వాసి వినయ్ రెడ్డి తన సొంత డబ్బులతో విద్యార్థులకు అందజేస్తున్న లైబ్రరీ గురువారం పుస్తకాలను పంపిణీ చేశారు. వెంకటరమణ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఆర్థికంగా స్థిరపడ్డ వారు పుట్టిన ఊరు, చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన వినయ్ రెడ్డి లక్ష రూపాయల పుస్తకాలు, ఇతర సామగ్రి అందజేయడం ఆనందమని కొనియాడారు. గ్రామ పంచాయతీలకు అనేక మంది దాతలు స్థలాలను విరాళాలు గా ఇచ్చారని వారిని ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సాయిరెడ్డి, దాత చంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పథకాల అమలు

- ఇందులో అధికారుల పాత్రే కీలకం
- గిరిజన సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి
- అధికారులతో సమీక్షలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్

రాజన్న సిరిసిల్లబ్యూరో(జనంసాక్షి) సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం అని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ అన్నారు. గురువారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను జిల్లా కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్టీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలోని ఎస్టి ప్రజలకు తమ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఎక్సైజ్, డి. అర్.డి. ఓ .పంచాయతీ , శాఖల అధికారులు ,రుణాల పై లీడ్ బ్యాంకు మేనేజర్ వివరించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కృషి చేసేందుకు ఎస్టి కమిషన్ పనిచేస్తుందని , గిరిజనులకు ఇబ్బందులు కలిగితే ఎంత వారినైనా శిక్షించే అధికారం కమిషన్ కు ఉందని అన్నారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు గ్రామ స్థాయిలో మండల స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఇక నుంచి కమిషన్ ప్రతి మూడు నెలలకు ఒకసారి క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తుందని, దేశవ్యాప్తంగా వ్యక్తిగతంగా పర్యటిస్తూ గిరిజనుల జీవితాలు పురోగతి కలిగించేందుకు కృషి చేస్తామని అన్నారు. గిరిజన సంక్షేమ వసతి గృహాల స్థితిగతులపై సమీక్షించిన కమిషన్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుందని, అవసరమైన చిన్న చిన్న మరమ్మత్తులు కింది స్థాయిలో చేసుకోవాలని అన్నారు. పంచాయతీరాజ్ శా ఖపై సమీక్షిస్తూ గిరిజనులు అధికంగా ఉన్న గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం అవసరమైన ట్రైనింగులు, గ్రామీణ యోజన పథకం కింద చేపట్టాలని సూచించారు. గిరిజనులకు హక్కుగా రావాల్సిన పోడు పట్టా భూములు అర్హత మేరకు పకడ్బందీగా సర్వే నిర్వహించి పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.అనంతరం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్దన్ ,సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్ ఆయా శాఖల జిలాఅనంతరం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం
గని ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రజాప్రతినిధుల పరామర్శ..

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి ఆర్‌జీ-3 పరిధి ఓసీపీ-2 ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. మృతుల్లో ఉప్పు వెంకటేశ్వర్లు, విద్యాసాగర్ కార్మికులు మృత్యువాత పడ్డారు. మరో ఇద్దరు కార్మికులు గాయాలతో చికిత్స పొందుతున్నారు. గురువారం స్థానిక గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్సపొందు తున్నారు.తెలంగాణ రాష్ట్ర మినిమం వెజ్ బోర్డ్ చైర్మన్ జనక్‌ప్రసాద్, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, మంత్రి శ్రీధర్‌బాబు తమ్ముడు శ్రీనుబాబు ఏరియా హాస్పిటల్‌కు వచ్చారు. అమరులైన కార్మికుల పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఇద్దరు కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ ఘటనకు సింగరేణి యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని, యాజమాన్యం కార్మికులకు రక్షణ కల్పించటంలో పూర్తిగా విఫలమైందన్నారు.ఇదిలా వుంటే సింగరేణిలో యెల్లో కార్డ్, రెడ్ కార్డ్ పేరుతో కార్మికులను తీవ్ర ఒత్తిడికి యాజమాన్యం గురిచేస్తోందని,రేపు హైదరాబాద్‌లో జరిగే సేఫ్టీ సమావేశంలో మాట్లా డుతానని పేర్కొన్నారు.అంతే కాకుండా సీఎండీ బలరాంనాయక్‌తో మాట్లాడానని తెలి పారు .ప్రమాదం గురించి పూర్తి సమాచారం ఇచ్చారని, అలాగే కార్మిక కుటుంబాలను అన్నివిధాల యాజమాన్యం ఆదుకోవాలని, కుటుంబ సభ్యుల సూటబుల్ ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. యాజమాన్యం పరంగా అటు ప్రభుత్వ పరంగా పూర్తి స్థాయిలో సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహరెడ్డి, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి,సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్‌కుమార్ యాదవ్, ఆర్‌జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్‌రెడ్డి, ఆర్‌జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం, ఉయ్యాల కుమారస్వామి, తిరుపతి యాదవ్, గంగాధర్, నాగరాజు, ఉన్నితం, మార్కండేయ, ఐఎన్‌టీయూసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

23 నుంచి శాసనసభ సమావేశాలు

రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పది రోజుల్లో రైతు భరోసా, కొత్త ఆర్‌ఓఆర్ చట్టం, తెలంగాణ లోగో మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుతో పాటు పలు బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో వరుసగా చర్చలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏయే శాఖలకు కేటాయింపులు ఎలా జరపాలనే అంశంపై అధికారులు సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు. దీనికితోడు కేంద్ర బడ్జెట్ తరవతనే బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. కేంద్రం కేటాయింపులను సరిచూసి బడ్జెట్ పెట్టే యోచనలో ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధికే.. రుణమాఫీ డ్రామా

ఇవ్వకుండా అన్నదాతలను గోస పెట్టినందుకా?' అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రుణమాఫీ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు.

గనుల వేలం రద్దు చేయాలంటూ..

- ఏఐటీయూసీ నాయకుల రాజ్‌భవన్ ముట్టడి
- గనుల వేలం సరికాదు: అధ్యక్షుడు
- వాసిరెడ్డి సీతారామయ్య..

గోదావరిఖని, జనంసాక్షి : తెలంగాణలో ఉన్న నూతన బొగ్గు గనులను వేలం వేయకుండా సింగరేణికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఏఐటియుసి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో హైదరాబాద్ రాజ్‌భవన్ ముట్టడికి వెళ్లి డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని గవర్నర్‌కు ఇవ్వడానికి వెళుతున్న సమయంలో హైదరాబాద్ పోలీసులు ఏఐటియుసి నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారు. హైదరాబాద్‌లో ఉన్న వివిధ పోలీసు స్టేషన్ లకు తరలించారని, ఇట్టి అక్రమ అరెస్ట్ లను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి తీవ్రంగా ఖండిస్తుందని ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. ఇట్టి అరెస్టులో దాదాపు 200 వందల మంది నాయకులు, కార్యకర్తలు ఉన్నారని ఆయన తెలిపారు. అరెస్టు అనంతరం ఆయన చిక్కడపల్లి పోలీసు స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సింగరేణి వ్యాప్తంగా ఏఐటియుసి, సిపిఐ దాని ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు సింగరేణి కార్మికులు కలిసి ఈనెల 5 నుంచి తెలం గాణలోని అన్ని జిల్లా కలెక్టర్ ఆఫీస్ ల ముట్ట డి చేసి మెమోరాండం ఇవ్వడం జరిగిందని, అలాగే అన్ని సింగరేణి కార్యాలయాల ముందు ఈ నెల 6 నుంచి 12 వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసించకుండ, ఉదాసీ నంగా వ్యవహరిస్తున్న ఐఎన్టీయూసి నాయకత్వం ఆత్మ విమర్శలు చేసుకోవాలని ఆయన అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి ముందు బ్రిటిష్ వాడి చేతిలో ఉన్న బొగ్గు గనులను నూరు శాతం వాటాలు కొనుగోలు చేసిన నిజాం ప్రభు సింగరేణి ప్రభుత్వ రంగంలో నడిపాడని ఆయన గుర్తు చేశారు.అరెస్టు చేసిన ఏఐటియుసి నాయకులందరిని బేషరతుగా విడుదల చేయాలని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకొని బిజెపి కబంధ హస్తాల నుండి సింగరేణి సంస్థను కాపాడే ప్రక్రియలో భాగస్వామి కావాలని లేని పక్షంలో టిఆర్ఎస్ కు పట్టిన గతి ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీకి కూడా పడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.డి. యూసుప్, ఎస్.బాల్‌రాజ్, నాయకులు ఎల్. ప్రకాశ్, వంగ వెంకట్, ముస్కె సమ్మయ్య, మోటపలుకుల రమేష్, సలేంద్ర సత్యనారాయణ, ఆరెల్లి పోషం, బి.సుదర్శన్, ఎం.ఎ. గౌస్, బి.అన్నారావు, బుర్ర తిరుపతి, రంగు శ్రీనివాస్, ఎస్.తిరుపతి, మిట్ట శంకర్, దొంత సాయన్న, ఎం.వి.ఎస్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి వద్దు.. ఆరోగ్యం ముద్దు

- విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- గోడ ప్రతులు ఆవిష్కరిస్తున్న సీఐ, ఉపాధ్యాయులు

చొప్పదండి(జనంసాక్షి): విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటే మంచి భవిష్యత్తు సిద్ధిస్తుందని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సీఐ ఏ అశోక్ కుమార్ అన్నారు. చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అధ్యక్షతన గంజాయి వద్దు ఆరోగ్యం ముద్దు అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలో చెడు అలవాట్లు ఉండడం వలన వారి జీవితంలో ఎన్నో సంఘటనలు చోటుచేసుకుని జైలు పాలు అవుతున్నారని అన్నారు. గంజాయి మత్తు పదార్థాలను తీసుకోవడం వలన వారి ఆరోగ్యం నశించిపోతుందని అన్నారు. దాని వలన అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని తెలిపారు. మత్తు పదార్థాలను సేవించి పట్టుబడిన వారికి ఆరు నెలల నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిస్తారని విద్యార్థులకు వివరించారు. యువకులు చెడు వ్యసనాలకు బానిసై వారి బతుకును నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళికను ఏర్పాటు చేసుకొని విద్యారంగంలో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మత్తు పానీయాలను సేవించమని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై లక్ష్మణ్, హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, కానిస్టేబుళ్లు అశోక్, అనిల్ ,స్వప్న పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

ఊరూరా అంబరాన్నంటిన రైతురుణమాఫీ సంబరాలు

రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో రైతుల రుణమాఫీ చేసిన సందర్భంగా ఉరూరా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి.జమ్మికుంటలో పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. చొప్పదండిలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ- భూమారెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డిలు రుణమాఫీపై హర్షం వ్యక్తం చేశారు.రుద్రంగిలో ఏకకాలంలో రైతుల రుణమాఫీ చేసిన సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో పెద్ద ఎత్తున రైతులు సంబరాలు నిర్వహించారు. ముస్తాబాద్‌లో సంబరాలు నిర్వహించారు. రైతుల కళ్లలో ఆనందం చూడడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మాజీ జెడ్పిటిసి గుండం నరసయ్య తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు ఆధ్వర్యములో సంబరాలు నిర్వహించారు. దేశంలోనే తొలిసారిగా ఏకకాలం రుణమాఫీ కేవలం సీఎం రేవంత్‌రెడ్డి వల్లే సాధ్యమైందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి.మల్లాపూర్ రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు చేసుకున్నారు. ఎడపల్లిలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సంబరాలు నిర్వహించారు.ఆయన కళ్యాణ లక్ష్మి, శాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కమ్మర్పల్లిలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. బోధన్‌లో అట్టహాసంగా రుణమాఫీ సంబరాలు నిర్వహిచారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సిరిసిల్లలో ఆయన ఆధ్వర్యంలో ఆయన ఆధ్వర్యంలో రుణమాఫీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.మంథనిలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. గుంజపడుగు రైతు వేదిక వద్ద రేవంత్, శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. హుజురాబాద్‌లో రైతురుణమాఫీ సంబరాలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఏకకాలంలో రుణమాఫీపై హర్షం వ్యక్తం చేశారు.మెట్‌పల్లి పట్టణంలో టీపీసీసీ డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు పాల అభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. రుణమాఫీ చారిత్రాత్మక విజయం అని కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రకాష్ రావు అన్నయ్య గౌడ్ దామోదర్ రావు అన్నారు. వారి ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లో రుణమాఫీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇబ్రహీంపట్నంలో రైతు రుణమాఫీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కోరుట్ల నియోజకవర్గ టీపీసీసీ దెలి గేట్ కల్వకుంట్ల సుజిత్ రావు పిలుపు మేరకు సంబరాలు నిర్వహించారు

జగిత్యాలలో..

జమ్మికుంటలో..

ఇబ్రహింపట్నంలో..

సుల్తానాబాద్‌లో..

బోధన్‌లో..

చొప్పదండిలో..

హుజురాబాద్‌లో..

కమ్మర్‌పల్లిలో..

మల్లాపూర్‌లో..

మంథనిలో..

మెట్‌పల్లిలో..

ఎడపల్లిలో..

ముస్తాబాద్‌లో..

రుద్రంగిలో..

సిరిసిల్లలో..

ప్రభుత్వ భూమిని కాపాడాలి తహసిల్దార్‌కు వినతి

జమ్మికుంట, జులై 18 (జనం సాక్షి) జమ్మికుంట పట్టణంలోని సర్వేనెంబర్ 629 లో ఉన్న ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడి నిలువ నీడలేని నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని కోరుతూ జమ్మికుంట తహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజరాబాద్ నియోజక్‌వర్గం ఇంచార్జ్ రాచపల్లి సాగర్. ఈ సందర్భంగా రాచపల్లి సాగర్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని సర్వే నెంబర్ 629లో ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేటు వ్యక్తి ఆక్రమించుకొని కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దర్జాగా తిరు గుతుంటే అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ భూములు కాపాడాలని లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు నరేష్, జిల్లా కార్యదర్శి సతీష్ తరుణ్, వంశీ రజిని కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

యూపీలో పట్టాలు తప్పిన ఎక్స్‌ప్రెస్ రైలు

లక్నో(జనంసాక్షి): మరోరైలు పట్టాలు తప్పింది. ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో చండీగఢ్- డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. గురువారం మధ్యాహ్నం 2.35 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మృతిచెందగా.. దాదాపు 20 మందికి పైగా గాయపడినట్లు యూపీ ఉపముఖ్యమంత్రి బ్రజేశ్ పాథక్ తెలిపారు. ఈ రైలు బుధవారం రాత్రి చండీగఢ్ స్టేషన్ నుంచి అస్సాంలోని డిబ్రూగఢ్‌కు బయల్దేరింది. గురువారం మధ్యాహ్నం యూపీలోని ఝులాహి రైల్వే స్టేషన్‌కు కొన్ని కిలోమీటర్ల దూరంలో ప్రమాదానికి గురైంది. నాలుగు ఏసీ బోగీలు సహా 12 బోగీలు పట్టాలు తప్పాయి. ఒక పక్కకు ఒరిగిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.సమాచారమందుకున్న స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 15 అంబులెన్స్‌లు, మెడికల్ బృందాన్ని సిద్ధంగా ఉంచారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం గురించి తెలియగానే యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంబంధిత యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఐసీసీ చైర్మన్‌గా జై షా.. బీసీసీఐ అధ్యక్ష పదవికి లైన్ క్లియర్!

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కార్యదర్శి జై షా.. అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి (ఐసీసీ) ఛైర్మన్‌గా పదవి చేపడతాడా? అని ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. శుక్రవారం (జులై 19) కొలంబోలో జరగనున్న ఐసీసీ వార్షిక సమావేశం (ఏజీఎం)లో ఈ విషయంపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. జులై 19 నుంచి 22 వరకు ఐసీసీ సమావేశాలు జరగనున్నాయి. ఐసీసీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌లో మూడు స్థానాలకు వార్షిక సమావేశాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అలానే ఐసీసీ కొత్త ఛైర్మన్ గురించి, ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్‌కు భారత్ వెళ్తుందా? అనే విషయాలపై చర్చ సాగనుంది.ప్రస్తుతం న్యూజిలాండ్‌కు చెందిన గ్రెగ్ బార్క్‌లే ఐసీసీ ఛైర్మన్‌గా ఉన్నారు. 2025 వరకు అయనను కొనసాగించే అవకాశాలు లేకపోలేదు. ఒకవేళ జై షా పోటీ చేస్తే ఏకగ్రీవంగా ఎన్నికవుతాడు. జై షా ఐసీసీ ఛైర్మన్ అయితే.. బీసీసీఐ అధ్యక్ష పదవికి లైన్ క్లియర్ అవుతుంది. బీసీసీఐ రూల్స్ ప్రకారం.. ఓ వ్యక్తి 6 ఏళ్ల పాటు మాత్రమే వరుసగా పదవిలో కొనసాగే ఛాన్స్ ఉంది. ఇప్పటికే చాలా ఏళ్లుగా బీసీసీఐ కార్యదర్శిగా ఉంటున్నారు. కాబట్టి జై షా తప్పక విరామం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సమయంలో ఐసీసీ ఛైర్మన్‌గా జై షా బాధ్యతలు అందుకుంటే.. 2028లో బీసీసీఐ అధ్యక్ష పదవి అందుకోవడానికి అతనికి లైన్ క్లియర్ అవుతుంది. ఐసీసీ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించిన అనుభవం కారణంగా జై షాకు పోటీ కూడా ఉండదనే చెప్పాలి.

ఫీల్డ్‌లోకి దిగకముందే గౌతమ్ గంభీర్ మార్క్

టీమిండియా వదిలేసిన టాలెంటెడ్ బౌలర్‌ను దించనున్న గంభీర్!

టీమిండియా హెడ్ కోచ్‌గా ఇంకా పూర్తి స్థాయిలో బాధ్యతలు తీసుకుని ఫీల్డ్‌లోకి దిగకముందే గౌతమ్ గంభీర్ తన మార్క్ చూపిస్తున్నాడు. ఈ నెల 27 నుంచి శ్రీలంకతో ప్రారంభం అయ్యే టీ20 సిరీస్‌తో గంభీర్ హెడ్ కోచ్‌గా ఛార్జ్ తీసుకోనున్నాడు. శ్రీలంకతో మూడు టీ20 సిరీస్‌తో పాటు మూడు వన్డేలు ఆడనుంది భారత జట్టు. ఈ సిరీస్‌ల కోసం నేడో రేపో జట్లను ప్రకటించనున్నారు సెలెక్టర్లు. అయితే.. ఈ ఎంపికలో కూడా గంభీర్ తన ముద్ర చూపించాలని భావిస్తున్నాడు. అందుకోసం ఓ టాలెంటెడ్ బౌలర్‌ను తిరిగిర టీమిండియాలోకి తేవాలని భావిస్తున్నాడు. దాదాపు మూడేళ్ల నుంచి టీమిండియాకు దూరంగా ఉన్న ఓ యంగ్ బౌలర్‌ను తిరిగి తీసుకొచ్చే ప్లాన్‌లో గంభీర్ ఉన్నట్లు తెలుస్తోంది. మూడేళ్ల క్రితం అంటే 2021లో శ్రీలంకతోనే చివరి సారి ఆడిన యువ బౌలర్ నవ్‌దీప్ సైనిని మళ్లీ టీమిండియాలోకి తీసుకోవాలని సెలెక్టర్లు గంభీర్ సూచన చేసినట్లు సమాచారం. జట్టు స్పీడ్ బౌలింగ్ స్ట్రెంత్ పెంచేందుకే గంభీర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే.. సైనిని టీ20 జట్టులోకి తీసుకుంటే.. మొహమ్మద్ సిరాజ్‌ను పక్కనపెట్టి.. కేవలం వన్డేలకు పరిమితం చేసే అవకాశం ఉంది. బుమ్రా, అర్షదీప్ సింగ్ ప్రస్తుతం టీ20ల్లో బెస్ట్ బౌలర్లుగా ఉన్నారు. షమీ రీఎంట్రీ ఇస్తే అతన్ని కూడా కదిపే ఛాన్స్ లేదు. ఇక మిగిలింది సిరాజ్ మాత్రమే. వన్డేల్లో సిరాజ్‌కు అద్భుతమైన ట్రాక్ రికార్డ్ ఉంది. కానీ, టీ20ల్లో మాత్రం సిరాజ్‌కు అంత గొప్ప స్టాట్స్ లేవు. పైగా సిరాజ్‌కు సైని మంచి రీప్లేస్‌మెంట్ అవుతాడు. ఇద్దరు రైట్‌ఆర్మ్ పేసర్లే, వేగంగా కూడా దాదాపు ఒకే విధంగా ఉంటుంది. అయితే.. సిరాజ్ కంటే టీ20లకు సైని అయితే బెటర్ అని గంభీర్ భావిస్తున్న నేపథ్యంలోనే అతనికి మూడేళ్ల తర్వాత టీమిండియాలో చోటు దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. టీమిండియా తరఫున 2 టెస్టులో 4 వికెట్లు, 8 వన్డేల్లో 6 వికెట్లు, 11 టీ20ల్లో 13 వికెట్లు పడగొట్టాడు సైని. హర్యానాకు చెందిన ఈ బౌలర్ ఐపీఎల్‌లో ఢిల్లీకి ఆడాడు. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ టీమ్‌లో ఉన్నాడు. ఈ ఏడాది అతనికి ఐపీఎల్‌లో ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడే అవకాశం రాలేదు. ఐపీఎల్ 2023, 2022లో కూడా పెద్దగా ప్రభావం చూపలేదు. అయినా కూడా గంభీర్ అతనిపై చాలా నమ్మకం పెట్టుకున్నాడు. మరి సైనిని తిరిగి టీమ్‌లోకి తీసుకురావాలనే గంభీర్ ఆలోచనపై మీ అభిప్రాయాలను కామెంట్ల రూపంలో తెలియజేయండి.



గిల్‌తో పెళ్లిపై క్లారిటీ ఇచ్చిన బ్యూటీ!

క్రికెట్‌కు సినిమా రంగానికి అవినాభావ సంబంధం ఉంది. చాలా మంది స్టార్ క్రికెటర్లు హీరోయిన్స్ ను పెళ్లి చేసుకున్న విషయం మనకు తెలియనిది కాదు. విరాట్ కోహ్లీ-అనుష్క శర్మ ఇందుకు చక్కటి ఉదాహరణ. ఇక పలానా క్రికెటర్లు, పలానా హీరోయిన్స్‌తో రిలేషన్ షిప్‌లో ఉన్నారని ఎన్నో వార్తలు మనం వింటూనే ఉంటాం. టీమిండియా స్టార్ శుబ్ మన్ గిల్ గురించి రోజూ ఏదో ఒక వార్త వింటూనే ఉంటాం. కొన్ని రోజుల క్రితం ఓ హీరోయిన్‌తో శుబ్ మన్ గిల్ పెళ్లి జరగబోతుందనే వార్త వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. తాజాగా గిల్‌తో పెళ్లిపై క్లారిటీ ఇచ్చింది ఆ బ్యూటీ. పూర్తి వివరాల్లోకి వెళితే.. శుబ్ మన్ గిల్.. టీమిండియాలోకి వచ్చిన అతి కొద్ది కాలంలోనే అద్భుతమైన క్రికెటర్ గా గుర్తింపు సంపాదించుకున్నాడు. అలాగే జట్టులో స్థానం సుస్థిరం చేసుకున్నాడు. ఆటతో ఎంత పేరు తెచ్చుకున్నాడో.. ప్రేమ వ్యవహారాల్లో కూడా అంతే పేరు తెచ్చుకున్నాడు. సారా టెండుల్కర్‌తో పాటుగా ఓ హీరోయిన్‌తో రిలేషన్‌లో ఉన్నట్లు న్యూస్ వైరల్ అయిన విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు ఏకంగా సీరియల్ హీరోయిన్‌తో డిసెంబర్‌లో పెళ్లి పీటలెక్కబోతున్నాడన్న వార్త హాట్ టాపిక్‌గా మారింది. ఆ హీరోయిన్ పేరి రిద్దిమా పండిట్. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చింది. రిద్ధిమా పండిట్ మాట్లాడుతూ..'శుబ్ మన్ గిల్‌కు నాకు ఎలాంటి సంబంధం లేదు. అతడొక గొప్ప స్పోర్ట్స్ పర్సన్ అని నాకు తెలుసు. అంతే తప్ప నాకు అతడి గురించి ఇంకేం తెలీదు. ఒకవేళ గిల్‌ని కలిస్తే ఈ రూమర్ గురించి చెప్పి నవ్వుకుంటాము. గిల్ చాలా క్యూట్‌గా ఉంటాడు. అయితే పెళ్లి వార్తల్లో ఎలాంటి నిజం లేదు' అంటూ పెళ్లి రూమర్లపై క్లారిటీ ఇచ్చింది ఈ బ్యూటీ. కాగా.. గతంలో సచిన్ కూతురు సారా టెండుల్కర్, హీరోయిన్ సారా అలీఖాన్ లతో డేటింగ్ చేసినట్లు న్యూస్ వైరల్‌గా మారింది.

పేస్‌ను రాబట్టడం చాలా కష్టం

పీఎల్‌తో వెలుగులోకి వచ్చిన స్పీడ్ బౌలర్ ఉమ్రాన్ మాలిక్. నిలకడగా 145ం వేస్తూనే మెగా లీగ్‌లో అత్యధికంగా 157 కి.మీ. వేగాన్ని తాకాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ 156 కి.మీ. మార్క్‌కు చేరాడు. మూడేళ్ల కిందట ఐపీఎల్‌లోకి అడుగుపెట్టిన అతడికి 2022 సీజన్ బ్రేక్ ఇచ్చింది. 14 మ్యాచుల్లో 22 వికెట్లు తీసి సత్తా చాటాడు. అతడి పేస్ దెబ్బకు స్టార్ బ్యాటర్లు సైతం కంగుతిన్నారు. కానీ, ఆ తర్వాత లెంగ్త్‌ను కోల్పోవడంతో భారీగా పరుగులు సమర్పించుకున్న ఉమ్రాన్ జట్టులో స్థానాన్ని చేజార్చుకున్నాడు. భారత్ తరఫున ఎంపికైనప్పటికీ చోటును నిలబెట్టుకోలేదు. అతడి బౌలింగ్ ప్రదర్శన దారుణంగా పడిపోవడానికి కారణాలను భారత మాజీ బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రే విశ్లేషించాడు. "పేస్‌ను రాబట్టడం చాలా కష్టం. సహజసిద్ధంగా ఉమ్రాన్‌కు (అది అలవడింది. ఇలాంటి అరుదైన ప్రతిభకు సాన బెట్టాల్సిన అవసరం ఉంది. నిలకడగా 145 - 148 కి.మీ. వేగంతో బంతులేయడం చాలా కష్టం. కొందరు అంటున్నట్లు స్పీడ్ గన్ 160 కి.మీ. వరకు ఉంటుందంటే నమ్మను కానీ అతడికి బలం పేస్. చాలా వేగంగా పిచ్‌పై బంతిని సంధిస్తాడు. నిలకడగా అదే స్పీడ్‌తో బంతులేయడం అద్భుతం. కానీ, అతడు దానిని ఎలా సద్వినియోగం చేసుకుంటున్నాడనేది ముఖ్యం.

గంభీర్‌పై బీసీసీఐకి రోహిత్, కోహ్లీ ఫిర్యాదు

టీమిండియా కొత్త కోచ్ గంభీర్‌కు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ బిగ్ షాక్ ఇచ్చారని సమాచారం. కోచ్‌గా బాధ్యతలు చేపట్టే ముందు భారత క్రికెట్ నియంత్రణ మండలి నుంచి గంభీర్ ఆదనపు అధికారాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అతను జట్టు ఎంపికలో అధిక జోక్యం చేసుకుంటున్నట్లు అర్థమవుతుంది. ఇప్పటికే టీ20 ఫార్మాట్‌లో రోహిత్ శర్మ వారసుడిగా సూర్య కుమార్ యాదవ్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యాను ఆటగాడిగానే కొనసాగించాలని గంభీర్ నిర్ణయించినట్లు నేషనల్ మీడియా కోడై కూస్తోంది. శ్రీలంక పర్యటనలో టీమిండియా మూడు టీ20లతో పాటు మూడు వన్డేలు ఆడనుంది. ఈ పర్యటన నుంచి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బూమ్రాలకు విశ్రాంతి ఇవ్వాలని సెలక్టర్లు భావిస్తున్నారు. అయితే శ్రీలంకతో వన్డే సిరీస్ కు సీనియర్ ఆటగాళ్ళంతా అందుబాటులో ఉండాలని గంభీర్. సెలెక్టర్లను కోరినట్లు వార్తలు వచ్చాయి. అంతేకాకుండా హోమ్ సీజన్ కు ముందు అతను ఎన్సీఏ వేదికగా ప్రాక్టీస్ క్యాంప్ నిర్వహించాలనుకుంటున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అయితే.. తాము శ్రీలంక టూర్‌కు వెళ్లబోమని.. గంభీర్ పై బీసీసీఐకి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఫిర్యాదు చేశారట.

నన్ను వెనకుండి నడిపించారు: దూబె

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ తనకు చాలా మద్దతు ఇచ్చారని టీమిండియా యువ ఆటగాడు శివమ్ దూబె తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2024లో ప్రతి మ్యాచ్ నుంచి ఎంతో నేర్చుకున్నానని, జట్టులోని సహచరులు అండగా నిలిచారన్నాడు. టీ20 ప్రపంచకప్ భారత జట్టు గెలవడంతో తన పాత్ర ఉండటం ఎంతో గర్వంగా ఫీలవుతున్నా అని దూబె చెప్పుకొచ్చాడు. పొట్టి టోర్నీలో దూబె 8 మ్యాచుల్లో 133 పరుగులు చేశాడు. ఫైనల్ మ్యాచ్‌లో కీలక సమయంలో 16 బంతుల్లోనే 27 పరుగులు చేశాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో శివమ్ దూబె మాట్లాడుతూ... 'టీ20 ప్రపంచకప్ ప్రయాణం చాలా బాగుంది. ఫైనల్ మ్యాచ్ అత్యంత కఠిన సవాల్ అని చెప్పాలి. జట్టు విజయంలో నా పాత్ర ఉండటం గర్వంగా ఫీలవుతున్నా. మెగా టోర్నీలో ప్రతి మ్యాచ్ నుంచి ఎంతో నేర్చుకున్నా. సహచరులు అండగా నిలిచారు. అభిమానులు నిరంతరం ఉత్తేజపరిచారు. ఫైనల్ మ్యాచ్లో జట్టు కోసం నా అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించే అవకాశం దక్కింది.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

- అనంతపద్మ నాభ స్వామి సాక్షిగా 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతాం
- మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలి
- నియోజకవర్గ రైతుల తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు
- రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాబిషేకం
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు జులై 18(జనంసాక్షి) : దేశానికి అన్నం పెట్టే రైతన్న సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని లక్ష రుపాయల రుణమాఫీ చేయడం కాంగ్రెస్ పార్టీకే దక్కిందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. రుణమాఫీ తోలివిడతలో బాగంగా గురువారం తాండూరు పట్టణం అంబేద్కర్ చౌక్ లో అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌకు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో నే రైతులకు మేలు జరిగిందన్నారు. రైతును రాజుగా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నా రు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా మన్నారు .రైతుకల్లలో ఆనందం చూడడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడం చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడే రోజు అని కొనియాడా రు. కాంగ్రెస్ పార్టీ హయాంలో నే రైతురుణమాపి ప్రారంబించడం జరిగిందని గుర్తు చేశారు.బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత గతపాలకులదే అన్నారు. టిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో 10లక్షల కోట్ల అప్పు చేశారని పై విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందన్నారు. అనంత పద్మనాభ స్వామి సాక్షిగా రెండు లక్షరుపాయల రుణమాఫీ చేసి తీరుతామన్నారు. లేనిపక్షంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తామన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తామని ప్రకటించారు. అగస్టు 15లోగా రుణమాఫి చేస్తా మని...రాజీనామాకు సిద్ధమాఅని సవాలు సవాలు విసిరారు.చేప్పన హామీలు కచ్చితంగా నేరవేరుస్తా మన్నారు. నియోజకవర్గ రైతుల తరుపున ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్. బిజేపి నాయకులపై ఎమ్మెల్యే మండిపడ్డా రు. లేనిపోని ఆరోపణలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, మున్సి పల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి, సీనీయర్ నాయకులు కరణం పురుషోత్తంరావు, డాక్టర్ సంపత్ కుమార్, మార్కెట్ కమిటి చైర్మన్ సాయి పూర్ బాల్ రెడ్డి ,సీనీయర్ నాయకులు ఉత్తమ్ చంద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీగౌడ్, పట్టణ అధ్యక్షులు హబీబ్ లాల, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, రాము, బొంబీనా, మాజీ కౌన్సిలర్ జుబేర్ లాల, మహిళ నాయ కురాలు గాజుల మాధవి, నాయకులు బంటు వేణుగోపాల్, రాము, జిలాని, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

యేసయ్య ఏమిటయ్యా ఈ వేధింపులు..!!

- జీతం సొమ్ము నొక్కే ప్రయత్నం
- ఏడాదిగా జీతం లేని 12 మంది కార్మికులు
- రెండేళ్లుగా యూనిఫామ్ సబ్బు నూనెల కట్
- వికారాబాద్ మున్సిపల్ కార్మికులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

వికారాబాద్ జిల్లా బ్యూరో జూలై 18 (జనం సాక్షి): రాత్రింబవళ్లు రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి పని చేస్తే.. నెలసరి జీతం వచ్చేసరికి జీతంలో కోత. లంచం ఇస్తే కానీ పూర్తి జీతం ఇవ్వాలని హెల్త్ ఇన్స్పెక్టర్ల వేధింపులు. వారి వేధింపులు భరించలేక మునిసిపల్ కార్మికులు జిల్లా కలెక్టర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న హెల్త్ ఇన్స్పెక్టర్ ఏసుదాస్ మున్సిపల్ కార్మికుల జీవితంలో కోత విధిస్తానని లంచం ఇస్తే కానీ పూర్తి జీతాన్ని ఇవ్వనని మున్సిపల్ కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారు గత ఆరు నెలలుగా మున్సిపల్ కార్మికులు హెల్త్ ఇన్స్పెక్టర్ ఏసుదాస్ కు జీవితంలో ఎంతో కొంత లంచం ముట్ట చెప్పి కాలం గడుపుకుంటూ వచ్చారు ఇటీవల ఆయన లంచం డిమాండ్ పెరగడంతో మున్సిపల్ కార్మికులంతా కలిసి వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు హెల్త్ ఇన్స్పెక్టర్ ఏసుదాస్ అవినీతిపై వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా మున్సిపల్ యూనియన్ సిఐటియు అధ్యక్షుడు మైపాల్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు అధికారులు రోజు రెండు పూటలా డ్యూటీ వేస్తున్న కారణంగా వారు సకాలంలో భోజనాలు చేయలేకపోతున్నారని ఆరోపించారు రెండు పూటలా డ్యూటీలు వేయడం కారణంగా వారు ఇంటికి చేరి భోజనం చేయడానికి వెళ్లి రావడం వలన రవాణా ఖర్చు అవుతుందని దీని కారణంగా నెలసరి వచ్చే జీవితంలో బాగా ఖర్చు కరిగిపోతుందని అన్నారు కార్మికులకు రోజుకు ఒక పూట మాత్రమే డ్యూటీలు వేయాలని ఆయన కోరారు గత రెండు సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులకు యూనిఫామ్ లు సబ్బులు నూనెలు బూట్లు ఇవ్వడం లేదని దీని కారణంగా వర్షాకాలం తో పాటు చలికాలంలో కార్మికులు అంటు రోగాల బారిన పడి ఆసుపత్రిపాలవుతున్నారని అన్నారు కార్మికులు ఆసుపత్రి పాలు అయితే అధికారుల స్పందించిన దాఖలాలు లేవని అన్నారు వెంటనే కార్మికులకు పెండింగ్ లో ఉన్న సబ్బులు నూనెలు బూట్లు యూనిఫాంలు చేయాలని కోరారు అంతేకాకుండా గత ఏడాదిగా 12 మంది కార్మికులకు జీతభత్యాలు చెల్లించలేదని వారికి వెంటనే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు బహిరంగ మార్కెట్లో ధరలు పెరుగుతున్న కారణంగా ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచాలని ఆయన కోరారు అంతే కాకుండా 20 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు శంకర్ జ్యోతి సామెల్ లక్ష్మమ్మ రాములు అనంతయ్య శంకరమ్మ సాయి లక్ష్మి విజయ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

గ్రామ గ్రామాన రైతు రుణమాఫీ పండగ

మర్పల్లి జూలై 18 (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు రెండు లక్షల రుణ మాఫీ ఇచ్చిన హామీ పథకంలో భాగంగా గురువారం ఏకకాలంలో లక్ష రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ యాదవ్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని గ్రామాలలో పాటు, మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట నాయకు లు, కార్యకర్తలు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రైతు రుణమాఫీ సందర్భంగా మండల పరిధిలోని పట్లూర్ రైతు వేదికలో ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారు లు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ రుణమాఫీకి శ్రీకారం తెలంగాణ రైతాంగానికి ఆనందదాయకం

- రైతు రుణమాఫీ హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు,రైతులు
- రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

కోడంగల్ జులై18(జనం సాక్షి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి విడుతగా రూ.లక్షలోపు రైతురుణ మాఫీ విడుదల చేయడంతో కోడంగల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కాంగ్రెస్ శ్రేణులు రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీకీ శ్రీకారం చుట్టడం తెలంగాణ రైతంగంలో ఆనందదాయకంగా ఉందన్నారు. గత పదేళ్ల పాలనలో రుణమాఫీ చేస్తామని అనేకసార్లు హామీలిచ్చిన కేసీఆర్ రుణమాఫీ చేయడంలో రైతులు విఫలమయ్యారనీ, రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీకి సాటిలేదని ఆ ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని పేర్కొన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని, మాటకు కట్టుబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.రైతు రుణమాఫీ పూర్తయిన తర్వాత మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా కు సిద్ధంగా ఉండాలని గత కొన్ని రోజుల కిందట కాంగ్రెస్ ఆరుగ్యారంటీల పై చేసిన సవాలు ను గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, పిసిసి మెంబర్ ఎండి యుసుప్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కృష్ణంరాజు, పట్టణ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము,పట్టణ అధ్యక్షుడు నయ్యీం,కౌన్సిలర్ శంకర్ నాయక్, ఎస్టి సెల్ అధ్యక్షుడు తార్యా నాయక్,పిఏసిఎస్ ఛైర్మన్ శివకుమార్,సీనియర్ నాయకులు సోమశేఖర్,గోడల రాంరెడ్డి, మాజీ సర్పంచ్లు అంజాద్, బాల్ రెడ్డి,సాయిలు,ఎస్ఎం గౌసన్, బి.రాములు, బస్వరాజు, జి.రాము, కృష్ణం రాజు,అశ్వక్,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కీసర రైతు వేదికలో రుణమాఫీ రైతులతో సంబురాలు

- హాజరైన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జులై 18 (జనంసాక్షి) రైతు రుణమాఫీ-2024 నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల తో సంబురాలు జరుపుకుంటూ భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో కీసర మండలం మార్కెట్ కమిటీలో గల రైతు వేదిక నుండి మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్, జిల్లా వ్యవసాయ అధికారులు, బ్యాంక్ అధికారులు, వ్యవసాయ సహకార సంఘం సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

వనమహోత్సవం పాల్గొన్న కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 18 (జనంసాక్షి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పిలుపునిచ్చారు. గురువారం వన మహోత్సవం లో భాగంగా శామీర్ పేట మండలం అలియాబాద్ లోని మార్కెట్ కమిటీ ఆవరణలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి మేరీ రేఖ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
19 జూలై 2024

సింగరేణి పరీక్షలకు సర్వం సిద్ధం

- మొదలు కానున్న కంప్యూటర్ బేస్డు పరీక్షలు
- 272 ఎక్స్టర్నల్ పోస్టులకు 18,665 మంది పోట
- తొలిసారిగా కంప్యూటర్ బేస్డు పరీక్షలు
- హైదరాబాద్ లో 12 కేంద్రాల్లో పకడ్బందీగా పరీక్షలు
- నిర్వహణకు ఏర్పాట్లు
- పరీక్షకు ముందు, తర్వాత అభ్యర్థుల బయోమెట్రిక్ నమోదు
- అర గంట ముందే పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేత
- మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి
- సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

సింగరేణి సంస్థలో గత మార్చి నెల 1 వ తేదీన విడుదల చేసిన ఉద్యోగ ప్రకటనలో భాగంగా మొత్తం 10 కేటగిరీలలో 272 ఎక్స్టర్నల్ పోస్టుల భర్తీకి హైదరాబాద్ కేంద్రంగా ఈనెల 20, 21వ తేదీల్లో పరీక్షలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 18,665 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లను జారీ చేసినట్లు వెల్లడించారు. అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలన్న ఉద్దేశంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత పరీక్షలను(సీబీటీ) నిర్వహిస్తున్నట్లు వివరించారు. పోటీ పరీక్షల నిర్వహణలో విశేష అనుభవం ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఈడిసిఐఎల్ వారి ఆధ్వర్యంలో పరీక్షలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం హైదరాబాద్ జంట నగరాల్లో 12 పరీక్ష సెంటర్లలో ఈ పరీక్షలను నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మోసగాళ్ల వలలో పడొద్దని, శ్రమను నమ్ముకొని పరీక్షలో విజయం సాధించాలని సూచించారు. ఎవరైనా మాయమాటలు చెప్పి మోసగించాలని చూస్తే వారి వివరాలను కంపెనీ విజిలెన్స్ విభాగం, పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యం అభ్యర్థులకు ప్రత్యేక సూచనలు జారీ చేసింది. అభ్యర్థులు ఒకరోజు ముందే తమ సెంటర్లు ఎక్కడ ఉన్నాయి అనేది తెలుసుకోవాలన్నారు. పరీక్షకు గంటన్నర ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పరీక్షా కేంద్రం గేట్లు మూసివేయబడతాయని తెలిపారు. అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డుతో పాటు ఏదేని ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటోలు తీసుకురావాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో బయోమెట్రిక్ విధానంలో అభ్యర్థుల పరీక్షకు ముందు, తర్వాత వారి బయోమెట్రిక్ వివరాలు సేకరిస్తామని, అడ్మిట్ కార్డులో తెలిపిన సూచనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదని, అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డులు డౌన్ లోడ్ చేసుకోవడంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తినట్లైతే హెల్ప్ డెస్క్ నెం. 08744-249992 ను సంప్రదించవవచ్చని తెలిపారు.

వాట్సప్‌లో వచ్చే ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేయొద్దు

- సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ నూకల వేణుగోపాల్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 18 (జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్థులు ఏదో బ్యాంకు పేరిట వాట్సాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు, పిక్చర్ బ్యాంకు లోగో తో వాట్స్ యాప్ లో ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారని, వాటిని ఓపెన్ చేయొద్దని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ నూకల వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. దీన్ని యాక్సెప్ట్ చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్‌లోకి వెళుతుందని, మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్తుందని, దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే, ఫోన్ పే, యూపీఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారని, ట్రేండింగ్‌లో వున్న టాపిక్ ద్వారా ఏపీకే ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారని తెలిపారు. అందరికి మనవి చేసేది ఏమంటే ఏదయినా ఏపీకే ఫైల్స్ వస్తే ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదని తెలిపారు. వాట్సప్ పనిచేయకుంటే వెంటనే రీ-ఇంస్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్‌లో రిపోర్ట్ చేయాలని, ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930కి కాల్ చేయాలని, www.cybercrime.gov.inలో రిపోర్ట్ కూడా చేయొచ్చని తెలిపారు.

పెద్దవాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు

- వరదలో చిక్కుకున్న 20మంది కూలీలు

భద్రాద్రి కొత్తగూడెం, జూలై18 (జనంసాక్షి) : రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం పరిధిలోని పెద్దవాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. అధికారులు గేట్లు ఎత్తివేయడంతో ప్రాజెక్టు దిగువ భాగంలో ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరిగిపోయింది. దీంతో భద్రాద్రి కొత్తగూడెంలోని నారాయణపురం వద్ద 20 మంది కూలీలు వరదలో చిక్కుకున్నారు. సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. బాధితులను రక్షించేందుకు సీఎంవోతో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సంప్రదింపులు జరిపారు. హెలికాప్టర్ ద్వారా బాధితుల్ని రక్షించాలని ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం, రెస్క్యూ టీమ్ సహాయ చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల సూచించారు. గురువారం తెల్లవారుజాము నుంచి భద్రాచలం, బూర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో ఎడతెరపిలేకుండా వానకురుస్తున్నది. దీంతో భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం 21 అడుగులకు చేరింది. చర్ల వద్ద రహదారి పైకి నీరు చేరడంతో రాకపోలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. విద్యుత్ సరఫరా స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారిపై పైకి మూడు అడుగుల మేర వర్షం నీరు చేరడటంతో భద్రాచలం నుంచి దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రాష్ట్రంలో మరో మూడు రోజులు భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షాలు పడే సమసమయ్యంలో చెట్ల కింద ఉండకూడదని, అవసరమైతే తప్పా బయటకు వెళ్లొద్దన్నారు. భారీ వర్షాలతో సత్తుపల్లిలోని జేవీఆర్, కిష్టారం గనుల్లో 15 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. సింగరేణి జీకేలో 5 ఓపెన్‌కాస్ట్ గనుల్లో వెయ్యి టన్నులు, ఇల్లందు, కోయగూడెం ఓపెన్‌కాస్టుల్లో 6 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది.

రూ.లక్ష రుణమాఫీలో అందోల్‌దే అగ్రభాగం

- రెండు, మూడు స్థానాల్లో హుస్నాబాద్, కల్వకుర్తి నియోజకవర్గాలు

హైదరాబాద్, జూలై 18 (జనంసాక్షి) : రూ.లక్ష రుణమాఫీలో రాష్ట్రంలో మొదటి స్థానంలో అందోల్ నియోజకవర్గం నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో హుస్నాబాద్, కల్వకుర్తి రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నాయి. రూ.రెండు లక్షల రుణమాఫీలో భాగంగా మొదటి విడతలో రూ.లక్ష వరకు రుణాలను రాష్ట్ర ప్రభుత్వం గురువారం మాఫీ చేసింది. రాష్ట్రంలోని 110 నియోజకవర్గాల పరిధిలోని (9 నగర నియోజకవర్గాల్లో రైతు రుణాలు లేవు) 10,84,050 రైతు కుటుంబాలకు చెందిన 11,50,193 మంది రైతుల రుణ ఖాతాల్లో రూ.6,098.93 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. దీంతో ఆ కుటుంబాలన్నీ రుణవిముక్తం అయ్యాయి. రుణమాఫీ జరిగిన 110 నియోజకవర్గాల్లో అత్యధికంగా అందోల్ నియోజకవర్గంలో 19,186 రైతు కుటుంబాలకు చెందిన 20,216 మంది రైతులకు చెందిన రూ.107.83 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గంలో 18,101 రైతు కుటుంబాలకు చెందిన 18,907 మంది రైతులకు చెందిన రూ.106.74 కోట్లు, కల్వకుర్తి నియోజకవర్గంలో 17,270 రైతు కుటుంబాలకు చెందిన 18,196 మంది రైతులకు చెందిన రూ.103.02 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి.

చేపలవేటకు వెళ్లిన వారిపై పిడుగు

- ఇద్దరు యువకుల మృతి

భద్రాద్రి కొత్తగూడెం, జూలై18 (జనంసాక్షి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. చేపల వేటకు వెళ్లిన ఇద్దరు యువకులపై పిడుగు పడడంతో వారిద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు దమ్మపేట మండలం జమేదార్ బంజర్ గ్రామ చెరువులో చేపలు పడుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. యువకుల మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాలో విస్తారంగా కురుస్తున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీ వర్షం కురిసింది. భద్రాచలంలోని చర్ల వద్ద రహదారి పైకి నీరు చేరడంతో రాకపోలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. విద్యుత్ సరఫరా స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు జలమ యమయ్యాయి. ప్రధాన రహదారిపై పైకి మూడు అడుగుల మేర వర్షం నీరు చేరడటంతో చర్ల, దుమ్ము గూడెం మండలాల ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో మరో మూడు రోజులు భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షాలు పడే సమసమయ్యంలో చెట్ల కింద ఉండకూడదని, అవసరమైతే తప్పా బయటకు వెళ్లొద్దన్నారు.

లాయర్‌తో సమాధానమిచ్చిన రాజ్‌తరుణ్

- వ్యక్తిగతంగా హాజరు కాలేనని వెల్లడి
- మరోమారు నోటీసులు ఇచ్చే యోచనలో పోలీసులు

హైదరాబాద్, జూలై18 (జనంసాక్షి) : టాలీవుడ్ నటుడు రాజ్ తరుణ్ తన న్యాయవాది ద్వారా పోలీసులకు సమాధానం ఇచ్చారు. గురువారం పోలీసులు ఎదుట హాజరు కావాలన్న నోటీసులకు లాయర్ ద్వారా సమాధానం పంపారు. తాను అందుబాటులో లేనని విచారణకు హాజరు కాలేనని రాజ్ తరుణ్ తెలిపారు. కాగా వ్యక్తి గతంగా రాజ్ తరుణ్‌ను విచారణ చేయాలనుకుంటున్న పోలీసులు.. మరోసారి నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాల్లో రాజ్ తరుణ్ ప్రేమ..పెళ్లి వ్యవహారం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. నటి లావణ్య.. నటుడు రాజ్ తరుణ్, నటి మాల్వీ మల్హోత్ర, ఆమె సోదరుడిపై నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో రాజ్‌తరుణ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. గురువారం తమ ఎదుట విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా తెలుగు రాష్ట్రాల్లో, టాలీవుడ్ ఇండస్ట్రీలో పెను సంచలనం సృష్టిస్తున్న హీరో రాజ్ తరుణ్.. హీరోయిన్లు లావణ్య, మాల్వీ మల్హోత్రా కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగు చూస్తుండగా.. తాజాగా ఊహించని రీతిలో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. ఇప్పటి వరకూ రాజ్ తరణ్ వర్సెస్ లావణ్యగా కేసు నడవగా సంచలన విషయాలే వెలుగుచూశాయి. అయితే.. మాల్వీ మల్హోత్రా గురించి షాకింగ్ విషయాలు వెలుగు చూడటంతో మరోసారి ఈ కేసు వ్యవహారం ఇండస్ట్రీలో బర్నింగ్ టాపిక్ అయ్యింది. మాల్వీ మల్హోత్రాపై ప్రొడ్యూసర్ యోగేష్ తల్లి సంచలన ఆరోపణలు చేశారు. మాల్వీ బండారం మొత్తం యోగేష్ తల్లి బయటపెట్టారు. యోగేష్‌ని ట్రాప్ చేసి తమ ఆస్తి కాజేసిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేమ పేరుతో తన కుమారుడి జీవితాన్ని మాల్వీ నాశనం చేసిందన్నారు. తప్పుడు కేసుతో యోగేష్‌ను జైలుకు పంపిందంటూ ఆమె ఆరోపించారు. నాలుగేళ్లుగా మాల్వీ ఇబ్బంది పెడుతోందంటూ కంటతడి పెట్టారు. 2020లో ముంబైలో ఉన్నప్పుడు మాల్వీపై యోగేష్ కత్తితో దాడి చేసిన ఘటన అందరికీ గుర్తుండే ఉంటుంది. మాల్వీ పెళ్లికి ఒప్పుకోవట్లేదని దాడి చేశాడంటూ అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి. నాడు జరిగిన అన్ని విషయాలు మీడియా వేదికగా వివరించడంతో పాటు.. మాల్వీ-యోగేష్ కాల్ లిస్ట్ కూడా యోగేష్ తల్లి బయటపెట్టడంతో ఈ కేసులో మరో ట్విస్ట్ చోటుచేసుకున్నట్లు అయ్యింది. ఈ సంచలన ఆరోపణలపై ఇంతవరకూ రాజ్ తరుణ్ కానీ.. మాల్వీ కానీ స్పందించలేదు.

ఉద్యోగాల పేర మోసం చేసిన ముగ్గురు అరెస్ట్..

- ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేస్తే చర్యలు..
- జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను గురువారం అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ కార్యాలయాల్లో సెక్యూరిటీ గార్డ్స్, స్వీపర్ పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుటకు కాంట్రాక్టు తనకు వస్తుందని చెప్పి కరీంనగర్ పట్టణానికి చెందిన గుర్రం శ్రీనివాసరావు(41), అతని కింద పని చేసే భూపాలపల్లి సుభాష్ కాలనీకి చెందిన సన్నాయిల సుభాష్, కాసింపల్లికి చెందిన మోకిడి అశోక్(29) లు కలిసి భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగులు, ఆశావాహుల నుండి ఒక్కొక్కరి వద్ద రూ. లక్ష నుండి రెండు లక్షల వరకు మొత్తం దాదాపు 50 నుండి రూ.60 లక్షలు వసూలు చేసి కొన్ని రోజులు జాబు కల్పించినట్లు వారిచే డ్యూటీలు చేయించి, జీతాలు ఇవ్వకుండా తప్పించుకు తిరిగాడని, వారికి అనుమానం రావడంతో గుర్రం శ్రీనివాసరావు ను నిలదీయగా కొంత మందికి డబ్బులు తిరిగి ఇచ్చాడని తెలిపారు. మిగతా బాధితులకు చెక్కులు రాసి ఇచ్చినప్పటికీ, అకౌంట్ లో డబ్బులు లేవు, దీంతో బాధిత నిరుద్యోగులు శ్రీనివాసరావును నిలదీయగా, అతడు, అతని అనుచరులు కలిసి బాధితులపై దాడి చేసి, వారి వద్ద గల చెక్కును లాక్కుని, చంపుతానని బెదిరించగా, ఈ విషయం పై బాధితుడు గణపురం మండలం గాంధీనగర్ కు చెందిన దొంగల చందు భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి, వారి వద్ద గల చెక్కును, ఒక కారును స్వాధీనపర్చుకుని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. నిరుద్యోగులు, ఆశావాహులను ఆసరాగా చేసుకుని ఎవరైనా ఉద్యోగాలు పెట్టిస్తామని అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే చట్ట పరంగా వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించినారు. ఇంకా ఎవరైనా మోసపోయి ఉంటే వెంటనే వచ్చి సంబధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ కోరారు. ఈ కేసు చేధనలో ఉత్తమంగా విధులు నిర్వర్తించిన డిఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, సిసిఎస్ ఎస్ఐ లు ప్రసాద్, సుధాకర్, రమేష్, సీసీఎస్, పీఎస్ కానిస్టేబుల్స్ సదానందం, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాంబాబులను ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు.

ఏజెన్సీలో నో నెట్‌వర్క్

- సెల్ ఫోన్ సిగ్నల్ లేక అవస్థలు పడుతున్న అడవిబిడ్డలు
- ప్రయివేట్ నెట్‌వర్క్ సంస్థలు పట్టించుకోవు.. ప్రభుత్వ నెట్వర్క్ సంస్థ ఉన్నా ఉపయోగం లేదు
- సిగ్నల్ అందక వాటర్ ట్యాంకులపైకి, ఎత్తయిన కొండలపైకి ఎక్కుతున్న యువకులు

బయ్యారం, జూలై 18(జనంసాక్షి): ఓ వైపు దేశం 5జీ స్పీడు లో అభివృద్ధి బాటలో దూసుకుపోతుంటే ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధిలో అడుగు కూడా ముందుకు వేయలేకపోతున్నాయి. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ ప్రాముఖ్యత ఎంత ఉందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. అర్బన్ ఏరియాలో కమ్యూనికేషన్ సదుపాయాలు పుష్కాలంగా ఉండడంతోపాటు 4జీ, 5జీ సేవలు విస్తారంగా ఉంటున్నాయి.మరి పల్లెల్లో... అందులోనూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో జీవనం కొనసాగిస్తున్న అడవి బిడ్డలకు నెట్వర్క్ అందని పరిస్థితి.పట్టణ ప్రాంతంలో నివసించే వారికి రోజూ అందుబాటులో ఉండే మొబైల్ నెట్వర్క్ ఎప్పుడో ఒకరోజు ఉన్నపలంగా ఆగిపోతే సోషల్ మీడియా లో వైరల్ గా మారిపోతుంది. మరి రోజూ నెట్వర్క్ లేకుండా జీవనం కొనసాగిస్తున్న వారికి ఎంత ఇబ్బందికరంగా ఉంటుందో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

5జీ లు 4జీలు కాదు కదా కనీసం 2జీ సిగ్నల్ కూడా లేకపోవడం తీవ్ర అవస్థలు పడుతున్న ధీన గాధ బయ్యారం మండలంలోని ఏజెన్సీ ప్రాంత ప్రజలది.ఆధార్ కు సంబదించిన లావాదేవీలు, బ్యాంక్ లావాదేవీలు, రైతు బంధు, రుణమాఫీ వంటి ఏ సమాచారమైన చేరాల్సింది చరవాణి ద్వారానే. అలాంటి చరవాణికి ఊపిరి నెట్వర్క్. ఆ నెట్వర్క్ లేక అవస్థలు పడుతున్నారు ఆదివాసీ గిరిజన ప్రజలు.మండలంలోని 29 గ్రామపంచాయతీ ల పరిధిలోని గ్రామాలు, తండాలు 90 శాతం ఏజెన్సీ ప్రాంతంలోనే ఉండడంతో ప్రయివేట్ టెలికామ్ సంస్థలు అందుబాటులో లేకపోగా ఉన్న ఒక్క ప్రభుత్వ అనుబంధ సంస్థ కూడా సిగ్నల్ విషయంలో వెనుకబడే ఉండడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేకుండపోతున్న పరిస్థితి. అసలే వర్షా కాలం కావడంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో వృత్తి రీత్యా, ఉద్యోగ రీత్యా, ఉన్నత చదువు ల రీత్యా ఇక్కడి నుండి వలస వెళ్లి దూరంలో జీవనం కొనసాగిస్తున్న ఈ ప్రాంతానికి చెందిన కుటుంబీకులు, బంధువులు ఇక్కడి వారి యోగక్షేమాలు తెలుసుకుందేందుకు రోజుల సమయం పడుతుంది. దీంతో వారి ఆప్తులు ఎలా ఉన్నారో అనే చింత దూరాన ఉన్నవారికి నిద్రలేకుండా చేస్తుంది. మండలంలోని రామచంద్రాపురం, బీమ్లా తండా పరిధిలో ఉన్న రెండు టవర్స్ నుండి దాదాపు 30 కిలోమీటర్ల పరిధిలో ఉన్న మారుమూల గ్రామాలకు తండా లకు సిగ్నల్ అందాలంటే అందని పరిస్థితి.కొందరు యువకులు సిగ్నల్ కోసం వాటర్ ట్యాంకుల పైకి,డాబా లపైకి ఎక్కి సిగ్నల్ కోసం పడిగాపులు కాస్తున్న దుస్థితి మండలంలో నెలకొంది.ఇదిలా ఉంటే ప్రభుత్వ అనుబంధ సంస్థ మొబైల్ నెట్వర్క్ ని నమ్ముకొని వందల రూపాయలతో రీఛార్జి చేయిస్తున్నా నెట్వర్క్ లేక డబ్బులు వృధా గా పోతున్నాయని మొబైల్ యూజర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వినడానికి హాస్యాస్పదం గా అనిపించినా ఏజెన్సీ ప్రాంత ప్రజల దుస్థితి మొబైల్ నెట్వర్క్ లేని ప్రాంతంలో వారి ఆవేదన వర్ణనాతీతం.5జీ రంగంలో దూసుకుపోతున్న నేటి తరుణంలో ఏజెన్సీ ప్రాంతాలపై కూడా ప్రయివేట్ టెలికామ్ సంస్థలు దృష్టి సారించాలని ఇక్కడి ప్రజలు వేడుకుంటున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370